

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com

సూర్య ఆదివారం
sunday@suryaa.com
విజ్ఞానం, వినోదం, కథలు మరియు ఆధ్యాత్మిక అంశాలతో కూడిన విషయాలు మీకు ఆదివారం ఉచితంగా అందిస్తున్నది 'సూర్య' ఆదివారం
ప్రతి ఆదివారం 'సూర్య'తో ఉచితంగా అందుకోండి

సంపుటి 11 | సంచిక 128
ఆదివారం | 4 మార్చి 2018 | హైదరాబాద్
| పేజీలు 12+16+16 | వెల: రూ. 6.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, ఉత్తరాయనం, శిశిర రుతువు, ఫాల్గుణ మాసం, బహుళ పక్ష తిథి : తదియ తె.3.13, హస్త రా.10.19, వర్జ్యం ఉ.6.51 నుంచి 8.25 వరకు, రాహుకాలం: సా.4.30 నుంచి 6.00 వరకు; దుర్ముహూర్తం: సా.4.25 నుంచి 5.13 వరకు, సూర్యోదయం : ఉ.6.36 గం; సూర్యాస్తమయం: సా. 6.20 గం.

ఈశాన్యాన కమల వికాసం



ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడయ్యాయి. త్రిపుర, మేఘాలయ, నాగాలాండ్ రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలకు జరిగిన ఎన్నికలలో వోట్ల లెక్కింపు పూర్తయింది. ఆ మూడు రాష్ట్రాల్లోకి రెండు రాష్ట్రాలను (త్రిపుర, నాగాలాండ్) బీజేపీ తన ఖాతాలో వేసుకుంది. మేఘాలయలో మాత్రం హంగ్ పరిస్థితి నెలకొంది. ఏ పార్టీ కూడా పూర్తి మెజారిటీని సాధించలేకపోయింది. ఆ మూడు రాష్ట్రాల్లో కూడా ఒక్కో రాష్ట్రానికి మొత్తం 60 అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. వాటిల్లో త్రిపురలో 59, మేఘాలయలో 59, నాగాలాండ్‌లో 60 స్థానాలకు ఎన్నికలు నిర్వహించగా పూర్తి ఫలితాలు వెలువడ్డాయి

మేఘాలయ (59/60)

పార్టీ	ఆధిక్యం	గెలుపు
కాంగ్రెస్	0	21
బీజేపీ	0	2
ఎన్‌పీపీ	0	19
ఎన్సీపీ	0	1
ఇతరులు	0	16

నాగాలాండ్ (60/60)

పార్టీ	ఆధిక్యం	గెలుపు
ఎన్‌పీఎఫ్+	0	29
ఎన్‌డీపీపీ+	0	29
కాంగ్రెస్	0	0
ఎన్సీపీ	0	0
ఇతరులు	0	2

త్రిపుర (59/60)

పార్టీ	ఆధిక్యం	గెలుపు
సీపీఎం+	0	15
భాజపా+	0	44
కాంగ్రెస్	0	0
టీఎంసీ+	0	0
ఇతరులు	0	0

- త్రిపురలో బీటలు వారిన కమ్యూనిస్టుల కంచుకోట
- రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి 'సున్నా'
- ఈశాన్య రాష్ట్రాల్లో పాగా వేసిన బీజేపీ
- త్రిపుర, నాగాలాండ్‌లలో ఆధిపత్యం
- ఈ రాష్ట్రాల్లో కాంగ్రెస్‌కు ఘోర పరాభవం
- కాంగ్రెస్ అప్రమత్తం
- హుటాహుటిన మేఘాలయ బయలుదేరిన నేతలు
- మేఘాలయలో హంగ్
- అతిపెద్ద పార్టీగా కాంగ్రెస్
- కీలకంగా మారిన స్వతంత్రులు
- త్రిపురలో తాము ఊహించని స్థానాల్లో కూడా గెలిచామన్న రామ్ మాధవ్
- త్రిపురలో 44 స్థానాల్లో బీజేపీ విజయం
- వామపక్ష కూటమికి 15 స్థానాలే
- బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్న మోడీ
- 'వామపక్ష ముక్త్ భారత్' కూడా సక్సెస్ అవుతోంది
- కేంద్ర మంత్రి రవి శంకర్ ప్రసాద్
- త్రిపురలో సీపీఎమ్ కూటమికి ఎదురుదెబ్బ
- ఎన్నికల కౌంటింగ్‌లో బీజేపీ 22 స్థానాల్లో గెలుపు, 19 స్థానాల్లో ఆధిక్యం
- ఈశాన్య భారతమంతా బీజేపీదేనన్న అరుణ్ జైట్లీ

న్యూఢిల్లీ : దాదాపు 25 ఏళ్లుగా త్రివురలో చక్రం తిప్పుతున్న వామపక్షాల కంచుకోటను బీజేపీ బద్ధలు కొట్టింది. త్రిపుర సీఎం మాణిక్ సర్కార్ ప్రభుత్వం ఈ ఎన్నికల్లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. 2013లో లెఫ్ట్ పార్టీ సీపీఎం గతంలో మొత్తం 49 సీట్లు దక్కించుకోగా ఈసారి జరిగిన ఎన్నికల్లో కేవలం 16 సీట్లు దక్కించుకోగలిగింది. అయితే, బీజేపీ మాత్రం భారీ విజయం అందుకుందనే చెప్పాలి. 2013లో అసలు ఖాతానే తెరవని బీజేపీ ఏసారి ఏకంగా 43 సీట్లతో పూర్తి మెజారిటీ సాధించింది. మేఘాలయలో హంగ్ కాంగ్రెస్‌కే ఛాన్స్ ఇప్పటి వరకు మేఘాలయలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండగా ఈసారి జరిగిన ఎన్నికల్లో మాత్రం హంగ్ పరిస్థితి నెలకొంది. 2013లో కాంగ్రెస్ పార్టీకి 28 స్థానాలు రాగా ఈసారి 21 స్థానాలు మాత్రమే వచ్చాయి. ఇక నేషనల్ పీపుల్స్ పార్టీకి (ఎన్‌పీపీ) 19 సీట్లు రాగా బీజేపీ కేవలం రెండు స్థానాలు తన ఖాతాలో వేసుకోగలిగింది. ఇతరులు 17 స్థానాలు గెలుచుకున్నారు. బీజేపీ మద్దతు ఇచ్చినా ఎన్‌పీపీకి 21 సానాలే వస్తాయి. మేజిక్ ఫిగర్ అందుకోవాలంటే మరి 9కిపైగా సీట్లు కావాల్సిందే. ఇలా చేయాలంటే ఇతరులపై ఎన్‌పీపీ ఆధారపడాలి కానీ, అది సాధ్యమయ్యేదిగా కనిపించడం లేదు. అయితే, గతంలో కాంగ్రెస్ పడిపోయే పరిస్థితుల్లో ఎన్‌పీపీ

మిగతా 6లో

ఇక దేశం మొత్తం మాదే



11లో

- అన్ని చోట్ల బీజేపీ జెండా ఎగురుతుందన్న బీజేపీ జాతీయ అధ్యక్షుడు
- మోడీ విధానాల వల్లే విజయం అంటూ వ్యాఖ్య



తృతీయ కూటమి

తానే కృషి చేస్తానంటూ కేసీఆర్ సంచలన వ్యాఖ్యలు

చంద్రబాబునూ కలుస్తా

బిజెపితో ఒరిగిందేమీ లేదు

- నరేంద్ర మోడీని ఎన్నడూ 'గాడు' అనలేదు
- ఆయనంటే నాకెంతో గౌరవం
- తప్పు చేస్తే కేంద్రాన్నైనా నిలదీస్తాం
- పునర్విభజన చట్టంలోని హామీలకు అమలుకు పట్టుబడతాం
- ఇప్పటికే విభజన హామీల అమలుకు పలుమార్లు కేంద్రాన్ని కోరాం
- కేంద్రం నుంచి ఆశించిన స్థాయిలో స్పందన కనిపించలేదు
- రిజర్వేషన్ల అమలు బాధ్యతను రాష్ట్రాలకు అప్పగించాలి
- ఇదే విషయాన్ని ప్రధానికి చెప్పా
- ఏపీకి ప్రత్యేక హోదా ఇవ్వాల్సిందే
- బీజేపీ నేతలది అనవసర రాద్ధాంతం
- ముఖ్యమంత్రి కేసీఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: మలివిడుత పారమెంట్‌లో బడ్జెట్ సమావేశాల్లో రాష్ట్ర పునర్విభజన చట్టంలోని హామీలఅమలుకు కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. ప్రగతి భవన్‌లో టీఆర్‌ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం కేసీఆర్ విలేకర్లతో మాట్లాడుతూ పునర్విభజన చట్టంలోని అంశాల అమలుపై చాలా సందర్భాల్లో దరఖాస్తులు ఇచ్చామని చెప్పారు. పార్లమెంటరీ పార్టీ సభ్యులు, రాష్ట్ర మంత్రులు కూడా కొన్ని సందర్భాల్లో కేంద్ర మంత్రుల దృష్టికి తీసుకువెళ్లారన్నారు. కానీ ఆశించిన స్థాయిలో కేంద్రం నుంచి స్పందన కనిపించలేదన్నారు. ముఖ్యంగా రిజర్వేషన్ల విషయం ప్రధాని కలిసి తానే స్వయంగా వెల్లడించడం జరిగిందన్నారు. 70 సంవత్సరాల స్వాతంత్ర్యం తర్వాత కూడా ఈ రిజర్వేషన్లు కేంద్రం దగ్గర పెట్టుకోవడం కరెక్ట్ కాదని కేసీఆర్ అన్నారు. శాసన సభలో తీర్మానం చేసినప్పుడు కూడా ఈ మాట బలంగా చెప్పి పంపించామన్నారు. ఉద్యోగాలు, విద్యా అవకాశాలు ఇచ్చే రిజర్వేషన్లను రాష్ట్రాల పరిధిలో ఇస్తున్నామన్నారు. కేంద్రం నుంచి అడుగడం లేదన్న ఆయన, కేంద్రం దగ్గర పెట్టుకోవడం ఏమాత్రం సమజంసం కాదన్నారు. తాము విన్నవించిన అంశాలపై కేంద్రం పెద్దగా స్పందించకుండా, పాత పద్ధతిని కొనసాగిస్తామని

మిగతా 6లో

పినరయి విజయన్‌కు అస్వస్థత

చెన్నై అపోలోలో చికిత్స



6లో

చంద్రబాబు చేస్తున్నది ఎన్నికల డ్రామా



6లో

- పోలవరం కేంద్రానికే అప్పగించి ప్రతి పైసా భరించేలా కోరండి
- అలా చేస్తేనే సకాలంలో ప్రాజెక్టు పూర్తి
- వెంటనే కేంద్ర మంత్రులు ఎంపీలు రాజీనామా చేయాలి
- హోదాతోనే రాష్ట్రాభివృద్ధి
- చంద్రబాబుకు కేవీపీ బహిరంగ లేఖ

ఔషధ రాజధానిగా తెలంగాణ

- ఫార్మా పరిశ్రమలు నిర్దేశిత కాలుష్య ప్రమాణాలు పాటించాలి
- కాలుష్యకారక పరిశ్రమలు అవుటర్ రింగురోడ్డు అవతలికి తరలింపు
- పూర్తి సౌకర్యాలతో ఫార్మాసిటీ ఏర్పాటు
- ఫార్మా అభివృద్ధితోపాటు వాతావరణ కాలుష్యాన్ని కాపాడడానికి ప్రాధాన్యత ఇస్తాం
- పారిశ్రామిక వాడల్లో ఆసుపత్రులు, చెరువుల అభివృద్ధిలో భాగస్వాములు కండ
- ఫార్మసిటీ ద్వారా ఏర్పాటు ద్వారా ఫార్మ రంగంలో తెలంగాణ సుస్థిరం
- యువతకు మరిన్ని ఉద్యోగాల కల్పన
- లక్షల మందికి ఆదరువు
- ఫార్మా పరిశ్రమల ప్రతినిధులతో ఐటీ, మునిసిపల్ మంత్రి కెటి రామారావు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

హోదా వచ్చి ఉంటే ప్రతి జిల్లా హైదరాబాదే

- హోదా విషయంలో మేం రాజీపడం
- బాబుకు తెలిసింది మోసం, దగా మాత్రమే
- నాలుగేళ్లలో ఒక పంటకైనా గిట్టుబాటు ధర కల్పించారా?
- రాష్ట్రానికి ఓ పరిశ్రమా రాలేదు ఓ ఉద్యోగమూ రాలేదు



(దర్శినుంచి సూర్య పొలిటికల్‌బ్యూరో ప్రత్యేక ప్రతినిధి) : రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే ప్రతి జిల్లా మరో హైదరాబాద్ అయివుండేదని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ప్రతిపక్షనేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. చంద్రబాబు ఓటుకు నోటు కేసు కోసం ప్రత్యేక హోదాను నీరుగార్చారని విమర్శించారు. పోలవరం ప్రాజెక్ట్ కట్టాల్సిన బాధ్యత కేంద్రానిది కానీ, కమీషన్ కోసం మేమే కడతామంటూ తెచ్చుకున్నారని పేర్కొన్నారు. సిమెంట్, ఇసుక, స్టీల్ రేట్లు తగ్గినా ప్రాజెక్టు రేట్లు విపరీతంగా పెంచేశారని విమర్శించారు. ఈ ప్రాజెక్టు సబ్ కాంట్రాక్టర్లు ఆయన బినామీలేనని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు తెలిసిందే మోసం చేయడం, అబద్ధం ఆడటం అని విమర్శించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా ఆయన తాళ్లూరు బహిరంగ సభలో సీఎం చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. సాగర్ నీటితో వరి పంట పండించుకోవాల్సిన రైతన్నలు నీరు లేక కంది పంట పండించుకుంటే వాటికి కూడా మద్దతు ధర కల్పించలేని అసమర్థ ప్రభుత్వం విమర్శించారు. దివంగత నేత వై.ఎస్.రాజశేఖరరెడ్డి హయాంలో సాగర్ నీటితో దర్శి పరిసర ప్రాంతాలను సస్యశ్యామలం చేస్తే చంద్రబాబు మాత్రం నాలుగేళ్లలో ఒక్కపంట పండించుకోవడానికి కూడా నీరు సరిగ్గా అందివ్వలేక

మిగతా 6లో

అంతా ఇంతే!



ఎన్నికల తరువాత ఇప్పుడు బిజేపీని జోక్‌గా తీసుకుంటారా సీరియస్‌గా తీసుకుంటారా

రాజ్యసభ ఎన్నికల్లో ద్విముఖ వ్యూహంతో కాంగ్రెస్ ?

- అమరుల కుటుంబాలకు ఒక స్థానం కేటాయించాలని డిమాండ్
- ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిని బరిలోకి దించే యోచనలో కాంగ్రెస్

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న రాజ్యసభ ఎన్నికల్లో టీఆర్ఎస్‌ను ఇరుకునపెట్టాలని టీ-పీసీసీ నాయకత్వం వ్యూహాత్మక ఎత్తుగడతో ముందుకువెళ్లాలని భావిస్తోంది. ఒకవైపు అమరవీరుల కుటుంబానికి ఒక రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని అధికారపార్టీని డిమాండ్ చేస్తూ, మరొకవైపు తమ పార్టీ తరుపున అభ్యర్థిని బరిలోకి దించే అవకాశంపై దృష్టిసారించింది. కాంగ్రెస్‌పార్టీ తరుపున అభ్యర్థిని బరిలోకి దించడం ద్వారా ఎన్నికలు అనివార్యమయ్యే పరిస్థితి నెలకొంటుందని భావిస్తోన్న టీ-పీసీసీ నాయకత్వం ఇదే అదనుగా విప్ జారీ చేయాలని యోచిస్తోంది. విప్ జారీ చేయడం ద్వారా పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు టీఆర్ఎస్ పార్టీ తరుపున బరిలోకి దించనున్న మూడవ అభ్యర్థికి ఓటు వేసే అవకాశం లేకుండా పోతుందని, ఒకవేళ ఓటు వేస్తే అనర్హత వేటుకు గురయ్యే అవకాశాలు లేకపోలేదంటున్నారు. తెలంగాణలో మూడు రాజ్యసభ స్థానాలకు త్వరలోనే ఎన్నికలు జరగనున్నాయి. అసెంబ్లీలో సంఖ్యాబలం ఆధారంగా టీఆర్ఎస్‌కు రెండు సీట్లు దక్కుతాయి. కాంగ్రెస్ , టిడిపి , వైసీపీ, సీపిఐల నుంచి టీఆర్ఎస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేల సంఖ్యాబలం ఆధారంగా మూడవ స్థానం కూడా టీఆర్ఎస్ ఖాతాలోకే వెళ్లనుంది. అయితే మూడవస్థానం టీఆర్ఎస్ ఖాతాలో చేరకుండా, అడ్డుకోవాలని కాంగ్రెస్ నాయకత్వం పథకరచన చేస్తోంది. ఒక స్థానాన్ని యాదవులకు కేటాయిస్తానని ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికే ప్రకటించారు. ఇక రెండవస్థానాన్ని దళితులకు లేదంటే మైనార్టీలకు కేటాయించే అవకాశముందన్న ప్రచారం జరుగుతోంది. లేనిపక్షంలో హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డికి రాజ్యసభ స్థానాన్ని కట్టబెట్టే అవకాశాలున్నాయని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఇక మూడవ స్థానాన్ని కేసీఆర్ తనకు కుమారుడి వరస అయ్యే సంతోష్‌రావుకు అప్పగించే అవకాశం ఉందన్న ఊహగహానాలు జోరందుకులున్నాయి. సంతోష్‌రావుకు రాజ్యసభ స్థానం దక్కకుండా ఉండేవిధంగా ద్విముఖవ్యూహంతో కాంగ్రెస్ ముందుకు సాగాలని నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఒకవైపు అమరుల కుటుంబాలకు రాజ్యసభ స్థానాన్ని కేటాయించాలని డిమాండ్ చేస్తూనే, మరొకవైపు తమ పార్టీ అభ్యర్థిని రంగంలోకి దించి విప్ జారీ చేయాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

కందుల సేకరణలో కేంద్రం వివక్ష

- రూ.315 కోట్లు విలువ చేసే కందుల కొనుగోలు
- 24 లక్షల క్వింటాళ్ళు కందులు కొనుగోలు చేస్తాం
- రూ. 1000 కోట్లు భరించిన ప్రభుత్వం
- ఖరీఫ్ లోగా గోడౌన్ లన్నీ వినియోగంలోకి రావాలి
- ప్రతి మండలంలో గోదాం నిర్మాణం
- త్వరలో 9 ప్రభుత్వ కోల్డ్ స్టోరేజ్ లు
- 6న ఫుడ్ ప్రాసెసింగ్ సబ్ కమిటీ భేటీ
- మార్కెటింగ్ మంత్రి హరీశ్ రావు సమీక్ష



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: గోడౌన్ లు లేని 164 మండలాల్లో 5 ఎకరాల అనువైన స్థలాన్ని కేటాయించాలని కోరుతూ జిల్లా కలెక్టర్లకు లేఖలు రాయాలని మార్కెటింగ్, నీటిపారుదలశాఖ మంత్రి హరీశ్ రావు మార్కెటింగ్‌శాఖ అధికారులను ఆదేశించారు.అయితే ఆయా ప్రదేశాల్లో గోడౌన్ల వసతి డిమాండ్ ను సరిగ్గా అంచనా వేయాలని ఆయన కోరారు.దీనికి సంబంధించి 15 రోజుల్లో తనకు నివేదిక ఇవ్వాలని మంత్రి కోరారు. ఇప్పటివరకు 1315 కోట్ల రూపాయల విలువ చేసే 24 లక్షల 13 వేల 267 క్వింటాళ్ళ కందులను తెలంగాణ ప్రభుత్వం సేకరించినట్టు మార్కెటింగ్ మంత్రి హరీశ్ రావు చెప్పారు.శనివారం సెక్రెటేరియట్ లో కందుల కొనుగోళ్ళను సమీక్షించారు. తెలంగాణ రైతులకు మద్దతుధర కల్పించడంలో, కందుల సేకరణ విషయంలో కేంద్ర ప్రభుత్వ వైఖరిపై హరీశ్ రావు తీవ్ర అసంతృప్తిని ప్రకటించారు. కందుల కొనుగోళ్ల వ్యవహారంలో కేంద్రం ఉదాసీనతపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వానికి రాసిన లేఖలపై స్పందన లేదన్నారు.రాష్ట్రంలో ఇప్పటికే 24 లక్షల క్వింటాళ్ళకు పైగా కందులు కొనుగోలు చేసినా, ఇంకా దాదాపు మరో 1.50 లక్షల మెట్రిక్ టన్నుల కందులు మార్కెట్ కు వస్తున్నట్టు చెప్పారు.ఈ సారి 2.51 లక్షల హెక్టార్లలో రైతులు కంది పంట వేశారని తెలిపారు.కేవలం 75 వేల మెట్రిక్ టన్నుల సేకరణకే కేంద్ర ప్రభుత్వం అంగీకరించినందుకు,కందుల కొనుగోళ్లలో పరిమితులు విధించినందుకు హరీష్ రావు అసంతృప్తి వ్యక్తం చేశారు. కంది రైతుల బకాయిల చెల్లింపునకు గాను ప్రభుత్వం రూ.600 కోట్ల బ్యాంక్ గ్యారంటీ ఇచ్చిందన్నారు.అత్యంత త్వరగా కందిరైతుల బకాయిలు చెల్లించాలని మార్క్ ఫెడ్,హాకా సంస్థలను మంత్రి కోరారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగంలోని 330 గోడౌన్లలో 185 గోడౌన్ లు మాత్రమే వినియోగంలో ఉన్నాయని,మిగతా 145 గోడౌన్ లన్నింటినీ ఖరీఫ్ లోగా పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకురావాలని మంత్రి హరీశ్ రావు ఆదేశించారు. గోడౌన్ లు మంజూరు అయినప్పటికీ భూసేకరణ పూర్తికాని ప్రాంతాల్లో , ప్రత్యామ్నాయ స్థలాన్ని ఎంపిక చేయాలని కోరారు.ఇందుకు గాను స్థానిక శాసన సభ్యులు,జిల్లా మంత్రులతో చర్చించాలని మార్కెటింగ్ అధికారులను హరీశ్ రావు ఆదేశించారు.ప్రైవేట్ గోడౌన్ లలో 4 లక్షల మెట్రిక్ టన్నుల సరకులు ఉండడం పట్ల మంత్రి ఆశ్చర్యం వ్యక్తం చేశారు.రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఆధ్వర్యంలోని గోడౌన్ లకే ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి కోరారు.ఖరీఫ్ సీజన్ లో ఎరువులు, విత్తనాలను రైతులు నిల్వ చేసుకోవడానికి వీలుగా గోడౌన్ల నిర్మాణ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. తెలంగాణలో కొత్తగా మార్కెటింగ్ శాఖా పరంగా 9 కోల్డ్ స్టోరేజ్ ల ఏర్పాటును ముఖ్యమంత్రి కెసిఆర్ ఆమోదించిన నేపథ్యంలో కోల్డ్ స్టోరేజ్ ల డిమాండ్ ఎక్కడున్నదో మార్కెటింగ్ పరమైన విశ్లేషణ జరపాలని హరీశ్ రావు కోరారు.ఫుడ్ ప్రాసెసింగ్ పై కేబినెట్ సబ్ కమిటీ ఈ నెల 6 న సమావేశం అవుతున్నందున నాబార్డు,మార్కెటింగ్, హార్టీకల్చర్ సంస్థలు ఉమ్మడిగా ఈ అధ్యయనం చేయాలని కోరారు.ఏ ప్రాంతంలో ఎక్కువగా ఏ పంట పండిస్తున్నారు,దిగుబడి ఎంత వస్తున్నది,ఆ ప్రాంతాల్లో ఉన్న సాగునీటి వసతి,మార్కెటింగ్ సదుపాయాలపై ఒక నివేదిక సమర్పించాలని హరీశ్ రావు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మార్కెటింగ్ డైరెక్టర్ లక్ష్మీ బాయి, జాయింట్ డైరెక్టర్లు లక్ష్మణుడు, మార్కెటింగ్ ఎస్.ఇ. ఉమామహేశ్వరరావు, జె.డి.రవికుమార్, వరంగల్ ఇంచార్జ్ జె.డి.శ్రీనివాస్, మార్క్ ఫెడ్, హాకా, నాబార్డు, వేర్ హౌజింగ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

బీజేపీతో లాలూచీలో భాగమే కేసీఆర్ మాటాలు

కేంద్ర మాజీ మంత్రి జైపాల్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రగతిశీల శక్తులు,అల్ప సంఖ్యాక వర్గాలను మోసం చేసేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ బీజేపీకి వ్యతిరేకంగా మాట్లాడుతు న్నారని కేంద్ర మాజీమంత్రి జైపాల్‌రెడ్డి అన్నారు. కేంద్రంతో లాలూచీలో భాగం గానే ఆయన ఈవిధంగా మాట్లాడు తున్నట్లు స్పష్టమవుతుందన్నారు. నోట్లరద్దు తో పాటు అనేక అంశాలపై బీజేపీకి కేసీఆర్ మద్దతునిచ్చా రన్నారు. మోదీని మాత్రమే కేసీఆర్ ఏక వచనంతో మాట్లాడలే దన్నారు. కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌ను కూడా ఏక వచనం తోనే మాట్లాడారన్నారు. కెసిఆర్ కు సిద్ధాంత పరంగా బీజేపీతో రహస్య ఒప్పందం కుదుర్చుకున్నారని చెప్పారు. 2014 లో బీజేపీ తో అడ్జెస్ట్ కావాలని బాహాటంగా అడిగారని, దాదాపు బ్రతిమిలాడార న్నారు. కానీ బీజేపీ, టీఆర్ఎస్‌ను కావాలనే తిరస్కరిం చిందన్నారు. కెసిఆర్ అవకాశవాదని జైపాల్‌రెడ్డి మండిపడ్డారు. కేసిఆర్ కు బీజేపీ తప్ప వేరే గత్యం తరం లేదన్నారు. 'ఎన్నికల ముందు బీజేపీ తో విడిపో యినా, ఎన్నికల తర్వాత బీజేపీతోనే కలుస్తారన్నారు. కేంద్రం నుంచి కెసిఆర్ ఏమైనా నిధులు తెచ్చారా? అంటూ జైపాల్ ప్రశ్నించారు. నార్త్ ఈస్ట్ ఎన్నికల ఫలితాల్లో త్రిపుర లో సిపిఎం పార్టీనే దెబ్బతిన్నదన్నారు. నేను పాలమూరు లోక్ సభ కు పోటీచేస్తానన్న ఆయన, పార్టీ అంతర్గత వ్యవహారాల పై బయట మాట్లాడే అలవాటు తనకు లేదన్నారు. 2018 లేదా 2019లో ఎప్పుడు ఎన్నికలు వచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తుందన్నారు.

ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్‌దే విజయం

★ నేట తేదీ నుంచి 8 వరకు 10 నియోజకవర్గాలలో బస్సుయాత్ర
★ నేడు బోదన్, నిజామాబాద్‌లో బహిరంగసభలు
★ టీ-పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: టిఆర్ ఎస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించి వారిలో చైతన్యం తేవడమే లక్ష్యంగా రానున్నా ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ విజయమే లక్ష్యంగా నేటి నుంచి రెండవదశ ప్రజా చైతన్య బస్సు యాత్ర చేపడుతు న్నట్లు టిపిసిసి అధ్యక్షులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం నాడు ఆయన ఫేస్ బుక్ లైవ్ ద్వారా కాంగ్రెస్ కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు, కార్యకర్తలు అడిగిన అనేక ప్రశ్నలకు ఆయన సమాధానం చెప్పారు. రెండో దశ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని దిగ్విజయం చేయాలని కోరారు. రెండో దశ ఆదివారం నాడు 4 వ తేదీ నుంచి 8వ తేదీ వరకు దాదాపు పది నియోజకవర్గాలలో సభలు జరుగుతాయన్నారు. సభలలో కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. మొదటి దశ తరువాత హోళీ పండుగ ఉన్న తరుణంలో మూడు రోజుల పాటు విరామం ఇచ్చిన తరువాత రెండో దశ యాత్ర మొదలు పెడుతున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ సభలలో కార్యకర్తలు, ప్రజలు భారీగా హాజరవుతున్నారని, దళితులు, గిరిజనులు, యువకులు, రైతులు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారని ప్రజల నుంచి కాంగ్రెస్ యాత్రలకు మంచి స్పందన వచ్చిందని ఆయన వివరించారు. 4వ తేదీన మధ్యాహ్నం 1 గంటకు బోధన్ లో సాయంత్రం ఐదున్నర గంటలకు నిజామాబాద్ అర్బన్, రూరల్ కలిపి సభలు జరుగుతాయని ఆయన వివరించారు.

పర్యాటక క్షేత్రంగా సోమశీల

సోమశీల అభివృద్ధిపై మంత్రి జూపల్లిసమీక్షా



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: నాగర్‌కర్నూల్ జిల్లా కొల్లాపూర్ నియోజక వర్గంలోని సోమశిల ప్రాంతాన్ని అన్ని సౌకర్యాలతో పర్యాటకు లకు అనువైన ప్రాంతంగా అభివృద్ధి చేయాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని టూరిజం అధికారులను పంచాయతి రాజ్ , గ్రామీణా భివృద్ధి శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. హిమాయత్ నగర్ లోని టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కార్యాలయంలో సోమశిల టూరిజం అభివృద్ధి పై మంత్రి జూపల్లి కృష్ణారావు సమీక్ష నిర్వహించారు. టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేర్వారం రాములు, పర్యాటక శాఖ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇతర అధికారులతో సోమశిల, జెట్ ప్రోలు, సింగోటం లలో పర్యాటక అభివృద్ధికి ఉన్న అవకాశాలపై సుదీర్ఘంగా చర్చించారు. పాత మహబూబ్ నగర్ జిల్లాలో స్వదేశీ దర్శనం భాగంగా చేపడుతున్నప్రాజెక్ట్ పనులను మంత్రికి అధికారులు వివరించారు. సోమశిల, జెట ప్రోలులో టూరిజం శాఖ ద్వారా బోటింగ్ ను, హరిత హోటల్ ను సమర్థవంతంగా నిర్వహించాలని మంత్రి జూపల్లి కోరారు. హోటల్ నిర్వహణ సరిగా లేదని, ధరలు కూడా ఎక్కువగా ఉండటం వల్ల పర్యాటకులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్న విషయాలను అధికారుల దృష్టికి తెచ్చారు మంత్రి జూపల్లి. అలాగే బోటింగ్ విషయంలోనూ పర్యాటకులను ఆకర్షించేలా టూరిజం అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. హైదరాబాద్ నుండి సోమశిలకు టూరిజం శాఖ ద్వారా ప్రత్యేక ప్యాకేజీ ఏర్పాటుపై దృ్ఎష్టి పెట్టాలని మంత్రి జూపల్లి సూచించారు. ఆగస్ట్ నాటికి సోమశిలలో 10 కాటేజీ లని ఏర్పాటు చేయనున్నట్లు టూరిజం శాఖ అధికారులు తెలిపారు. ఒకట్రెండు నెలల్లోనే వీలైనన్ని కాటేజీ లను అందుబాటులోకి తీవాలని మంత్రి కోరారు. సింగోటం చెరువును కూడా అభివృ్ఎద్ధి చేయాలని మంత్రి జూపల్లి కోరగా...దానికి కూడా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు అధికారులు వివరించారు. అవసరమైతే హోటల్ నిర్వహణను ప్రైవేట్ కు అప్పగించే అవకాశాలను పరిశీలిస్తామని అధికారులు తెలిపారు. టూరిజం ప్యాకేజీ కింద హైదరాబాద్ నుండి సోమశిలకు బస్సులో..అక్కడినుండి శ్రీశైలం వరకు బోటింగ్ చేసేలా ఆలోచన చేయాలని అధికారులకు టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పేర్వారం రాములు సూచించారు.

రాజ్యసభ స్థానానికి యాదవ నేత?

ముందు వరుసలో విద్యాసంస్థల అధిపతి

హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తెలంగాణలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల భర్తీకి షెడ్యూల్ విడుదలైంది. టీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జోగినపల్లి సంతోష్ పేరు దాదాపుగా ఖరారు కావడంతో మిగిలిన ఇద్దరు అభ్యర్థులను ఖారారు చేయాల్సి ఉంది. మరో రెండింటిలో ఒకదాన్ని యాదవ సమాజిక వర్గానికి కేటాయించనున్నారు. గొల్లకురుమల భవన శంఖుస్థాపన కార్యక్రమంలో సీఎం కేసీఆర్ ఈ విషయాన్ని బహిరంగంగానే ప్రకటించారు. ఇప్పుడు ఆ సమయం రావడంతో రాజ్యసభ అవకాశం దక్కించుకునే యాదవ నేత ఎవరన్నా దానిపై టీఆర్ఎస్‌లో విస్తృ్ఎతంగా చర్చ జరుగుతోంది.

కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసింది

- మోడీ నేతృత్వంలో తెలంగాణలోనూ గెలుపు మాదే
- బీజేపీ అధికారంలోకి రాగానే వ్యవసాయ రంగానికి పెద్దపీట
- రూ.3వేల నిరుద్యోగ భృతిని అందిస్తాం
- బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ వస్తే మా బతుకులు బాగు పడతాయని అన్ని వర్గాల ప్రజలు తెగించి కొట్లాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకుంటే..కేసీఆర్ ప్రభుత్వం అన్ని వర్గాలను మోసం చేసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ విమర్శించారు. రాష్ట్రంలో నియంతృత్వ పోకడలతో కొనసాగుతున్న టీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ప్రజల ముందు దోషిగా నిలబెట్టేందుకే ఈ దళిత అదాలత్‌లను నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు. టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన ఈ నాలుగేళ్లలో 4వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో 1200మంది విద్యార్థులు, యువత బలయ్యారని, అనేక మంది ఉద్యమంలో పాల్గొని త్యాగాలు చేస్తే..తెలంగాణ ద్రోహులు భోగాలు అనుభవిస్తున్నారని లక్ష్మణ్ విమర్శించారు. ఆంధ్రాప్రాంతం వాళ్లు వెళ్లిపోతే..తెలంగాణ బిడ్డలకు ఉద్యోగాలొస్తాయని చెప్పిన కేసీఆర్..నాలుగేళ్లలో నిరుద్యోగ సమస్యను పరిష్కరించలేదని, నేటికీ అనేక మంది ముంబాయి, దుబాయ్ వంటి ప్రాంతాలకు ఉపాధి కోసం వలసలు పోతున్నారని చెప్పారు. ఇంటికో ఉద్యోగం ఇస్తామని చెప్పి, కనీసం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వడం లేదన్నారు. ఉద్యోగాలు రాక నిరుద్యోగులు సైతం ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు చోటు చేసుకోవడం సిగ్గు చేటన్నారు. అహంకార పూరిత, నియంతృత్వ, కుటుంబ పాలనను కొనసాగిస్తున్న టీఆర్ఎస్ పాలకులకు బీసీలన్నా, దళితులన్నా చిన్న చూపని చెప్పారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్రంలో తొలి ముఖ్యమంత్రి దళితుడేనని చెప్పి, దళితులను మోసం చేశారని చెప్పారు. దళితులకు మూడెకరాల భూమి, డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు, కేజీ టు పీజీ వంటి హామీలను తుంగలో తొక్కారని ఆయన విమర్శించారు. గల్లీ నుంచి ఢిల్లీ వరకు దేశంలో ఎక్కడ ఎన్నికలు జరిగినా..తమ పార్టీ విజయ ఢంకా మ్రోగిస్తుందని, అటక్ నుంచి కటక్ వరకు, కాశ్మీర్ నుంచి కన్యాకుమారీ వరకు బీజేపీ హవా కొనసాగుతుందన్నారు. అలాగే తెలంగాణలోనూ బీజేపీ అధికారంలోకి రావడం ఖాయమని లక్ష్మణ్ ధీమా వ్యక్తం చేశారు.

ఇష్టపడి చదువుకోవాలి

- నచ్చిన రంగంలో ముందుకు సాగాలి
- అప్పుడే అద్భుతమైన ఫలితాలు సాధ్యమవుతాయి
- చదువుకునేటప్పుడే ఎంజాయ్ చేయాలి
- ఎన్‌టీఆర్ ట్రస్ట్ 20వ వార్షికోత్సవ కార్యక్రమంలో ఏపీ సీఎం చంద్రబాబు ప్రసంగం



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి (మొయినాబాద్), మేజర్‌న్యూస్ : నేటి బాలలే భావి తరాలకు మార్గదర్శకులవుతారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. అందుకే చదువుకునే సమయంలో చిన్నారులు ఇష్టపడి చదువుకోవాలన్న ఆయన తాము ఎంచుకున్న రంగంలోనే ముందుకెళ్లేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. ఎన్‌టీఆర్ ట్రస్ట్ ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా మొయినాబాద్ మండల పరిధిలోని ఎన్‌టీఆర్ కుటీరంలో నడుస్తున్న ఎన్‌టీఆర్ మోడల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమానికి ఆయన కుటుంబ సభ్యులు భువనేశ్వరి, లోకేష్, బ్రహ్మణిలతో హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన చంద్రబాబు నాయుడు... రాజకీయ పాఠాలు నేర్పేందుకు ఏర్పాటు చేసిన ఈ ప్రాంగణంలో విద్యార్థులకు చదువు పాఠాలు చెప్పించే అవకాశం దక్కడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. పదమూడు సంవత్సరాలుగా చిన్నారులకు చదువులు నేర్పుతున్న ఈ చక్కని వాతావరణంలో చిన్నారులందరి మధ్య కుటుంబసభ్యులతో కలిసి పాల్గొనడం జీవితంలో ఓ అరుదైన తీపిజ్ఞాపకంగా ఉండిపోతుందని అన్నారు. మహానేత స్ఫూర్తితో ఏర్పాటు చేసిన పాఠశాలలో పార్టీకోసం ఎన్నో త్యాగాలు చేసిన పిల్లలతో పాటు ఇతరులకు కూడా చదువు అందిస్తుండడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఎలిమెంటరీ స్థాయి నుంచి డిగ్రీ వరకు ఒకే ప్రాంగణంలో పాఠాలు నేర్పించబడుతుండడం చిన్నారులను ప్రయోజకులుగా తీర్చిదిద్దేందుకు దక్కిన అవకాశంగా భావిస్తున్నానని అన్నారు.

ఈ సందర్భంగా తన చిన్ననాటి జ్ఞాపకాలను నెమరేసుకున్న బాబు... ఎలిమెంటరీ స్కూల్‌కు వెళ్లాలంటేనే ఒక కిలోమీటర్ దూరం నడుచుకుంటూ పోయేవాళ్లమని, అదే హైస్కూల్‌కు వెళ్లాలంటే... ఏకంగా 6 కిలో మీటర్ల దూరం ప్రయానం చేయాల్సిన అవసరం వచ్చేదని గుర్తుచేసుకున్నారు. కానీ ఇప్పుడున్న పరిస్థితుల నేపథ్యంలో చిన్నారులకు ఒకే ప్రాంగణం ఉన్నత స్థాయి వరకు విద్య లభించడం వారి అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

మోడీ కృషితోనే ఈశాన్య రాష్ట్రాల్లో గెలుపు : దత్తన్న



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం గత నాలుగు సంవత్సరాలుగా అవిశ్రాంతంగా చేసిన అభివృద్ధి ఫలితమే ఈశాన్య రాష్ట్రాల్లో గెలుపుకు దోహదం చేసిందని కేంద్ర మాజీ మంత్రి, సికింద్రాబాద్ పార్లమెంట్ సభ్యుడు బండారు దత్తాత్రేయ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఇది ఒక చారిత్రాత్మక విజయం అని అన్నారు. త్రిపుర రాష్ట్రంలో 23 సంవత్సరాల వామపక్ష కంచుకోటాను బీజేపీ బద్దలు కొట్టింది. ఇది వామపక్ష పార్టీలకు ఇది ఒక గుణపాఠం. కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు అట్టక్ నుంచి కట్టక్ వరకు నేడు బీజేపీ విస్తరించింది. ప్రధాన మోడీ, బిజెపి అధ్యక్షులు అమిత్ షాకు అభినందనలు. ఈశాన్య రాష్ట్రాల్లోని ఈ విజయం దక్షిణాది రాష్ట్రాలకు ఉత్ప్రేరకం అని దత్తన్న పేర్కొన్నారు.

సభకు రావాలని వైసీపీ నేతలతో మాట్లాడా

ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్



వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ సమావేశాలు ఈనెల 5 నుంచి ఈ నెలాఖరు వరకు నిర్వహించనున్నట్లు అసెంబ్లీ స్పీకర్ కోడెల శివప్రసాద్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ 5న ఉదయం 9 గంటలకు ఉభయసభలను ఉద్దేశించి గవర్నర్ ప్రసంగిస్తారని చెప్పారు. ప్రతిపక్షం సభకు రావాలని కోరుకుంటున్నానని దీనికి సంబంధించి ప్రతిపక్షపార్టీకి చెందిన ముఖ్య నేతలతో ఇప్పటికే మాట్లాడానని కోడెల తెలిపారు. సమస్యల ప్రస్తావనకు, పరిష్కారానికి అసెంబ్లీనే ఉన్నతమైన వేదిక అని అన్నారు. అసెంబ్లీ వేదికగా మాట్లాడే అంశాలకు ఎక్కువ విలువ ఉంటుందని స్పీకర్ కోడెల పేర్కొన్నారు.

జనసేన పార్టీ సమన్వయ కార్యాలయం ప్రారంభం



విజయవాడ,సూర్యబ్యూరో: జనసేన పార్టీ సమన్వయ కార్యాలయం శనివారం ఉదయం ప్రారంభమైంది. జనసేన నాయకులు రాఘవయ్య, అశోక్ కుమార్, పార్థసారథి పూజా కార్యక్రమాలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యాలయంలో పార్టీ అధినేత పవన్ కోసం ప్రత్యేక చాంబర్ను ఏర్పాటు చేశారు. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ ఏర్పాట్లను ఈ కార్యాలయం నుంచే పర్యవేక్షించనున్నారు. ఈనెల 14న ఏఎన్‌యూ ఎదురుగా జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ నిర్వహించేందుకు పార్టీ నేతలు అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు.

పోచంపల్లి పార్కుకు పునర్‌వైభవం

- అప్పారెల్ రంగానికి చెందని యూనిట్ల లీజులు రద్దు చేస్తాం
- ఈ పార్కు ద్వారా 15 వేలు ప్రత్యక్ష ఉద్యోగాలు కల్పించాలి
- పార్కు నిర్వహణ పూర్తిగా చేనేత, జౌళి శాఖ పరిధిలోకి తీసుకువస్తాం
- పార్కు నిర్వహణ కోసం ప్రత్యేకంగా ఒక సిఇఒ నియామకం
- అప్పారెల్ పార్కులో హ్యాండి క్రాఫ్ట్, అర్టిసాన్ శిక్షణ కేంద్రాల ఏర్పాటు
- మంత్రి కేటీ రామారావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: యాదాద్రి భువనగిరి జిల్లా గుండ్లపోచంపల్లి అప్పారెల్ పార్కుకు పునర్‌వైభవం తీసుకొస్తామని చేనేత,జౌళి, పరిశ్రమలు, ఐటి, మున్సిపల్, మైనింగ్‌శాఖ మంత్రి కెటి రామారావు తెలిపారు. శనివారంనాడు పార్కులో జరిగిన సమీక్షా సమావేశంలో పార్కులోని యూనిట్ల పనితీరు, ఉపాధి కల్పన, విస్తరణకు ఉన్న అవకాశాలపైన మంత్రి, టెక్స్‌టైల్, టియస్ ఐఐసి అధికారులతో చర్చించారు. పార్కులో అన్ని యూనిట్లు ఖచ్చితంగా అప్పారెల్ రంగానికి చెందినవే అయిుండాలని, ఈ పరిశ్రమలకు సంబంధం లేకుండా కార్యకలాపాలను నిర్వహిస్తున్న యూనిట్ల స్థలాలను వేంటనే రద్దు చేయాలని టియస్ ఐఐసి యండి, అధికారులను అదేశించారు. ఈ పార్కులో అప్పారెల్ రంగానికి సంబంధంలేని ఇతర కార్యకలాపాలు నిర్వహిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. అప్పారెల్ పార్కు నగరానికి అత్యంత దగ్గర ఉన్నందున అనేక కంపెనీలు ఇక్కడ యూనిట్లు పెట్టేందుకు సిద్దంగా ఉన్నాయన్నారు. అలాంటి వారికి పారదర్శక పద్దతిలో తిరిగి ఈ ప్లాట్లను కేటాయిస్తామని మంత్రి తెలిపారు. ఈ అప్పారెల్ పార్కులోని అన్ని యూనిట్లు పనిచేస్తే కనీసం 15 వేల మందికి నేరుగా, అంతకు రెండు రెట్లు పరోక్షంగా ఉపాధి కల్పించేందుకు అవకాశం ఉందన్నారు. పార్కు పరిసర ప్రాంతాల ప్రజలకు ఉపాధి కల్పించడమే ప్రధానం లక్ష్యంగా పనిచేయాలని అధికారులను అదేశించారు.

పార్కులోని అన్ని యూనిట్లను తనిఖీ చేసి పూర్తి వివరాలను సేకరించాలన్నారు. ఒక్కో యూనిట్ అందిస్తున్న ఉపాధి, పెట్టుబడుల వంటి అంశాలపైన వారం రోజుల్లోగా నివేధిక ఇవ్వాలన్నారు. పార్కులో మౌళిక వసతుల కల్పనకే టియస్ ఐఐసి పరిమితం అవుతుందని, పార్కు నిర్వహణ, నూతన యూనిట్లను పార్కుకు తీసుకుని రావడం వంటి కార్యక్రమాలను పూర్తిగా టెక్స్‌టైల్ శాఖ తీసుకుంటుదని మంత్రి తెలిపారు. టియస్ ఐఐసి పరిధిలో ఉన్న పాశమైలారం, గుండ్లపోచంపల్లి అప్పారెల్ పార్కులను పర్యవేక్షించేందుకు ముఖ్యనిర్వహణాధికారి (సియివో) ఒకరిని ప్రత్యేకంగా నియమించనున్నట్లు మంత్రి తెలిపారు. ఈ పార్కులో హ్యాండిక్రాఫ్ట్ శిక్షణ కేంద్రం, అర్టిసాన్ ట్రయినింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. ఈ పార్కుకు అవసరం అయిన అన్ని మౌళిక సదుపాయాల కల్పన చేసేందుకు టియస్ ఐఐసి చర్యలు తీసుకోవాలని కోరారు. పార్కులో ఏల్ ఈ డి లైట్లు, అహార భోజన శాల, రోడ్లు, గ్రీనరీ వంటి సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఈ సమీక్షసమావేశంలో టియస్ ఐఐసి, టె క్స్‌టైల్ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

తెలంగాణ పౌరసరఫరాల శాఖ దేశానికే ఆదర్శం

కొత్త రాష్ట్రమైనా సాంకేతికతతో

ప్రజా పంపిణీలో అద్భుత ప్రగతి

కేంద్ర ఆహార, ప్రజా పంపిణీ కార్యదర్శి రవికాంత్ ప్రశంసల జల్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం సాంకేతిక పరిజ్ఞానంతో అక్రమాలకు అడ్డుకట్ట వేస్తూ ప్రజాపంపిణీ వ్యవస్థలో అద్భుత ప్రగతిని సాధించిన తీరు చాలా బాగుందని కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ కార్యదర్శి రవికాంత్ అన్నారు. పారదర్శకతకూ, జవాబుదారీ తనానికీ అత్యంత ప్రాధాన్యతనిస్తూ ప్రజా పంపిణీ వ్యవస్థలో వినూత్నమైన సంస్కరణలతో తెలంగాణ పౌరసరఫరాల శాఖ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ముఖ్యంగా ఆన్‌లైన్ ప్రొక్యూర్‌మెంట్ మనేజ్‌మెంట్ సిస్టం (ఒపిఎమ్మెస్), కమాండ్ కంట్రోల్ సెంటర్, గోదాముల్లో సిసి కెమెరాలు, టీ-రేషన్ యాప్ ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా నిలుస్తున్నాయని చెప్పారు. రెండు రోజుల రాష్ట్ర పర్యటనకు వచ్చిన రవికాంత్, ఎఫ్‌సిఐ సౌత్ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఆర్‌డి.నజీమ్, ఎఫ్‌సిఐ తెలంగాణ మేనేజర్ జిఎస్.రాజశేఖర్‌తో కలిసి శనివారం ఆయన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ భవన్‌లో కమాండ్ కంట్రోల్ సెంటర్ పనితీరును పరిశీలించారు. రేషన్ సరుకులు తరలించే వాహనాల కదలికలను, రాష్ట్ర వ్యాప్తంగా పౌరసరఫరాల సంస్థ గోదాముల్లో జరిగే వ్యవహారాలను సిసి కెమెరాల ద్వారా వీక్షించారు. ఈ సందర్భంగా శాఖ కమిషనర్ సివి.ఆనంద్, ఇతర అధికారులతో సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజా పంపిణీ వ్యవస్థలో తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన వివిధ సంస్కరణలపై సివి ఆనంద్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు.



అలుపెరగని నాయకుడు చంద్రబాబు

- చిన్నప్పుడే నాయకత్వ లక్షణాలు
- చంద్రబాబు జీవిత విశేషాల సమాహారం 'ఇండియాస్ గ్లోకల్ లీడర్'

అమరావతి, సూర్య ప్రత్యేక ప్రతినిధి : ముఖ్యమంత్రి చంద్రబాబు తన చిన్నతనంలో చేసిన మొదటి వ్యాపారం ఏంటి? ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కి సీఎంగా ఉన్నప్పుడు చేపట్టిన జన్మభూమి కార్యక్రమానికి బీజం ఎక్కడ పడింది? సైబరాబాద్‌కి ఆ పేరు ఎలా వచ్చింది? ఇలాంటి ఆసక్తికరమైన ప్రశ్నలకు సమాధానాలు ఆపుస్తకంలో దొరుకుతాయి. చంద్రబాబు–ఇండియాస్ గ్లోకల్ లీడర్ పేరుతో ఆయన జీవిత చరిత్రను పాత్రికేయురాలు, కమ్యూనికేషన్ కన్సల్టెంట్ తేజశ్విని పగడాల ఆంగ్లంలో రచించారు. అలుపెరుగని నాయకుడని పేర్కొన్నారు. చంద్రబాబు నలభై ఏళ్ల రాజకీయ జీవితాన్ని పూర్తి చేసుకున్న నేపథ్యంలో ఆ పుస్తకాన్ని ఇటీవలే పాఠకులకు అందుబాటులోకి తెచ్చారు.

సోదరి చదువు మానేస్తే అన్నం పెట్టొద్దు

చంద్రబాబు తండ్రి ఖర్జూర నాయుడుకి తన పిల్లలు పొలం పనులు చేయడం ఇష్టం ఉండేదికాదు. వారు బడికెళ్లి బాగా చదువుకోవాలన్న భావనలో ఆయనుండేవారు. చంద్రబాబు మాత్రం తల్లిదండ్రుల వెంట వెళ్లి పొలం పనుల్లో సాయం చేసేవారు. అంతే ఉత్సాహంతో పాఠశాలకూ వెళ్లేవారు. చదువు విలువను చంద్రబాబు చిన్నప్పుడే గుర్తించారు. ఆయన సోదరి హైమావతి ఇక తాను చదువు మానేస్తానని అమ్మతో చెప్పడం చంద్రబాబు విన్నారు. ఆయనకు చాలా కోపం వచ్చింది. ఆమె చదువు మానేస్తే అన్నం పెట్టవద్దని తల్లితో గట్టిగా చెప్పారు. తన సోదరితో చదువు కొనసాగింపజేసేందుకు ఆయన చాలా ప్రయత్నం చేశారు. కానీ ఆమె ఏడో తరగతితో చదువు ఆపేశారు.

చిన్నప్పుడే నాయకత్వ లక్షణాలు



తన గ్రామాన్ని అభివృద్ధి చేయాలని ఆయన చిన్నప్పటి నుంచే తపన పడేవారు. తోటి పిల్లలు 40 మందిని కూడగట్టి వినాయక సంఘం ఏర్పాటు చేశారు. గ్రామంలో మొక్కలు నాటడం, కాలువ మరమ్మతులు వంటి పనుల్ని చంద్రబాబు నాయకత్వంలో పిల్లలు చేశారు. గ్రామ పెద్దల్ని ఒప్పించి రంగంపేట నుంచి నారావారి పల్లె వరకు స్థానికుల శ్రమదానంతో రోడ్డు వేయడం అప్పట్లో ఆయన సాధించిన పెద్ద విజయం. చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌కు మొదటిసారి ముఖ్యమంత్రి అయినప్పుడు ప్రవేశపెట్టిన జన్మభూమి కార్యక్రమానికి వినాయకసంఘం చేసిన సేవా కార్యక్రమాలతోనే పునాది పడింది. చంద్రబాబులో చిన్నతనంలోనే వ్యాపార లక్షణాలు ఉండేవి. అప్పట్లో నారావారి పల్లెలోను, చుట్టుపక్కలా రైతులు ఎక్కువగా చెరకు పండించేవారు. దీంతో చంద్రబాబు తన మిత్రులతో కలసి బెల్లం తయారు చేసి విక్రయించారు.

బ్రాండ్ హైదరాబాద్‌కి అంకురార్పణ

హైదరాబాద్‌ను ఐటీ రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దాలని చంద్రబాబు నిర్ణయించారు. హైదరాబాద్‌కి ఐటీ సంస్థల్ని తీసుకొచ్చే బాధ్యతను బెంగళూరులోని ఎస్‌టీపీఐ డైరెక్టర్‌గా ఉన్న అనంతపురం జిల్లావాసి జేఏ చౌదరికి అప్పగించారు. ఆ తర్వాత హైదరాబాద్ ఐటీ రంగంలో ఒక ఐకాన్‌గా తయారైంది.

సైబరాబాద్ పేరు పెట్టిందిలా

అప్పట్లో మైక్రోసాఫ్ట్ కేంద్రం హైదరాబాద్‌లో ఏర్పాటు చేయడంపై చర్చలు జరుగుతున్నాయి. ఒక రోజు మైక్రోసాఫ్ట్‌కు చెందిన సంజయ్ పార్థసారథి, సీఎం సంయుక్త కార్యదర్శి రణదీప్ సుడాన్ మాట్లాడుకుంటున్నారు. మాదాపూర్‌లో హైటెక్‌సిటీ నిర్మించనున్నట్టు సుడాన్ తెలిపారు. దానికి సంజయ్ స్పందిస్తూ హైదరాబాద్ ఏదో ఒక రోజు సైబరాబాద్ అవుతుంది. కానీ మా కార్యకలాపాలు ప్రారంభించేందుకు వెంటనే ఒక భవనం కావాలని పేర్కొన్నారు. ఆయన మాటల నుంచి స్ఫూర్తి పొందిన సుడాన్ మాదాపూర్‌లో అభివృద్ధి చేసే ఐటీ కారిడార్‌కి సైబరాబాద్ అని పేరు పెడదామని ముఖ్యమంత్రికి సూచించడంతో దానికాయన వెంటనే అంగీకరించారు.

టీడీపీ సవాల్‌ను స్వీకరిస్తాం

బీజేపీ ఎమ్మెల్యే విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం,సూర్యబ్యూరో: ఏపీకి కేటాయించిన ప్రాజెక్టుల గురించి ప్రజలకు చెప్తామని, హైవేలకు నిధుల కేటాయింపుపై టీడీపీ సవాల్‌ను స్వీకరిస్తామని విష్ణుకుమార్‌రాజు చెప్పారు. విశాఖలో బీజేపీ ప్రజాప్రతినిధుల సమావేశం కొద్దిసేపటి క్రితం ముగిసింది. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ఏపీకి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు వివరిస్తామని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఏపీకి ఇచ్చిన హామీల అమలుకు కేంద్రం కట్టుబడి ఉందని, సీఎం చంద్రబాబును కొందరు తప్పుదోవపట్టిస్తున్నారని విష్ణుకుమార్‌రాజు ఆరోపించారు

కేసీఆర్ మాట్లాడే మాటలు ఇవేనా?: కిషన్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: సీఎం కేసీఆర్.. ప్రధాని మోదీపై చేసిన వ్యాఖ్యలను కేసీఆర్ కుటుంబం తక్కువ చేసి చూపే ప్రయత్నం చేస్తోందని బీజేపీ శాసన సభాపక్ష నేత జి.కిషన్ రెడ్డి అన్నారు. శనివారం యన విలేకరులతో మాట్లాడారు. ప్రధానిపై కేసీఆర్ వ్యాఖ్యలు ఆక్షేపణీయమని ఆయన చెప్పారు. బంగారు తెలంగాణ అంటూ కేసీఆర్ మాట్లాడే మాటలు ఇవేనా? అని ప్రశ్నించారు. కేసీఆర్ నిజాం పోకడలతో వ్యవహరిస్తున్నారని ఆయన మండిపడ్డారు. కేసీఆర్ బహిరంగ క్షమాపణలు చెప్పే వరకు వదిలేది లేదన్నారు. కేసీఆర్ నియోజకవర్గంలో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని, రైతు సంక్షేమం పై ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదన్నారు. వచ్చే ఎన్నికలల్లో టీఆర్ఎస్ గుణపాఠం తప్పదని కిషన్ రెడ్డి హెచ్చరించారు.

ప్రతీకారం తీర్చుకుంటాం

- టార్గెట్ టీఆర్ఎస్ నేతలే
- ఒక ద్రోహి సమాచారం వల్లే ఆ ఎన్‌కౌంటర్
- అది ఎన్‌కౌంటర్ కాదు పోలీసుల ఏకపక్ష కాల్పులు
- అగ్రనేతలెవరూ చనిపోలేదు
- మావోయిస్టు పార్టీ అధికార ప్రతినిధి జగన్



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: తడపలగుట్టల్లో పోలీసులు శుక్రవారం జరిపిన ఎన్‌కౌంటర్‌లో మావోయిస్ట్‌పార్టీ అగ్రనేతలు ఎవరూ మరణించలేదని ఆ పార్టీ అధికార ప్రతినిధి జగన్ తెలిపారు. ఈ ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన వారిలో ఇద్దరు తెలంగాణకు చెందిన వారు.. మిగతావారు ఛత్తీస్‌గఢ్ దంతేవాడ జిల్లాకు చెందినవారని ఆయన వెల్లడించారు. ఎన్‌కౌంటర్‌లో మృతిచెందిన దబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్, కడిపికొండ జిల్లా కమిటీ కార్యదర్శి రత్న తెలంగాణ వారని వివరించారు. కార్పొరేట్ శక్తులను కాపాడేందుకు ఈ ఎన్‌కౌంటర్ జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఛత్తీస్‌గఢ్ సరిహద్దులైన.. జయశంకర్ భూపాలపల్లి జిల్లా వెంకటాపురం మండలం తిప్పాపురం సమీపంలో ఉన్న తడపలగుట్టల్లో శుక్రవారం ఉదయం భారీ ఎన్‌కౌంటర్ జరిగిన సంగతి తెలిసిందే. ఇందులో పది మంది మావోయిస్టులు, ఒక గ్రేహౌండ్స్ కానిస్టేబుల్ చనిపోయారు. మృతుల్లో మావోయిస్టు అగ్రనేతలు హరిభూషణ్ అలియాస్ యాప నారాయణ, ఆయన భార్య సమ్మక్క, బడే చొక్కారావు అలియాస్ దామోదర్, కొయ్యాడ గోపన్న అలియాస్ సాంబయ్య అలియాస్ ఆజాద్, కంకణాల రాజిరెడ్డి ఉన్నట్లు అనుమానాలు రాగా.. ఈ వార్తలను సీపీఐ (మావోయిస్టు పార్టీ) తెలంగాణ అధికార ప్రతినిధి జగన్ ఖండించారు. ఆయన ఏమన్నారంటే... ప్రజలతో మాట్లాడుతూ సేదదీరుతున్న సమయంలో ఒక ద్రోహి ఇచ్చిన సమాచారం మేరకు పోలీసులు దాడి చేసి ఏకపక్షంగా కాల్పులు జరిపారు. పోలీసులు ప్రచారం చేస్తున్నట్లు ఈ ఎన్‌కౌంటర్‌లో హరిభూషణ్, బడే చొక్కారావు, కంకణాల రాజిరెడ్డి చనిపోలేదు. ఈ ఎన్‌కౌంటర్‌లో చనిపోయిన 10 మందిలో జిల్లా కమిటీ సభ్యుడు హన్మకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందిన దడబోయిన స్వామి అలియాస్ ప్రభాకర్, రత్న ఉన్నారు. మిగతా కామ్రేడ్స్ అంతా ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా, దంతెవాడ జిల్లాలకు చెందిన వారు అని ఆయన ఒక ప్రకటనలో తెలిపారు.

కార్పొరేట్ శక్తులకు కేసీఆర్ అండ : కార్పొరేట్ శక్తులకు నీళ్లు, భూమిని ధారాదత్తం చేసేందుకే కేసీఆర్ ఈ విధమైన బూటకపు ఎన్‌కౌంటర్లకు పాల్పడుతున్నారని మండిపడ్డారు. ఇకపై తాము టీఆర్ఎస్ నేతలపై దాడులను ముమ్మరం చేస్తామని హెచ్చరించారు. హిందుత్వ నాయకుడు రమణ్‌సింగ్, నియంత కేసీఆర్‌లు కలిసికట్టుగా ఆదివాసీలను, ప్రశ్నించే వారిని నిర్మూలించేందుకు దుర్మార్గమైన దాడులకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. ఎన్‌కౌంటర్ జరిగిన తర్వాత చనిపోయింది ఎవరనేది తెలిసినప్పటికీ పోలీసులు ప్రజల్లో అనుమానాలు సృష్టించడం కోసం అబద్ధాలు ప్రచారం చేశారని, ముఖ్యనాయకులు చనిపోయారని ప్రచారం చేసి ప్రజల మనోధైర్యాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేశారని అన్నారు. కార్పొరేట్లకు వనరులు దోచిపెట్టడం కోసం తెలంగాణ, ఏపీ, మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలతో పాటు కేంద్ర ప్రభుత్వం మావోయిస్టు పార్టీ నిర్మూలనే లక్ష్యంగా దాడులు చేస్తోందని, ప్రజల సహకారంతో ఈ దాడులన్నింటినీ తిప్పికొడతామని తెలిపారు.

ప్రజా సంకల్ప యాత్ర 103వ రోజు షెడ్యూల్



ఒంగోలు, మేజర్‌న్యూస్: ప్రతిపక్షనేత, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రజాసంకల్పయాత్ర 103వ రోజు షెడ్యూల్ ఖరారు అయింది. ఈమేరకు పాదయాత్ర షెడ్యూల్‌ను వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలశిల రఘురాం విడుదల చేశారు. ఆదివారం ఉదయం వైఎస్ జగన్ నైట్ క్యాంపు నుంచి పాదయాత్రను ప్రారంభిస్తారు. తాళ్లూరు శివారు నుంచి రాజానగరం గిరిజన కాలనీ, కంకుపాడు, శ్రీరాంనగర్ కాలనీ, పార్వతీపురం క్రాస్, తిమ్మయ్యపాలెం మీదుగా అద్దంకి వరకు పాదయాత్ర కొనసాగిస్తారు. వైఎస్ జగన్ రాత్రి అక్కడే బస చేస్తారు

ప్రజాసంకల్పయాత్ర 102వ రోజు సాగిందిలా

ఇప్పటి వరకు 1,370.8 కిలోమీటర్లు నడిచిన వై.ఎస్.జగన్

వైసీపీ అధ్యక్షుడు, జననేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి చేపట్టిన పాదయాత్ర ప్రకాశం జిల్లాలో విజయవంతంగా కొనసాగుతోంది. శనివారం ఉదయం వైఎస్ జగన్ చీమకుర్తి మండలం గాడిపర్తివారిపాలెం శివారు నుంచి 102వ రోజు పాదయాత్రను ప్రారంభించారు. దారి పొడవునా జగన్‌కు ప్రజలు నీరాజనాలు పలుకుతున్నారు. అక్కడ నుంచి వైఎస్ జగన్ దర్శి మండలంలోకి ప్రవేశించారు. శివరాంపురం చేరుకొని పార్టీ జెండా ఆవిష్కరిస్తారు. 10 గంటలకు విరామం తీసుకుంటారు. అనంతరం 2.45 గంటలకు పాదయాత్ర తిరిగి ప్రారంభమవుతుంది. కొర్రపాటి వారి పాలెం క్రాస్ మీదుగా తాళ్లూరు చేరుకొని అక్కడ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో వైఎస్ జగన్ ప్రసంగిస్తారు. ఇప్పటి వరకు జననేత 1,370.8 కిలో మీటర్లు పాదయాత్ర చేశారు.

కాంగ్రెస్‌లో క్యాడర్‌లో నయా జోష్



- తొలివిడత ప్రజాచైతన్య బస్సుయాత్ర సక్సెస్
- నేడు బోధన్ నుంచి మలివిడత బస్సుయాత్ర
- 11 వరకు కొనసాగనున్న బసుయాత్ర

హైదరాబాద్, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ శ్రేణుల్లో నయా జోష్ కనిపిస్తోంది.గత నెల 26వతేదీ చేవెళ్ల నుంచి టీ-పీసీసీ నాయకత్వంలో చేపట్టిన ప్రజాచైతన్యయాత్రకు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుండంతో పార్టీ నేతలు, క్యాడర్ ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. బస్సుయాత్రలో భాగంగా చేవెళ్ల, తాండూర్, వికారాబాద్, సంగారెడ్డి, జహీరాబాద్, నారాయణఖేడ్ పట్టణాల్లో నిర్వహించిన బహిరంగసభకు ప్రజల నుంచి మంచి స్పందనే లభించింది. దీంతో కాంగ్రెస్ నేతలు, శ్రేణులు మలివిడత బస్సు యాత్రను చేపట్టేందుకు ఉత్సాహంగా ఉన్నట్లు కనిపిస్తున్నారు. బోధన్ నుంచి మలివిడత నేడు ప్రారంభం కానుంది. మలివిడత బస్సుయాత్రలో భాగంగా నిజామాబాద్, ఆర్మూర్, బాల్కొండ, నిర్మల్, బోథ్, ఖానాపూర్, మెట్‌పల్లి, జగిత్యాల, సిరిసిల్ల, కరీంనగర్, మానుకొండూర్, హుస్నాబాద్, హుజూరాబాద్, పెద్దపల్లి, రామగుండం పట్టణాల్లో బహిరంగ సభలను నిర్వహించారు. బహిరంగసభకు పార్టీ శ్రేణులు, సామాన్య ప్రజల నుంచి ఆశించినదానికంటే రెట్టింపు స్పందన కనిపిస్తుండడంతో, రానున్నా ఎన్నికల్లో తమదే విజయమన్న ధీమాలో కాంగ్రెస్‌నేతలున్నారు. ప్రజా చైతన్య బస్సుయాత్రలో భాగంగా తాము అధికారంలోకి వస్తే చేపట్టనున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించడంతోపాటు, నాలుగేళ్ల టీఆర్ఎస్ పాలన వైఫల్యాలను ప్రస్తావిస్తున్నారు. టీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత కొత్తగా చేపట్టిన సాగునీటి ప్రాజెక్టులంటూ ఏమిలేకపోగా, రీడిజైన్ పేరిట పాత ప్రాజెక్టుల అంచనాలను విపరీతంగా పెంచి, టీఆర్ఎస్ ప్రభుత్వ పెద్దలు కమిషన్లను దండుకుంటున్నారని ఆరోపిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన ప్రాజెక్టులను, ఇప్పుడు తాము చేపట్టినట్లుగా టీఆర్ఎస్ నేతలు ఆర్భాటపు ప్రచారం చేసుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ధ్వజమెత్తుతున్నారు. ప్రభుత్వ వైఫల్యాలతోపాటు, టీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని అవినీతిపై ప్రజలను చైతన్యపర్చేందుకు ప్రజాచైతన్యబస్సుయాత్ర ఎంతగానో దోహపడుతోందని కాంగ్రెస్ నేతలంటున్నారు.ప్రభుత్వ వైఫల్యాలపై ఆగ్రహంతో రగిలిపోతున్న ప్రజలు, కాంగ్రెస్ వైపు చూస్తున్నారని చెబుతున్నారు. 2014 ఎన్నికల ఫలితాల అనంతరం కాంగ్రెస్‌పార్టీ అధికారానికి దూరం కావడంతో ఆపార్టీ శ్రేణులు తీవ్ర నిరాశ, నిస్పృహకు లోనయ్యాయి. ఒకదశలో పార్టీ క్యాడర్‌లో ఉత్తేజాన్ని నింపేందుకు పార్టీ నాయకత్వం కూడా మీనమేషాలను లెక్కపెడుతూ వచ్చింది. అయితే సంగారెడ్డిలో కాంగ్రెస్ అధ్యక్షుడు రాహుల్‌గాంధీ ముఖ్యఅతిథిగా పాల్గొన్న బహిరంగసభ సక్సెస్ కావడంతో తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ నేతలకు తమపై తమకు నమ్మకం వచ్చినట్లు కనిపించింది. రాహుల్ సభ అనంతరం పార్టీ కార్యక్రమాలను పెంచడంతోపాటు, రాష్ట్ర ప్రభుత్వ విధానాలపై విమర్శలను గుప్పిస్తూ దూకుడు పెంచారు. ఎవరెన్ని చెబుతున్న ముందస్తు ఎన్నికలు ఖాయమని భావిస్తోన్న టీ-పీసీసీ నాయకత్వం ప్రజల్లోకి వెళ్లడానికి ఇదే మంచితరుణమని భావించి గత నెల 26వతేదీ నుంచి బస్సుయాత్ర చేపట్టింది. మూడు రోజుల పాటు కొనసాగిన బస్సుయాత్రకు ఆశించినదానికంటే అనూహ్య స్పందన లభించడంతో, నేటి నుంచి మలివిడత బస్సుయాత్ర చేపట్టేందుకు కాంగ్రెస్ నేతలు సన్నద్ధమవుతున్నారు.

రాజ్యసభ అభ్యర్థి వేమిరెడ్డిని పరిచయం చేసిన వైఎస్ జగన్



ఒంగోలు, మేజర్‌న్యూస్: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శనివారం పార్టీ రాజ్యసభ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని నేతలు, కార్యకర్తలకు పరిచయం చేశారు. రాజ్యసభ ఎన్నికలకు ఈ నెల 7వ తేదీన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి నామినేషన్ వేయనున్నారు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా సాధన కోసం వైసీపీ దేశ రాజధాని ఢిల్లీ వేదికగా మార్చి 5న ధర్నా నిర్వహించనున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా పార్టీ ప్రజాప్రతినిధులు, ముఖ్యనేతలతో సమావేశమైన వై.ఎస్.జగన్ ఢిల్లీలో నిర్వహించబోయే ధర్నా, ప్రత్యేక హోదా పోరాటం గురించి చర్చించి నాయకులకు దిశానిర్దేశం చేశారు. అనంతరం పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్యనేతల ఢిల్లీ యాత్రను వై.ఎస్.జగన్ జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు.

దర్శి అసెంబ్లీ అభ్యర్థిని ప్రకటించిన వైఎస్ జగన్

ప్రకాశం జిల్లా దర్శి అసెంబ్లీ నియోజకవర్గ అభ్యర్థిని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి శనివారం ప్రకటించారు. దర్శి అభ్యర్థిగా మాధవ్ పేరును ఆయన ప్రకటించారు. ప్రజాసంకల్పయాత్రలో భాగంగా తాళ్లూరు బహిరంగ సభలో వైఎస్ జగన్ ఈ మేరకు ప్రకటన చేశారు. మాధవ్‌ను అందరూ ఆదరించాలని వైఎస్ జగన్ ప్రజలను కోరారు.

నెల్లూరులో శాస్త్రవేత్తల బృందం పర్యటన

జిల్లా అధికారులతో సమావేశం

భూములను పరిశీలించిన బృంద సభ్యులు

నెల్లూరు, సూర్య ప్రతినిధి : ఫిలిప్పైన్స్ కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ(ఇర్రి) డైరెక్టర్ జనరల్ మాథ్యూ మోరెల్ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం శనివారం నెల్లూరు జిల్లాలో పర్యటించింది. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బృందం ఫిలిప్పైన్స్, వియత్నాం, థాయిలాండ్ దేశాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఏపీలో రీజనల్ ఇన్నొవేటివ్ సెంటర్ (వినూత్న ఆవిష్కరణ కేంద్రం) ఏర్పాటు చేసేందుకు ఆ పర్యటనలో ఇర్రితో ఒప్పందం చేసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఈ బృందం అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమైంది. ప్రస్తుతం ఇలాంటి కేంద్రం ఉత్తర భారతదేశంలోని వారణాసిలో ఉంది. దేశంలోనే రెండోదైన ఇన్నొవేటివ్ సెంటర్‌ను ఇరీ భాగస్వామ్యంతో నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలమైన పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఇర్రి శాస్త్రవేత్తల బృందం పర్యటించింది. మాథ్యూ మోరెల్ నేతృత్వంలోని బృందం శనివారం నెల్లూరులో జిల్లా అధికారులతో సమావేశమైంది. ఏపీఐఐసీ చైర్మన్ పి. కృష్ణయ్య, కలెక్టర్ రేవు ముత్యాలరాజు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ వల్లభనేని దామోదర్ నాయుడు, ఆర్డీఓ పి.హరిత, ఏపీఐఐసీ జెడ్ఎం కె.వెంకటేశ్వరరావు, డీడీఏ శివనారాయణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇర్రి కార్యకలాపాలను శాస్త్రవేత్తలు వివరించగా వరి సాగుతో పాటు నూతన ఆవిష్కరణలకు నెల్లూరులో ఉన్న విశిష్టతలను, వరితో నెల్లూరుకు ఉన్న అనుబంధాన్ని కృష్ణయ్య , ముత్యాలరాజు వివరించారు. రీజనల్ ఇన్నొవేటివ్ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమైన భూములను శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. మొదట కోవూరు మండలం



పోతిరెడ్డిపాలెంలోని భూములను పరిశీలించారు. ఇక్కడ ఉన్న అనుకూలతలపై అధికారులతో చర్చించారు. దగ్గరలో జాతీయ రహదారి ఉండటంతో పాటు నెల్లూరుకు ఆనుకునివున్న ప్రదేశమని, పక్కనే పెన్నానది కూడా ఉందని అధికారులు వివరించారు. అనంతరం శాస్త్రవేత్తల బృందం ముత్తుకూరు మండలం నారికేళపల్లి పంచాయతీ పరిధిలోని భూములను పరిశీలించింది. మొదట అక్కడ రైతులు సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించి దిగుబడులపై చర్చించారు.

ఏఆర్ఎస్ లో శాస్త్రవేత్తల బృందం

భూముల పరిశీలన అనంతరం శాస్త్రవేత్తల బృందం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధన క్షేత్రం(ఏఆర్ఎస్)ను సందర్శించింది. రైస్ మ్యూజియంను సందర్శించడంతో పాటు ఏఆర్ఎస్ లో జరుగుతున్న అన్ని కార్యకలాపాలను స్థానిక శాస్త్రవేత్తల నుంచి తెలుసుకున్నారు. నూతన వంగడాల ఆవిష్కరణల ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. నెల్లూరు శాస్త్రవేత్తలు సృష్టిస్తున్న వంగడాల విశిష్టతను తెలుసుకున్నారు. అనంతరం ఇర్రి శాస్త్రవేత్తలను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వల్లభనేని దామోదర్ నాయుడు ఘనంగా సత్కరించారు.

రీజనల్ ఇన్నోవేటివ్ సెంటర్ ప్రయోజనాలు

ప్రస్తుతం సంకరీకరణ ద్వారా కొత్త వంగడాలు సష్టిస్తున్నారు. వాటిలో కొన్ని సత్ఫలితాలను ఇస్తున్నాయి. మరికొన్ని విఫలమవుతుండటంతో రైతులు నష్టపోతున్నారు. రీజనల్ ఇన్నోవేటివ్ సెంటర్ ద్వారా మాత్రం దీర్ఘకాలం మనుగడలో ఉండే వరి వంగడాలను సృష్టిస్తారు. వాతావరణంలో చోటుచేసుకునే అనూహ్య మార్పులను తట్టుకోవడంతో పాటు స్థిరమైన దిగుబడులు దీర్ఘకాలంపాటు లభించే వంగడాలను సృష్టించడం ఇందులోని ప్రత్యేకత. పోషక విలువలు కలిగిన ధాన్యాన్ని ఉత్పత్తి చేయడంతో పాటు దిగుబడి కూడా 25 శాతానికిపైగా అధికం చేయడం ఇందులోని మరో ముఖ్యమైన విశేషం. అంతేకాక వరి ఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు అభివృద్ధి చేయడం కూడా ఇన్నోవేటివ్ సెంటర్‌లోని కార్యకలాపాల్లో ఓ భాగం. ఇలాంటి ఎన్నో విశిష్టతలు ఉన్న కేంద్రాన్ని వరి సాగుకు పుట్టిల్లు అయిన నెల్లూరులో ఏర్పాటు చేసేందుకు మన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కృషి చేస్తున్నారు. శాస్త్రవేత్తల బృందంలో అంతర్జాతీయ వరిపరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యూ మోరెల్, శాస్త్రవేత్తలు డాక్టర్ నఫీస్ మెహ్, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ ఆల్డాస్ జానయ్య, డాక్టర్ వికాస్ కుమార్ సింగ్, రూబినా నిషాత్, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామోదర్ నాయుడు, పరిశోధన సంచాలకులు ఎన్.వీ నాయుడు ఉన్నారు. ఆర్డీఓ హరిత ఏడీఆర్ రాజశేఖర్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. శాస్త్రవేత్తల బృందం పర్యటన ఏర్పాట్లను వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓఎస్డీ సజ్జా ప్రసాద్ రావు పర్యవేక్షించారు.

సంపాదకీయం

editpage@suryaa.com

“ వాణిజ్య అవకాశాల పెంపుదల కోసం పొరుగు దేశాలతో అనుసంధానాన్ని కూడా ప్రభుత్వం మెరుగుపరచసాగింది. హిందుత్వ పార్టీగా ముద్ర పడిన బిజెపికి త్రిపురలో సానుకూల ఫలితాలు రావడం, క్రైస్తవుల జనాభా అధికంగా ఉన్న నాగాలాండ్, మేఘాలయలలో మెరుగైన ప్రదర్శన కనబరచడం రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నైతిక స్థైర్యాన్ని పెంచుతుంది. ఎందుకంటే ఈశాన్య ప్రాంతంలో 25 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ప్రధాని మోడీ పలు సందర్భాలలో చేయసాగిన 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినా దం కార్యరూపం దాలుస్తోందా అనే అభిప్రాయాన్ని తాజా ఫలితాలు కలిగించాయి. కాంగ్రెస్ చేతిలోని రాష్ట్రాల సంఖ్య అంతకంతకు కుంచించుకు పోతోంది. ఒకప్పుడు దేశమంతటా అవిచ్ఛిన్నంగా పాలించిన కాంగ్రెస్ అధీనం లో ఇప్పుడు పంజాబ్, కర్నాటక, మిజోర మ్, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి మాత్రమే ఉన్నాయి. గుజరాత్ శాసన సభ ఎన్నికలలో మెరుగైన ప్రదర్శన కనబ రచి, రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో ఉప ఎన్నికలలో విజయం సాధించడంతో కొత్త ఉత్సాహంతో మోడీని ఢీకొం టున్న కాంగ్రెస్‌కు శనివారం ఫలితాలు ఎదురుదెబ్బే అనాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులలో చోటు చేసుకున్న భారీ కుంభకోణాల దృష్ట్యా మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు గట్టి ప్రయ త్నాలు చేస్తున్న కాంగ్రెస్‌కు ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ”

దూసుకుపోతున్న కమల దళం

భారతీయ జనతా పార్టీ అంతకంతకు జాతీయ రాజకీయ యవనికపై తన ముద్రను బలంగా వేస్తున్నది. జాతీయ రాజకీయాలలో ఏకైక ధ్రువంగా బిజెపి తన స్థానాన్ని సుదృఢం చేసుకుంటున్నది. ఫిబ్రవరి 18, 27 తేదీలలో ఈశాన్య ప్రాంతంలో ఎన్నికలు జరిగిన మూడు రాష్ట్రాలలో ఒక చోట అంటే త్రిపురలో బిజెపి అధికార పీఠాన్ని అధిష్ఠించబోతున్నది. నాగాలాండ్‌లో తనకుగా మెజారిటీ రాకపోయినప్పటికీ సంకీర్ణ భాగస్వామిగా అధికారంలో పాలు పంచుకోబోతున్న బిజెపి మేఘాలయలో మాత్రం అధికారానికి దూరం కాబోతున్నది. మేఘాలయలో హంగ్ అసెంబ్లీ ఏర్పడింది. అక్కడ ఇంత వరకు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ఏకైక పెద్ద పార్టీగా అవతరించింది. మేఘాలయలో బిజెపికి కేవలం రెండు సీట్లు వచ్చినా ఆ పార్టీ పొత్తు పెట్టుకున్న ఎన్‌పిపి రెండవ స్థానంలో నిలిచింది. కాని మేఘాలయ, నాగాలాండ్‌లలో బిజెపి గతంలో కన్నా మెరుగైన ప్రదర్శించిందనే చెప్పవచ్చు. కాగా, తాజా ఫలితాలు 133 ఏళ్ల కాంగ్రెస్ పార్టీకి పెను సవాళ్లనే విసురుతున్నాయి. కాంగ్రెస్ పార్టీ మేఘాలయలో ఏకైక పెద్ద పార్టీగా అవతరించినా త్రిపుర, నాగాలాండ్‌లలో ఒక్క సీటు కూడా గెలుచుకోలేకపోవడం గమనార్హం. రాష్ట్రాలలో తన పతనాన్ని ఎలా అధిగమించాలో కాంగ్రెస్‌కు అంతుపట్టడం లేదు. మరి రెండు నెలలలో కర్నాటకలో జరగనున్న ఎన్నికల పోరు అటు కాంగ్రెస్‌తో పాటు ఇటు బిజెపికి కూడా కీలకం కానున్నది. ఆ ఎన్నికలకు మరింత ఉత్సాహంతో సన్నద్ధం కావడానికి బిజెపికి తాజా ఫలితాలు దోహదం చేయవచ్చు. అంతే కాదు. 2019 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి మరి కొన్ని ప్రాంతాలలో తన ఉనికిని విస్తరించుకోవడానికి కూడా ఈ ఫలితాలు బిజెపికి ఉపకరించవచ్చు. ఇటీవల కొన్ని రాష్ట్రాలలో జరిగిన ఉప ఎన్నికలలో ఎదురుదెబ్బ తగిలిన బిజెపికి ఇవి ఉపశమనం కలిగిస్తాయి. ఈ సంవత్సరాంతంలో తన ప్రభుత్వాలు ఉన్న రాజస్థాన్, మధ్య ప్రదేశ్, ఛత్తీస్‌గఢ్‌లను నిలబెట్టుకోవడానికి పార్టీకి ఎదురయ్యే సంక్లిష్ట సవాళ్లను అధిగమించేందుకు బిజెపి కార్యకర్తలకు కావలసిన నైతిక స్థైర్యాన్ని ఇవి ఇవ్వవచ్చు. కాగా, అట్టడుగు స్థాయిలో కార్యకర్తలు చేసిన గట్టి కృషి ఆధారంగా త్రిపురలో బిజెపి ఇచ్చిన పోటీ వామపక్ష కూటమికి తీవ్ర శరాఘాతమే అయింది. 25 సంవత్సరాలుగా అవిచ్ఛిన్నంగా పాలన సాగించిన త్రిపురను లెఫ్ట్ చేజార్చుకోవలసి వచ్చింది.

త్రిపురలో ఈ దఫా బిజెపికి వామపక్షాలతో మొట్టమొదటి సారిగా ముఖాముఖి పోటీ జరిగినట్లు అయింది. కాంగ్రెస్ అయితే దాదాపుగా తుడిచిపెట్టుకుపోయింది. త్రిపుర లో ఇంత వరకు ప్రధాన ప్రతిపక్షంగా ఉంటున్న కాంగ్రెస్‌కు 2013 ఎన్నికల లో 36 శాతం వోట్లు వచ్చాయి. 2013 ఎన్నికలలో తాను పోటీ చేసిన 50 సీట్లలోకి 49 సీట్లలో డిపాజిట్ కోల్పోయిన బిజెపి ఇప్పుడు త్రిపురను కైవసం చేసుకోవడంతో కేరళ, పశ్చిమ బెంగాల్, ఒడిశా రాష్ట్రాలలో గెలుపుపై దృష్టి సారించింది. ఆ మూడు రాష్ట్రాలలో బిజెపి సాంప్రదాయకంగా బలహీనంగా ఉంటున్నది. పశ్చిమ బెంగాల్, ఒడిశాలలో స్థానిక సంస్థల ఎన్నికలలో చెప్పుకోదగిన సీట్లను గెలుచుకున్నప్పటికీ బిజెపికి అవి కొరకరాని కొయ్యగానే ఉంటున్నవి. ఈమధ్య పశ్చిమ బెంగాల్, ఒడిశాలలో జరిగిన ఉప ఎన్నికలలో బిజెపికి కనీసం ధరావతు కూడా దక్కలేదు. బిజెపి సారథ్యంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (బిజెపి) త్రిపురను, భాగస్వామ్య పక్షాలతో కలసి నాగాలాండ్‌ను గెలుచుకోవడంతోను, మేఘాలయలో హంగ్ అసెంబ్లీ ఏర్పడడంతోను ఈశాన్య ప్రాంతంలో ఎన్‌డిఏ పరిధిలో లేని రాష్ట్రం మిజోరమ్ ఒక్కటే. అభివృద్ధి విషయంలో పెను సవాళ్లను, తీవ్రవాదం సవాల్‌ను ఎదుర్కొంటున్న ఈశాన్య ప్రాంతంపై ప్రధాని నరేంద్ర మోడీ ఎక్కువగా దృష్టి కేంద్రీకరిస్తు న్నారు. 'ఏక్ట్ ఈస్ట్ పాలసీ' పేరిట ఆ ప్రాంతంలో వివిధ కార్యక్రమాలను ఆయన ప్రారంభిస్తున్నారు. వాస్తవానికి ప్రధాని మోడీ 2014లో అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఈశాన్య ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక ప్రాముఖ్యం ఇవ్వసాగారు. ఆయన కేంద్ర మంత్రులను క్రమం తప్పకుండా ఆ ప్రాంతంలో పర్యటనలకు పంపుతున్నారు. ఈశాన్య ప్రాంతంలో సుస్థిర శాంతి కోసం కూడా ప్రభుత్వం పాటుపడుతోంది. వాణిజ్య అవకాశాల పెంపుదల కోసం పొరుగు దేశాలతో అనుసంధానాన్ని కూడా ప్రభుత్వం మెరుగుపరచసాగింది. హిందుత్వ పార్టీగా ముద్ర పడిన బిజెపికి త్రిపురలో సానుకూల ఫలితాలు రావడం, క్రైస్తవుల జనాభా అధికంగా ఉన్న నాగాలాండ్, మేఘాలయలలో మెరుగైన ప్రదర్శన కనబరచడం రానున్న లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి నైతిక స్థైర్యాన్ని పెంచుతుంది. ఎందుకంటే ఈశాన్య ప్రాంతంలో 25 లోక్‌సభ సీట్లు ఉన్నాయి. ప్రధాని మోడీ పలు సందర్భాలలో చేయసాగిన 'కాంగ్రెస్ ముక్త్ భారత్' నినాదం కార్యరూపం దాలుస్తోందా అనే అభిప్రాయాన్ని తాజా ఫలితాలు కలిగించాయి. కాంగ్రెస్ చేతిలోని రాష్ట్రాల సంఖ్య అంతకంతకు కుంచించుకు పోతోంది. ఒకప్పుడు దేశమంతటా అవిచ్ఛిన్నంగా పాలించిన కాంగ్రెస్ అధీనం లో ఇప్పుడు పంజాబ్, కర్నాటక, మిజోర మ్, కేంద్రపాలిత ప్రాంతం పుదుచ్చేరి మాత్రమే ఉన్నాయి. గుజరాత్ శాసన సభ ఎన్నికలలో మెరుగైన ప్రదర్శన కనబ రచి, రాజస్థాన్, మధ్య ప్రదేశ్‌లలో ఉప ఎన్నికలలో విజయం సాధించడంతో కొత్త ఉత్సాహంతో మోడీని ఢీకొం టున్న కాంగ్రెస్‌కు శనివారం ఫలితాలు ఎదురుదెబ్బే అనాలి. ప్రభుత్వ రంగ బ్యాంకులలో చోటు చేసుకున్న భారీ కుంభకోణాల దృష్ట్యా మోడీ ప్రభుత్వాన్ని ఎండగట్టేందుకు గట్టి ప్రయత్నాలు చేస్తున్న కాంగ్రెస్‌కు ఏమి చేయాలో పాలుపోని పరిస్థితి ఏర్పడింది. ఆ పార్టీకి కర్నాటకను నిలబెట్టుకోవడం బృహత్ బాధ్యతే అవుతుంది. ఆ రాష్ట్రాన్ని తిరిగి గెలుచుకోవడానికి బిజెపి శక్తియుక్తులన్నీ ఉపయోగించవచ్చు. బిజెపి ధాటికి వామపక్ష కూటమి కూడా ఉక్కిరిబిక్కిరి అవుతోంది. మమతా బెనర్జీ సారథ్యంలోని తృణమూల్ కాంగ్రెస్ చేతిలో పశ్చిమ బెంగాల్‌ను ఓడిపోయినప్పటి నుంచి త్రిపుర, కేరళలో మాత్రమే లెఫ్ట్ ఫ్రంట్ ప్రభుత్వాలను నడుపుతోంది. ఇప్పుడు త్రిపుర కూడా లెఫ్ట్ చేజారింది.

లెఫ్ట్ ఫ్రంట్‌లో సిపిఐ (ఎం) కాకుండా ఇతర భాగస్వామ్య పక్షాలు సిపిఐ, ఫార్వర్డ్ బ్లాక్, ఆర్‌ఎస్‌పి కూడా త్రిపురలో కంగు తిన్నాయి. తాజా ఫలితాల దృష్ట్యా కాంగ్రెస్‌తో సహా వివిధ పక్షాలు బలమైన కూటమిగా అవతరిస్తే తప్ప బిజెపి రథ చక్రాలను అటకాయించలేవు.

మేఘాలయలో హంగ్ ఎవరిది?

ఎం. రామ్‌గోపాల్, హైదరాబాద్

- అతిపెద్ద పార్టీగా అవతరించిన అధికార కాంగ్రెస్
- మళ్లీ ప్రభుత్వం ఏర్పాటుకు సిద్ధమవుతున్న సంగ్మా
- మద్దతు కూడగట్టేందుకు రంగంలోకి దిగిన అధిష్ఠానం
- ఎన్నికలలో లాభ పడ్డ ఎన్‌పిపి, బిజెపి
- గోవా తరహా వ్యూహానికి కమలనాథుల కసరత్తులు



మేఘాలయలో అధికార కాంగ్రెస్ పార్టీ తిరిగి అతి పెద్ద పార్టీగా నిలిచి అధికారాన్ని నిలబెట్టుకోనేలా అతిపెద్ద పార్టీగా అవతరించింది. తద్వారా ఇక రానున్న రోజులలో విజయదరహాసం తమదేనన్న భావన దేశ ప్రజలకు చూపించినట్టయ్యింది. అనేక అసంతృప్తులు దాటి రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ నేత ముకుల్ సంగ్మా పోటీచేసిన రెండు స్థానాల్లోనూ విజేతగా నిలవటంతో అక్కడి బిజెపి వర్గాలు కూడా నివ్వెర పోయాయి.

నిజానికి గత ఎన్నికల ముందే ముఖ్యమంత్రి సంగ్మాపై తమ అసమ్మతి ప్రకటిస్తూ, ఆ పార్టీకి చెందిన ఐదుగురు ఎమ్మెల్యేలు తమ పదవులకు, పార్టీకి రాజీనామా చేసి,. వారు ఎన్డీయే మిత్రపక్షం నేషనల్ పీవుల్స్ పార్టీ (ఎన్పీపీ)లో చేరి పోయారు. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల్లో బాగా పట్టున్న మాజీ డిప్యూటీ సీఎం రోవెల్ లింగ్డో, స్నియావ్‌భలాంగ్ ధర్, కొమింగోన్ యెంబొన్, ప్రెస్టోన్ యాన్‌సాంగ్, నైట్‌లాంగ్ ధర్, యునైటెడ్ డెమొక్రటిక్ పార్టీకి చెందిన రెమింగ్టన్ ప్యాంగ్రోప్, స్వతంత్ర సభ్యులు స్టీఫెన్సన్ ముఖిం, హోప్‌వుల్ తదితరులు ప్రభుత్వంపై నిరసన వ్యక్తం చేస్తూ రాజీనామాలతో బిజెపి పక్షాలలో ఆనందం వెల్లువిరిసింది. ఇక అసెంబ్లీ ఎన్నికలలో తమ కూటమి విజయం వైపు పయనించడం ఖాయమన్న భావనతో మరింత ముందుకు వెళ్తూ అత్యుత్సాహం చూపింది.

అసలు పార్టీకి రాజీనామాలు చేసిన వారంతా ప్రభుత్వంలో ఏదో రూపంలో పదవులు అనుభవించిన నేతలే కావటం గమనార్హం. అందునా కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు సీఎం ముకుల్ సంగ్మాకు వ్యతిరేకంగా పని చేసిన వారే. వారిలో నలుగురికి మంత్రి పదవులు ఇచ్చినా.. సరిగ్గా పని చేయడం లేదని తొలిగించారు. వీరే సంగ్మాకు వ్యతిరేకంగా పావులు కదిపి రాజీనామాలు చేసినా సంగ్మా ఎక్కడా ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ఎన్నికల బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యారు.

మరోవైపు గత 2014ఎన్నికల ప్రచారం సందర్భంగా భారతదేశాన్ని కాంగ్రెస్ విముక్త దేశంగా తీర్చిదిద్దాలని.. అందుకు ప్రజలందరూ భారతీయ జనతా పార్టీకి సహకరించాలని నరేంద్రమోడీ పిలుపునిచ్చి ఆదిశగా వరుస విజయాలను అందుకుంటూ వస్తున్నారు. ప్రధాని మోడీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేకనిర్ణయాలు వెల్లువలా సాగిస్తున్నా, వాటి విషయంలో కాంగ్రెస్ పార్టీ పెద్దగా పోరాటాలు లేకపోవడంతో ఆ పార్టీ పెద్దగా ప్రజలకు దూరంమవుతున్న క్రమంలో ఒక్కొక్క రాష్ట్రంలో బిజెపి పాగా వేసి కాంగ్రెస్ విముక్త దేశాన్ని నిర్మించే దిశగా వెళుతున్నట్లు కనిపిరచింది.. ఈ నేపథ్యంలో.. మేఘాలయలో రాజకీయ పరిణామాలు కూడా ఓదశలో ఇలాంటి మరో అడుగు పడినట్లే అన్నభావన సర్వత్రా వ్యక్తమైంది. ఈశాన్య రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలన్న భావనతో కమల నాథులు చేయని ప్రయత్నమంటూ లేదు. కాంగ్రెస్ పార్టీలోని లుకలుకలును తనకు అనుకూలంగా మార్చుకునేందుకు ఆ పార్టీ నేతలు అనునిత్యం ప్రయత్నాలు చేస్తునే ఉన్నారు. ఈ నేపథ్యంలో మేఘాలయ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు శాయశక్తులా ప్రయత్నించింది.

తనపై పార్టీ సభ్యులలో వ్యతిరేకత ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి సంగ్మా అంపటి, సాంగ్‌సకర్ నియోజకవర్గాల్లో గెలవడం ద్వారా రాష్ట్రంలో తన పట్టు ఏమాత్రం తగ్గలేదని నిరూపించుకున్నారు. మొత్తం 59 సీట్లలో 23 స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యం సంపాదించిన కాంగ్రెస్ పార్టీ మెజార్టీ అటూ ఇటూగా ఉన్నా.. పభుత్వం ఏర్పాటుకు కాంగ్రెస్‌కు 31 మంది సభ్యుల బలం కావాల్సి ఉంది. బిజెపి అధికారంలోకి రాకుండా చూడగలమన్న ధీమాతో ఆ పార్టీ నేతలు ఉన్నారు. రాష్ట్రంలో ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ కనిపించనప్పటికీ ఏకైక పెద్ద పార్టీగా అవతరించడం ద్వారా కాంగ్రెస్ తిరిగి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు వేగంగా పావులు కదువుతోంది. కలిసి వచ్చే పార్టీలు, ఇండిపెండెట్లతో చర్చించి వారి మద్దుతు తీసుకోవాల్సిందిగా పార్టీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఆదేశించడంతో పార్టీ సీనియర్ నేతలు కమల్‌నాథ్, అహ్మద్ పటేల్ షిల్లాంగ్ బయలుదేరి వెళ్లారు.

ప్రస్తుతం హంగ్ దిశగా ఫలితాలు ఉండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే 16 స్థానాల్లో గెలిచిన ఇండిపెండెంట్లు, ఇతర పార్టీల మద్దతు ప్రభుత్వ ఏర్పాటుకి వీరితప్పనిసరి. అయితే గత ఎన్నికలతోపోల్చితే , బీజేపీ బాగా లాభపడ్డాయనే చెప్పాలి. 14 సీట్లు గెలుచుకున్న నేషనల్ పీవుల్స్ పార్టీతో పాటు బీజేపీ 6 స్థానాలని దక్కించుకోవటంతో ఇండిపెండెట్లపై దృష్టిసారించిన ఈ కూటమి సైతం ప్రభుత్వ ఏర్పాటుకు సన్నథం అవుతున్నట్లు సమాచారం. ఇందుకు గోవా తరహా వ్యూహాలను అమలు పరిచేందుకు ఆ పార్టీనేతలు ఇప్పటికే రంగంలోకి దిగి మంతనాలు జరుపుతున్నట్లు కనిపిస్తోంది. ఏం జరగనుందో అన్న ఉత్కంఠ, అటు బిజెపి, కాంగ్రెస్ పార్టీలతో పాటు దేశ రాజకీయ వర్గాలలోనూ కనిపిస్తోంది. అతిపెద్ద పార్టీగా అవతరించిన తమనే ప్రభుత్వ ఏర్పాటుకు పిలవాలని కాంగ్రెస్ పార్టీ నేతలు ఆదివారం రాష్ట్ర గవర్నర్‌ని కలసే అవకాశం ఉంది.

చరిత్రలో ఈరోజు

మార్చి 4

1886: బులుసు సాంబమూర్తి, దేశభక్తుడు మరియు స్వాతంత్ర్య సమరయోధుడు, జననం.
1962: బుర్రా విజయదుర్గ, ప్రముఖ రంగస్థల నటీమణి, జననం.
1973: చంద్రశేఖర్ యేలేటి, తెలుగు సినిమా దర్శకుడు, జననం.
1964: కిరికెర రెడ్డి భీమరావు, తెలుగు, కన్నడ భాషలలో కవిత్వమల్లినవాడు, మరణం.
2002: కె.వి.రఘునాథరెడ్డి, మాజీ కేంద్ర మంత్రి, మరణం.
2016: పి.ఎ.సంగ్మా, లోక్‌సభ మాజీ స్పీకరు, మరణం.
2016: రాంరెడ్డి వెంకటరెడ్డి, ఖమ్మం జిల్లా పాలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే, మరణం.

బులుసు సాంబమూర్తి

బులుసు సాంబమూర్తి తూర్పు గోదావరి జిల్లా, దుళ్ల గ్రామంలో 1886, మార్చి 4న జన్మించారు. ఆయన దేశభక్తుడు మరియు స్వాతంత్ర్య సమర యోధుడు. భారతదేశ స్వాతంత్ర్యం, ప్రత్యేకాంధ్ర రాష్ట్రం, విశాలాంధ్ర అనే పరమ లక్ష్యాల సాధనకు నిరంతరం కృషి చేసిన కార్యశూరుడు. ఈయన మద్రాసు శాసన పరిషత్ అధ్యక్షులు. మహాత్మా గాంధీ పిలుపు నందుకొని న్యాయవాద వృత్తిని వదలి స్వాతంత్ర్యపోరాటంలో పాల్గొన్నారు. వీరు 1919లో హోంరూల్ ఉద్యమంలోను, 1930లో ఉప్పు సత్యాగ్రహంలోను, 1932లో శాసనోల్లంఘన ఉద్యమంలోను, 1942 క్విట్ ఇండియా ఉద్యమంలోను మరియు నీల్ సత్యాగ్రహంలోను పాల్గొని కారాగార శిక్షలు అనుభవించారు. 1927లో నాగపూరు పతాక సత్యాగ్రహ దళానికి నాయకులుగాను పనిచేశారు.

బుర్రా విజయదుర్గ



బుర్రా విజయదుర్గ మార్చి 4, 1962 లో విజయవాడలో జన్మించారు. బుర్రా విజయదుర్గ ప్రముఖ రంగస్థల నటీమణి. ఈవిడ మూడువేలకు పైగా పౌరాణిక, చారిత్రక, సాంఘీక నాటక ప్రదర్శనలు ఇచ్చారు. వీరు చింతామణి, చంద్రమతి, బాలనాగమ్మ, లక్ష్మీ, పద్మావతి పాత్రలలో ప్రసిద్ధులు. ఈవిడ తండ్రి ములుగు వీరభద్రరావు కూడా రంగస్థల కళాకారుడే. విజయదుర్గ 11 సంవత్సరాల వయసులోనే నాటకాలలో నటించడం ప్రారంభించారు. 1977లో గాలివాన అనే సాంఘీక నాటకంలో మొదటిసారిగా నటించారు. మోతుకూరి జాక్సన్ రచించిన దేవాలయం, నటనాలయం నాటకాలు, మందువా లోగిలి వంటి నాటకాలలో నటించారు. షణ్ముఖ నాట్యమండలి, శ్రీసాయిబాబా నాట్య మండలి, శ్రీ కనకదుర్గ విజయసాయి నాట్యమండలివారి సంస్థల నాటక ప్రదర్శనలలో నటించారు.

రాంరెడ్డి వెంకటరెడ్డి



రాంరెడ్డి వెంకటరెడ్డి మే 22, 1944న జన్మించి, మార్చి 4, 2016న మరణించారు. ఆయన ఖమ్మం జిల్లా పాలేరు కాంగ్రెస్ ఎమ్మెల్యే. ఐదుసార్లు ఎమ్మెల్యేగా ఎంపికైన ఆయన వైఎస్ రాజశేఖరరెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డిల హయాంలో మంత్రిగా పనిచేశారు. 1967లో రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 1967 నుంచి 1977 వరకు పాతలింగాల సర్పంచిగా ఉన్నారు. ఎల్ఎంబీ డైరెక్టర్, డిసిసి ఉపాధ్యక్షులుగా పని చేశారు. 1996లో ఉపఎన్నిక ద్వారా సుజాత నగర్ ఎమ్మెల్యే అయ్యారు. 1999లో జరిగిన ఎన్నికలలో సుజాతానగర్ శాసనసభ సభ్యునిగా ఎన్నికైనారు.4 2004 ఎన్నికలలో కూడా అదే నియోజకవర్గం నుండి మరల శాసనసభ్యునిగా ఎన్నికైనారు. ఆ తర్వాత నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణలో భాగంగా పాలేరు నియోజకవర్గం నుంచి పోటీ చేసారు. వెంకట్ రెడ్డి 2009 మరియు 2014లలో పాలేరు శాసనసభ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. 2009 నుంచి 2014 వరకు మంత్రిగా పనిచేశారు. మార్చి 4, 2016న రాంరెడ్డి వెంకటరెడ్డి గుండెపోటుతో మృతి చెందారు.

కమ్యూనిస్టు కోటపై కాషాయం రెపరెప

సత్య ఎం.వి.ఎస్ – హైదరాబాద్
833011972

- త్రిపురలో మాణిక్ సర్కారుకు కోలుకోలేని దెబ్బ
- ప్రజలలో అసంతృప్తిని గుర్తించని కమ్యూనిస్టులు
- వ్యూహాత్మకంగా వ్యవహరించిన కమలనాథులు
- కమ్యూనిస్టు ముక్త త్రిపుర నినాదంతో దూకుడు
- కలసి వచ్చిన ప్రభుత్వ వైఫల్యాలతో పాగా వేసిన బిజెపి



ఈశాన్య రాష్ట్రాల్లో ఆధిపత్యం కోసం ప్రయత్నిస్తున్న బీజేపీ.. ఈసారి త్రిపురలో అధికారం కోసం చేసిన శ్రమ ఫలించింది. ఈ రాష్ట్రం కోసం కమ్యూనిస్ట్ ముక్త త్రిపుర నినాదంతో దూసుకెళ్లి విజయతీరాలను చేరుకుంది. దేశవ్యాప్తంగా కమ్యూనిస్టుల ప్రాభవం తగ్గుతున్నా వారికి కంచుకోటలా ఉన్న రాష్ట్రాల్లో త్రిపుర చాలా కీలకమైనది. 1972లో త్రిపుర ఏర్పాటైనప్పటి నుంచి 4 దశాబ్దాలుగా (198–892 దఫా మినహా) అధికారంలో ఉండటంతో ఇంటింటికీ వేళ్లూనుకుపోయిన పార్టీగా కమ్యూనిస్టులకు పేరుంది. దాదాపుఅన్ని ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల్లో వామపక్షాలకు చెందిన ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలదే పైచేయి కావటంతో త్రిపుర వారికి పెట్టని కోటనా నిలచిం దనటంలో సందేహంలేదు. ఎర్రకోటలను బద్దలు కొట్టి కమ్యూనిస్టులను సాగ నంపాలని కాంగ్రెస్ ఎన్నో ఏళ్లు చాలా ప్రయత్నాలు చేసి పూర్తిగా విఫల మైంది. జాతీయ పార్టీగా దానికి ఉన్న అవసరాలు దానికి ఉంటాయి మరి. జాతీయ రాజకీయాలలో కమ్యూనిస్టులతోడు లేకుండా పయనం సాగించలేని పరిస్థితి కాంగ్రెస్ పార్టీది. అందుకే త్రిపురలో ఆ పార్టీ నేతలు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు.

అయితే కేంద్రంలో బిజెపి సర్కారు ఎర్పడిన నాటి నుంచి కమ్యూనిస్టులను తీసికట్టుగా మార్చేయటం ప్రారంభించింది. మణిపూర్, అస్సాంలలోనూ గతంలో ఒక్కసీటు కూడా లేని పరిస్థితినుంచి ఏకంగా అధికారాన్ని అందుకున్న విషయాన్ని మరిచిపోవద్దంటూ బిజెపి జాతీయ అధ్యక్షుడు త్రిపురలోకి కమ్యూనిస్టు కోటలకు బీటలు వార్చే పనిని ప్రారంభించారు. 1998 నుంచి మాణిక్ సర్కార్ ఇక్కడ వరుసగా నాలుగు సార్లు ముఖ్యమంత్రిగా ఉన్న విషయంతో పాటు ఆరుగురు సీపీఎం ఎమ్మెల్యేలు టీఎంసీలోకి వెళ్లిపోయిన విషయాన్ని గమనంలోకి తీసుకుని చేసిన వ్యూహాలకు ప్రతి వ్యూహాలు రచించలేక ప్రచారంలోనే కమ్యూనిస్టులు పూర్తిగా చతిలకలపడిపోయి ఫలితం అనుభవించారు.

త్రిపురలో తిరిగి పగ్గాలందుకునేందుకు మాణిక్ సర్కార్ అనేక ప్రయత్నాలు చేసింది. అయితే బిజెపి ఎత్తుల ముందు సిపిఎం చేసిన మ్యాజిక్ పనిచేయలేదు. 60 స్థానాలున్న త్రిపుర అసెంబ్లీలో బీజేపీ ఏకంగా 43 స్థానాలను కైవసం చేసుకుని కమ్యునిస్టు కంచుకోటలో కాషాయజెండాను ఎగురవేసి అందరినీ ఆశ్చర్యానికి లోను చేసింది. దీంతో దాదావు పాతికేళ్ల కామ్రేడ్ల ప్రస్థానానికి కమలం ఫుల్ స్టాప్ పెట్టేసినట్లయిందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

త్రిపురలో కమలానికి నిన్న మొన్నటి వరకూ పార్టీ తరువున ఎన్నికైన కనీసంగా ఒక ఎమ్మెల్యే కూడా లేడంటే నమ్మశఖ్యం కాదు. కానీ నిజమే ఇన్నాళ్లు ఆ పార్టీ తరపున మాట్లాడుతున్న వారంతా కాంగ్రెస్ నుంచి వచ్చి చేరిన వారే. వారితో ఇంతకాలం కమలం పార్టీ కథ నడిపేస్తూ, త్రిపురలో విజయం సాధించాలన్న ఏకైక లక్ష్యంగా ఎన్నికల నోటిఫికేషన్ విడుదలకు ముందు నుంచే బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా, ప్రధాని నరేంద్రమోడీలు ఇక్కడ విస్తృతగా కేంద్ర ప్రభుత్వ పథకాలతో పాటు కమ్యూనిస్టుల పాలనలో అభివృద్ధి ఆగిపోయిందని తాము అధికారంలోకి వస్తే దేశంలోని అన్ని ప్రాంతాలతో సమానంగా అభివృద్ధి చేసి చూపిస్తామంటూ ఓట్లరను తీవ్ర ప్రభావం చేసారు. పలు పర్యాయాలు రాష్ట్ర శివారులలో సైతం పార్టీ ప్రచారం సక్రమంగా జరిగేలా, ముఖ్యులంతా పాల్గొని ప్రజలకు భరోసా ఇచ్చేలా పర్యటనలూ నిర్దేశించారు. ఈ క్రమంలోనే యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యానాథ్, హోంమంత్రి రాజ్ నాథ్ సింగ్, నితిన్ గడ్కరీలు ఇక్కడ పర్యటించి హామీల మీద హామీలు గుప్పించారు. ఇక త్రిపుర విజయంలో కీలక పాత్ర పోషించిన ఈశాన్య రాష్ట్రాల ఇన్ ఛార్జి రామ్ మాధవ్, త్రిపురలో పార్టీ పరిశీలకుడు హిమంత్ విశ్వశర్మలు ఎప్పటికప్పుడు వ్యూహాలను మారుస్తూ కమ్యునిస్టు కంచుకోటలో కాషాయ పార్టీని విజయతీరాలకు చేర్చగలిగారు. హిందూ ఓటర్లను అకట్టుకోవడంలో కమలనాధులు కృతకృత్యులయ్యారనటంలోసందేహం లేదు.

నిజానికి 1993 నుంచి ఇరవై అయిదేళ్ల పాటు అప్రతిహతంగా సాగిన కామ్రేడ్ల పాలనపై త్రివుర ప్రజలు కొంత అసంతృప్తితో ఉన్నట్లు గత కొంత కాలంగా మీడియాలో కథనాలు వస్తున్నాయి. అయితే ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్‌పై ఎటువంటి మచ్చలేదు. ఆయనపై ఇసుమంతైనా ఆరోపణలు కనపడవు. సాదాసీదా జీవితం గడిపే మాణిక్ సర్కార్ పాలన సక్రమంగానే ఉందంటూ కమ్యూనిస్టులు వస్తున్న కథనాలను కొట్టి పారేయటానికే పరిమితం కావటంతో పాటు ప్రజలలోని వ్యతిరేకతను సరిగి గుర్తించడంలో విఫలమయ్యారనటానికి ప్రస్తుత ఫలితాలు తార్కాణాలు. ఆవిర్భవించిన నాటి నుంచి కనీసం ఒక్కసీటు కూడా లేని పార్టీగా ఉన్న బిజెపి ఏకంగా 43 స్థానాలను కైవసం చేసుకుని ఏకంగా అధికారంలోకి అడుగుపెడుతోందంటే రాష్ట్రంలో నిరుద్యోగం, పేదరికం, వెనుకబాటుతనానికి పాలకులే కారణమన్న అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. అలాగే రాష్ట్రంలో అమలవుతున్న విద్యుత్తు కోతల కారణంగా పరిశ్రమలు ఏర్పాటుకు పారిశ్రామిక వేత్తలు రావడంలేదన్న కమలనాధుల ప్రచారం, తాము అధికారంలోకి వస్తే పరిశ్రమలను స్థాపించడమే కాకుండా కేంద్రం నుంచి నిధులు కేటాయించి అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు.దీంతో కమలం పార్టీని త్రివుర ప్రజలు నమ్మేసినట్లుంది. దీంతో కమ్యునిస్టులకు పట్టుండే గ్రామీణ ప్రాంతాల్లో సయితం కాషాయ జెండా రెపరెపలాడిందంటే బిజెపిని త్రిపుల ప్రజలు ఎంతలా ఆదరించారో అర్థం చేసుకోవచ్చు.

తెలుగుకు ప్రాధాన్యత ఎక్కడ?

మన తల్లి భాష తెలుగు, అది మన రాష్ట్ర రాజ భాష కూడా. తెలుగు భాషలో మాట్లాడే వారి సంఖ్య ప్రపంచంలో పది కోట్లుగా మూడవ స్థానంలో ఉందని గర్వంగా చెప్పుకుంటాము. కానీ దాని ప్రాధాన్యత మాత్రం చాలా తక్కువ స్థాయిలో ఉంది. కానీ ఇటీవల పరిణామాలు తెలుగు తల్లికి కన్నీటిని మిగుల్చుతున్నాయి. వెదేశాల్లో తెలుగు భాషాభివృద్ధికై పలు సంస్థలు ఎంతో పాటుపడుతున్నాయి. కానీ మన రాష్ట్రంలో పరిస్థితి మరీ దిగజారిపోయింది. అందుకు ఉదాహరణ ప్రభుత్వ సర్వీసు పరీక్షల్లో తెలుగు ప్రశ్నపత్రంలో తప్పులు దొర్లితే ఇంగ్లీష్నే అంతిమంగా పరిగణనలోకి తీసుకుంటామని సర్వీసు కమీషను ప్రకటించడం కొసమెరువు. అభివృద్ధి అంతే ఇంగ్లీష్ ఒక్కటేకాదు. జర్మనీ, ఫ్రాన్స్, చైనా, రష్యాలు వారి మాతృభాషకు ప్రాధాన్యత ఇస్తూనే అభివృద్ధి చెందిన విషయాన్ని ప్రభుత్వాల అధినేతలు ఎందుకు పరిగనలోనికి తీసుకోకుండా ఉన్నారో అర్థం కాని విషయం. అంతేకాక మనదేశంలోనే తమిళనాడు, మహారాష్ట్ర , మధ్యప్రదేశ్, పశ్చిమబెంగాల్ మొదలగు రాష్ట్రాలు వారి వారి మాతృభాషకు అధిక ప్రాధాన్యం ఇస్తున్న విషయమైనా ఇరు రాష్ట్రాల అధినేతలకు గమనించకపోవటం ఆశ్చర్యకరం. మన స్వచ్ఛమైన తెలుగు భాషపై తెలురాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఎందుకంత చిన్న చూపు.

అభివృద్ధి స్థాయికి ఇంకా మన తెలుగు భాషకు ఆ హోదా, అధికారం లేదా? ఏ విషయంలో మన తెలుగు భాష తక్కువైంది? అలాగే ప్రైవేట్ స్కూల్లు పెరిగిపోయి తెలుగు భషకు ప్రాధాన్యత లేకుండా పోతోంది దీనికితోడు పిల్లల్లో కూడా తెలుగులో మాట్లాడానికి, రాయడానికి కూడా చాలా ఇబ్బంది నెలకొన్న పరిస్థితి వచ్చింది. ఈ విషయంలో పాలకులు స్పందించి తగిన నిధులు కేటాయించి మన మాతృభాష తెలుగుకు ప్రాధాన్యం ఇచ్చేలా చర్యలు తీసుకోవాలి. అలాగే మన తెలుగు భాషకు అధికార హోదానూ కలిగే విధంగా అభివృద్ది సాధనకై ప్రయత్నించాలి.

– ఎన్. కలీల్, తాడేపల్లి, పోలకంపాడు, గుంటూరు జిల్లా.

మీ లేఖలు, వ్యాసాలు పంపవలసిన చిరునామా:
Editor, Surya, Surya Soudha, Plot.No.185,
MCH no. 258/1/185, Siddi vinayk nagar,
Opp:Hi-Tech City, Hyd-57
Mail: e d i t p a g



రిలయన్స్ బిగ్ టీవీ ఆఫర్: ఏడాది పాటు అన్ని చానల్స్ ఉచితం

న్యూఢిల్లీ: డీటీహెచ్ సేవల్లోని రిలయన్స్ బిగ్ టీవీ ఎక్కువ మంది కస్టమర్లను ఆకర్షించే లక్ష్యంతో సరికొత్త ఆఫర్ ను ప్రకటించింది. రిలయన్స్ బిగ్ టీవీ కనెక్షన్ కోసం సంస్థకు చెందిన వెబ్ సైట్ ద్వారా రూ.499 చెల్లించి బుక్ చేసుకుంటే ఏడాది పాటు హెచ్ డీ చానల్స్, పెయిడ్ చానల్స్ అన్నీ ఉచితం. అలాగే ఐదేళ్ల పాటు ఎయిర్ టు ఫ్రీ చానల్స్ కూడా ఉచితంగా వీక్షించవచ్చు. ఇందుకోసం ఈ నెల 1న ఉదయం 10 గంటల నుంచి సంస్థ వెబ్ సైట్ లో బుకింగ్ లు మొదలయ్యాయి.

కంపెనీ కొన్ని షరతులు కూడా పెట్టింది. తొలుత రూ.499 చెల్లించి బుక్ చేసుకోవాలి. ఇంటికి టెక్నీషియన్ వచ్చి డిష్, సెట్ టాప్ బాక్స్ సెట్ చేసినప్పుడు మరో రూ.1,500తోపాటు రూ.250 ఇన్ స్టలేషన్ చార్జీలు కూడా చెల్లించాల్సి ఉంటుంది. మొదటి ఏడాది ఇక రీచార్జ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. రెండో ఏడాది నుంచి ప్రతీ నెలా రూ.300 రీచార్జ్ చేసుకోవడం ద్వారా అన్ని సేవల్ని యథావిధిగా పొందొచ్చు. అలా రెండేళ్ల పాటు ప్రతీ నెలా రూ.300 చొప్పున రీచార్జ్ చేసుకుంటే ఆ తర్వాత అంటే కనెక్షన్ తీసుకుని ముచ్చటగా మూడేళ్లు పూర్తయిన తర్వాత సెట్ టాప్ బాక్స్, కనెక్షన్ కోసం మొదట చెల్లించిన రూ.2,000 వెనక్కి వచ్చేస్తాయి. ఆ విలువను యూజర్ బిగ్ టీవీ అకౌంట్ లో జమ చేస్తారు. తిరిగి చానల్స్ రీచార్జ్ కోసం వినియోగించుకోవచ్చు.

నా జాతకాన్ని సీబీఐ నిర్ణయిస్తోంది

- అధికారులే విధి రాతను నిర్ణయించారు
- ఈడీకి పంపిన ఈ-మెయిల్‌లో నీరవ్ మోడీ
- మెరుపు వేగంతో అధికారులు కదులుతున్నారు
- అంతా పక్కా ప్లాన్ ప్రకారం జరుగుతోంది
- భారత సర్కారుపైనా నీరవ్ విమర్శలు
- నీరవ్ మోడీ మామ ఆస్తుల జప్తు
- కేసులో మరో పీఎన్‌బీ అధికారి అరెస్ట్

న్యూఢిల్లీ: పీఎన్‌బీ స్కాంలో కీలక నిందితుడు, డైమండ్ వ్యాపారి నీరవ్‌మోదీ చుట్టు ఉచ్చు బిగుస్తున్న నేపథ్యంలో ఎదురుదాడికి దిగాడు. చట్టంతో నిమిత్తం లేకుండా తన విధిరాతను అధికారులే నిర్ణయించేశారంటూ ఈడీకి పంపిన ఈ మెయిల్‌లో నీరవ్ వాపోయాడు. ఉద్దేశపూర్వకంగా ముందస్తు వ్యూహం ప్రకారమే తనపై దాడి జరుగుతోందని నీరవ్ ఆరోపించాడు. మెరువు వేగంతో కదులుతున్న అధికారులు చర్యలే ఇందుకు నిదర్శనమన్నాడు. తన భవిష్యత్తును ముందుగానే నిర్ణయించినట్లుగా కనిపిస్తోందని మోదీ పేర్కొన్నాడు.

ఒకవైపు తన పాస్‌పోర్టును పాస్‌పోర్టు అధికారులు సస్పెండ్ చేశారు. మరోవైపు తనను విచారణకు హాజరు కావాల్సిందిగా దర్యాప్తు సంస్థలు ఆదేశించాయి. ఇంతలో తన పాస్‌పోర్టు ఎందుకు సస్పెండ్ చేశారో చెప్పమని కోరాను. ఇలా అడిగిన కేవలం కొన్ని నిమిషాల్లోనే.. తన అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకోకుండా, చట్టం గురించి ఏమాత్రం ఆలోచించకుండా చట్టవిరుద్ధంగా తన పాస్‌పోర్టును రద్దు చేశారన్నాడు. అయితే ఇప్పటికీ విదేశాల్లో వ్యాపార లావాదేవీల్లో తనమునకలై ఉన్న తాను సాధ్యమైనంత తొందరగా ఈ స్థితినుంచి బయటపడడానికి ప్రయత్నిస్తున్నానని తన మెయిల్‌లో నీరవ్ మోదీ వివరించాడు. మరోవైపు పీఎంఎల్ఎ ప్రత్యేక కోర్టు నీరవ్‌మోదీ, చోక్సీలకు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఇది ఇలా ఉంటే నీరవ్ మోదీకి అమెరికా కోర్టులో ఊరట లభించింది. ఆయనకు చెందిన ఫైర్‌స్టార్ డైమండ్ సంస్థ అమెరికాలోని కోర్టులో దివాలా పిటిషన్ దాఖలు చేసిన పిటీషన్‌పై సానుకూలంగా స్పందించింది. శుక్రవారం దీన్ని విచారణను కోర్టు రుణదాతలు నీరవ్ దగ్గర నుంచి రుణాలను ఇప్పుడే వసూలు చేయొద్దని.. అతడి మీద ఎటువంటి ఒత్తిడి తీసుకురావద్దని ఆదేశిస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రెండు పేజీల నివేదికను విడుదల చేసింది.

నీరవ్ మోడీ మామ ఆస్తుల జప్తు: కాగా, పంజాబ్ నేషనల్ బ్యాంక్ కుంభకోణంలో ఎన్‌ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ దర్యాప్తు ముమ్మరం చేసింది. ఈ కుంభకోణంలో ప్రముఖ వజ్రాల వ్యాపారి నీరవ్ మోడీతో పాటు ఆయన మామ, గీతాంజలి జెమ్స్ అధినేత మెహుల్ ఛోక్సీ ఆస్తుల్ని అటాచ్ చేసే పనిలో పడింది. కేసు దర్యాప్తులో భాగంగా అధికారులు ఛోక్సీకి సంబంధించి 12 వందల కోట్ల విలువైన 41 ఆస్తులను జప్తు చేశారు. దేశవ్యాప్తంగా పలుచోట్ల ఉన్న ఫ్లాట్లు, ఆఫీస్ స్పేస్‌లతో పాటు భూములను అధికారులు అటాచ్ చేశారు. ముంబైలోని 15 ఫ్లాట్లతో పాటు 17 ఆఫీస్ స్పేస్‌లు ఈడీ స్వాధీనం చేసుకున్న ఆస్తుల జాబితాలో ఉన్నాయి. ముంబైలో జప్తు చేసిన ఫ్లాట్లలో 4 బోరివలీలో, మరో 9 శాంతాక్రూజ్‌లోని ఖేమూ టవర్స్‌లో ఉన్నాయి. వీటితో పాటు కోల్‌కతాలోని ఓ షాపింగ్ మాల్, అలీబాగ్‌లో నాలుగు ఎకరాల ఫామ్‌హౌస్, నాసిక్, నాగ్‌పూర్, పాన్‌వెల్, తమిళనాడులోని విల్లుపురం ప్రాంతంలో దాదావు 231 ఎకరాల భూమి, రంగారెడ్డి జిల్లాలో 5 వందల కోట్ల రూపాయల విలువైన 170 ఎకరాల భూమిని కూడా ఈడీ స్వాధీనం చేసుకుంది. ఈ ఆస్తులన్నింటి విలువ దాదావు 1,217 కోట్లు ఉంటుందని అంచనా వేస్తున్నారు.



ఇదిలావుండగా, పంజాబ్ నేషనల్ బ్యాంకులో దాదావు 13 వేల కోట్ల రూపాయలు అవకతవకలకు పాల్పడిన నీరవ్ మోడీతో పాటు మెహుల్ ఛోక్సీలకు సమన్లు జారీ చేసినా వారు విచారణకు సహకరించేందుకు నిరాకరించారు. ఈ నేపథ్యంలో ఈడీ వారి ఆస్తులు అటాచ్ చేయాలని నిర్ణయించింది. నీరవ్ మోడీ అక్రమాల కేసులో పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పిఎన్‌బి)కి చెందిన మరో అధికారిని గురువారం అరెస్టు చేశారు. ముంబైలోని చాల్ నుంచి లెటర్ ఆఫ్ అండర్‌టేకింగ్స్‌కు చెందిన పత్రాలను దర్యాప్తు అధికారులు స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది. రెండు బిలియన్ అమెరికా డాలర్ల అక్రమాలకు సంబంధించి దర్యాప్తు అధికారులు సోదాలు నిర్వహిస్తున్నారు. బిష్ణుబ్రత మిశ్రా అనే రిటైర్డ్ ఇంటర్నల్ చీఫ్ ఆడిటర్‌ను అరెస్టు చేశారు పిఎన్‌బి హౌస్ బ్రాంచ్‌లో 2011 - 2015కు సంబంధించిన ఆడిట్ వ్యవహారాలను ఆయనే చూశారు. సిబిఐ కస్టడీలో ఉన్నవారినే కాకుండా మరో 13 మందిని కూడా సిబిఐ అధికారులు గురువారంనాడు ప్రశ్నించారు. అరెస్టయినవారితో పాటు ఇతరులను ప్రశ్నించినప్పుడు వెలువడిన సమాచారం మేరకు మరిన్ని సోదాలు నిర్వహించినట్లు తెలుస్తోంది. ముంబైలోని వాడాల చాల్‌లోని ఓ చిన్న గదిలో పత్రాలను దాచి పెట్టారు అది నీరవ్ మోడీకి చెందిందని భావిస్తున్నారు. అయితే, అది అతని కంపెనీ పేరు మీద లేదు. తన వ్యాపార కార్యకలాపాల కారణంగా విచారణకు హాజరు కాలేకపోతున్నట్లు నీరవ్ మోడీ చెప్పారు.

'హెచ్-1బీ' భాగస్వాములకు శుభవార్త

- వర్క్ పర్మిట్లపై నిర్ణయం జూన్‌కి వాయిదా
- హెచ్1-బీ, హెచ్-4 వీసాదారుల భాగస్వాములకు తాత్కాలిక ఊరట
- వాయిదా నిర్ణయంపై భారత వృత్తి నిపుణుల ఆనందం
- అమెరికాలో త్వరలోనే ఆర్థిక సంక్షోభం
- బిల్ గేట్స్ సంచలన వ్యాఖ్యలు
- ఆర్థిక సంక్షోభం మరోసారి తలెత్తే అవకాశముంది
- ఇన్నోవేషన్, క్యాపిటలిజం మెరుగైతే ప్రమాదం నుంచి బయటపడవచ్చు
- 2008 ఆర్థిక సంక్షోభంతో 88 లక్షల ఉద్యోగాలను కోల్పోయిన అమెరికన్లు

వాషింగ్టన్: హెచ్1-బీ వీసాదారుల భాగస్వాములకు మరీ ముఖ్యంగా భారతదేశ నిపుణులకు, వారి కుటుంబాలకు ఈ వార్త తప్పకుండా భారీ ఉపశమనాన్ని కలిగిస్తుంది. ఎందుకంటే, హెచ్1-బీ వీసాదారుల భాగస్వాములకు సంబంధించిన వర్క్ పర్మిట్‌లపై నిర్ణయాన్ని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సారథ్యంలోని అమెరికా సర్కార్ ఓ నాలుగు నెలల పాటు వాయిదా వేసింది. గ్రీన్ కార్డుల కోసం వేచి ఉన్న తమ భాగస్వాముల వల్ల అనుమతి భాగ్యాన్ని పొందే హెచ్1-బీ లేదా హెచ్-4 వీసాదారుల భాగస్వాములు సహా వృత్తి నిపుణులు వర్క్ పర్మిట్లపై అమెరికా ప్రభుత్వం తీసుకునే నిర్ణయం వల్ల ప్రభావితులవుతారు. నిర్ణయం వాయిదా పడటంతో భారత వృత్తి నిపుణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. కాగా, అంతకుముందు అమెరికా హోం శాఖ (డిపార్ట్‌మెంట్ ఆఫ్ హోమ్ ల్యాండ్ సెక్యూరిటీ-డీహెచ్‌ఎస్) ఈ వర్క్ పర్మిట్లపై గతనెల 28 కల్లా ఓ నిర్ణయం తీసుకోవాలని భావించింది. కానీ, సమీక్షలో జాప్యం కారణంగా దీనిపై నిర్ణయాన్ని జూన్ నెలకు వాయిదా వేసింది. ఇది తప్పకుండా మనదేశానికి చెందిన వృత్తి నిపుణులకు తాత్కాలిక ఉపశమనాన్ని కలిగిస్తుందనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. హెచ్1-బీ ప్రోగ్రామ్ అనేది విదేశీ వృత్తి నిపుణులు అమెరికాలో ఉద్యోగం చేసుకోవడానికి అవకాశం కల్పిస్తుంది. ఈ వీసాలను ఉపయోగించుకుంటున్న వారిలో భారతీయులే అధికులు. తర్వాతి స్థానంలో చైనా ఉంది.



కాగా, 2008లో తలెత్తిన ఆర్థిక సంక్షోభం అగ్రరాజ్యం అమెరికాను వణికించిన సంగతి తెలిసిందే. తాజాగా ఆ ప్రమాదం మరోసారి పొంచి ఉందా? అనే ప్రశ్నకు మైక్రోసాఫ్ట్ అధినేత బిల్ గేట్స్ అవుననే సమాధానం ఇచ్చారు. 'ఆస్క్ మీ ఎనీథింగ్' అనే కార్యక్రమంలో పలు ప్రశ్నలకు ఆయన సమాధానాలు ఇచ్చారు. ఈ సందర్భంగా... 2008లో వచ్చిన ఆర్థిక సంక్షోభం సమీప భవిష్యత్తులో మళ్లీ వచ్చే అవకాశం ఉందా? అంటూ ఓ యూజర్ ప్రశ్నించారు.

దీనికి సమాధానంగా... ఔను అని పక్కాగా చెప్పడం కష్టమే అయినప్పటికీ... అలాంటి సంక్షోభం మరోసారి రావడం మాత్రం తథ్యమని బిల్ గేట్స్ సమాధానమిచ్చారు. ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశాలు ఉన్నాయని... అయితే ఇన్నొవేషన్, క్యాపిటలిజం మరింత మెరుగైతే దాన్నుంచి బయటపడవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. 2008లో తలెత్తిన ఆర్థిక సంక్షోభంతో అమెరికా అతలాకుతలం అయింది. దాదావు 88 లక్షల ఉద్యోగాలను అమెరికన్లు కోల్పోయారు. 19 ట్రిలియన్ డాలర్ల (రూ. 19 లక్షల కోట్ల డాలర్లు)కు పైగా ప్రజా సంపద హరించుకుపోయింది. నివాసాలను కోల్పోయిన వారి సంఖ్య గణనీయంగా పెరిగింది.



భారీగా ఫేస్‌బుక్ షేర్ల విక్రయం

స్వయంగా అమ్మేస్తున్న సీఈఓ మార్క్ జుకర్ బర్గ్



న్యూయార్క్: ఫేస్‌బుక్ వ్యవస్థాపకుడు, సీఈవో మార్క్ జుకర్‌బర్గ్ భారీ ఎత్తున షేర్లను విక్రయించారు. ఫేస్‌బుక్‌లోని సుమారు 500 మిలియన్ డాలర్ల విలువైన (రూ. 31,443 కోట్ల) షేర్లను అమ్మేశారు. డిసెంబర్ 2015లో తన భార్య ప్రిన్సిల్లా చాన్ ఏర్పాటు చేసిన ఫౌండేషన్ చాన్ జుకర్‌బర్గ్ ఇనిషియేటివ్(సీజెడ్‌ఐ) కు విరాళాలు అందించే నిమిత్తం జుకర్ బర్గ్ ఈ నిర్ణయం తీసుకున్నారు. రాయిటర్స్ లెక్కల ప్రకారం జుకర్‌బర్గ్ ఫిబ్రవరి చివరి మూడు రోజుల్లో 125.4 మిలియన్ డాలర్ల విలువైన 685,000 షేర్లను విక్రయించారు. దీంతో మొత్తం ఫిబ్రవరిలో 482.2 మిలియన్ డాలర్ల విలువైన 2.7 మిలియన్ షేర్లను ఆయన విక్రయించినట్టుగా గురువారం నాటి సెక్యూరిటీ ఫైలింగ్ ద్వారా తెలుస్తోంది. అయితే ఈ నిధుల ద్వారా రాబోయే సంవత్సరాల్లో ఫౌండేషన్ నిర్వహించే అనేక దాతృత్వ, స్వచ్ఛంద కార్యక్రమాలకు వెచ్చించనున్నామని సీజెడ్‌ఐ ప్రతినిధి చెప్పారు. కాగా రాబోయే 18 నెలలో దాదావు 35 నుంచి 75 మిలియన్ ఫేస్‌బుక్ షేర్లను విక్రయించనున్నట్టు గత సంవత్సరం సెప్టెంబర్‌లోనే జుకర్‌బర్గ్ ప్రకటించిన సంగతి విదితమే. అంతే కాదు... 99 శాతం (44 బిలియన్ డాలర్లు) ఫేస్‌బుక్ షేర్లను కూడా అమ్మేసి ఈ సంస్థ కోసం కేటాయించనున్నట్లు మార్క్ ప్రకటించారు. మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్ వ్యవస్థాపకుడు బిల్ గేట్స్ , అతని భార్య మెలిండా గేట్స్ , బిలియనీర్ వారెన్ బఫెట్ స్థాపించిన బఫెట్ ఫౌండేషన్ లాంటివాటికి సమానమైనది జకర్‌బర్గ్ ఫౌండేషన్ కూడా.

ఇన్ఫోసిస్, ఐటీ సిబ్బంది మాయాజాలం

రంగంలోకి దిగిన సీబీఐ

- తప్పుడు పత్రాలతో రివైజ్డ్ ఐటీ రిటర్నుల దాఖలు
- మూడు అసెస్‌మెంట్ సంవత్సరాల్లో మోసపు దందా
- రూ.5 కోట్ల మేర మోసానికి పాల్పడినట్లు సీబీఐ అభియోగం

న్యూఢిల్లీ: సవరించిన పన్ను రిటర్ను (రివైజ్డ్ ఐటీ రిటర్న్సు)ల మోసానికి సంబంధించి ప్రముఖ ఐటీ కంపెనీ 'ఇన్ఫోసిస్ టెక్నాలజీస్'కి చెందిన కొందరు ఉద్యోగులు, ఆదాయవు పన్ను శాఖ (ఐటీ)కు చెందిన ఆఫీసర్లు, బెంగళూరుకు చెందిన ఓ చార్టెడ్ అకౌంటెండ్ (సీఏ)ల పాత్రను తేల్చేందుకు సీబీఐ రంగంలోకి దిగింది. ప్రముఖ ఐటీ కంపెనీల్లో పనిచేసే ఉద్యోగులకు ప్రయోజనం చేకూర్చే ఈ స్కామ్ గుట్టును ఐటీ శాఖ అధికారులు ఈ జనవరిలో రట్టు చేశారు. నిందితులపై అభియోగాలను నమోదు చేసినట్లు సీబీఐ తెలిపింది. కొందరు ఐటీ అధికారులు, ఇన్ఫోసిస్ ఉద్యోగులు ఓ నకిలీ సీఏతో కుమ్మక్కై తప్పుడు పత్రాలను ఉపయోగించి పలు ప్రైవేటు కంపెనీలకు చెందిన 250 మంది పన్ను చెల్లింపుదారుల పేర్లతో 1,010 సవరించిన పన్ను రిటర్నులను దాఖలు చేసినట్లు గుర్తించామని సీబీఐ పేర్కొంది. ఇదంతా మూడు అసెస్‌మెంట్ సంవత్సరాల్లో చేశారని, చట్టవిరుద్ధంగా దాదావు రూ.5 కోట్ల మేర చెల్లింపులు పొందారని దర్యాప్తు సంస్థ తన ఎఫ్‌ఐఆర్‌లో అభియోగించింది. మోసవు మార్గంలో పొందిన ఈ డబ్బు మొత్తాన్ని నిందితులంతా సమానంగా పంచుకున్నట్లు తెలుస్తోందని తెలిపింది. సీబీఐ తన ఎఫ్‌ఐఆర్‌లో ఎస్ఎస్‌కే అసోసియేట్స్ భాగస్వామి నగేశ్ శాస్త్రిని తొలి ముద్దాయిగా పేర్కొంది.


కస్టడీలో కార్తీ గొంతెమ్మ కోర్కెలు

- స్విగ్గీలో ఫుడ్ ఆర్డర్‌కు వినతి
- కార్తీకి ఇంటి తిండికి నో చెప్పిన న్యాయస్థానం
- ఫుడ్ యాప్‌ల నుంచి తెప్పించుకునేందుకు అభ్యర్థన
- నేనున్నానంటూ కుమారుడికి చిదంబరం ధైర్యం



న్యూఢిల్లీ: ఐఎన్‌ఎక్స్ మీడియా సంస్థ నుంచి లంచం తీసుకున్న కేసులో ప్రస్తుతం సీబీఐ కస్టడీలో ఉన్న కేంద్ర మాజీ ఆర్థికమంత్రి చిదంబరం తనయుడు కార్తీ చిదంబరం గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నట్లు సమాచారం. ఢిల్లీలోని పాటియాలా హౌస్ కోర్టు ఆయన్ను ఐదు రోజుల పాటు కేంద్ర దర్యాప్తు సంస్థ (సీబీఐ) కస్టడీకి అనుమతించిన సంగతి తెలిసిందే. కార్తీని ఆయన లాయరు ప్రతిరోజు ఉదయం గంట, సాయంత్రం మరో గంట కలుసుకునేందుకు కోర్టు పర్మిషన్ ఇచ్చింది. వైద్యుడి సూచనతో మందులు తెప్పించుకోవచ్చని, ఆహారాన్ని మాత్రం ఇంటి నుంచి తెప్పించుకోరాదంటూ కోర్టు తన ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో కార్తీ కస్టడీలో గొంతెమ్మ కోర్కెలు కోరుతున్నట్లు పలు మీడియా నివేదికలు పేర్కొంటున్నాయి. ఇంటి తిండికి అనుమతిని ఇవ్వనందు వల్ల కనీసం స్విగ్గీ లేదా జొమాటో లాంటి ఫుడ్ యాప్‌ల ద్వారా ఆర్డర్ చేసేందుకు తనకు అనుమతిని ఇవ్వాలని ఆయన కోరినట్లు తెలిసింది. కాగా, కార్తీ చిదంబరాన్ని ఒక్క రోజు పాటు సీబీఐ కస్టడీకి అప్పగించిన తర్వాత ఆయన్ని కలుసుకున్న ఆయన తండ్రి చిదంబరం 'దిగులు పడకు...నేనున్నాను' అంటూ ధైర్యం చెప్పడం గమనార్హం. ఈ కేసులో కార్తీ చిదంబరాన్ని నాటకీయ పరిణామాల నడుమ చెన్నై విమానాశ్రయంలో సీబీఐ అధికారులు అదువులోకి తీసుకున్న సంగతి తెలిసిందే.

హైదరాబాద్ క్రియేటర్స్‌పై యూట్యూబ్ దృష్టి




హైదరాబాద్: హైదరాబాద్ నగరానికి చెందిన యూట్యూబ్ కంటెంట్ క్రియేటర్స్ సాధిస్తున్న అద్భుత విజయాలకు యూట్యూబ్ కితాబునిచ్చింది. దేశ, విదేశ వీక్షకుల దృష్టిని ఆకర్షిస్తూ, శరవేగంగా వృద్ధి చెందుతున్న హైదరాబాద్‌కు చెందిన ఆన్‌లైన్ క్రియేటర్స్‌ను యూట్యూబ్ గుర్తించి గౌరవించింది. హైదరాబాద్ నుంచి శరవేగంగా వృద్ధి చెందుతున్న క్రియేటర్‌గా తెలుగువన్‌ను గుర్తించి అభినందించింది. వైవా, మహాతల్లి, కంట్రీగైస్, కిరాక్ హైదరాబాదీస్, షణ్ముఖ్ జశ్వంత్ తదిత తెలుగు లాంగ్వేజ్ కంటెంట్ క్రియేటర్స్‌ను కూడా యూట్యూబ్ వెలుగులోకి తీసుకువచ్చింది. భారత్‌లో యూట్యూబ్ ఎంటర్‌టైన్‌మెంట్ హెడ్ సత్యరాఘవన్ మాట్లాడుతూ ద్వితీయశ్రేణి నగరాల నుంచి మరింతమంది ఆన్‌లైన్‌లోకి వస్తున్న నేపథ్యంలో యూట్యూబ్‌కు మరింత ఆదరణ పెరిగిందని పేర్కొన్నారు.

అత్యంత విశ్వసనీయ బ్రాండ్‌గా కోల్గేట్

హైదరాబాద్: నోటి ఆరోగ్యం సంరక్షణలో ముందంజలో ఉన్న కోల్గేట్ పామోలివ్(ఇండియా) లిమిటెడ్ తాజాగా నీల్సన్ నిర్వహించిన వినియోగదారుల సమీక్ష-2017లో భారతదేశంలో అత్యంత విశ్వసనీయమైన బ్రాండ్‌గా ఎంపికైంది. ఈ విధంగా వరుసగా ఏడవ సంవత్సరం ఈ ఘనతను దక్కించుకుంది. ఈ సందర్భంగా కోల్గేట్ పామోలివ్(ఇండియా) లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ ఇసామ్ బచలాని మాట్లాడుతూ కోల్గేట్‌పై అపరిమితమైన నమ్మకాన్ని ఉంచిన వినియోగదారులకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం. దేశంలో నోటి ఆరోగ్య సంరక్షణపై అవగాహన కల్పించడంలో కోల్గేట్ ముందుంటుందని తెలిపారు.

ఆస్ట్రానమీ ఒలింపియాడ్‌లో శ్రీచైతన్య విజయభేరి




హైదరాబాద్: కేంద్రప్రభుత్వం, హోమీ బాబా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎడ్యుకేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఇండియన్ నేషనల్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్, ఇండియన్ నేషనల్ ఆస్ట్రానమీ ఒలింపియాడ్‌లలో శ్రీచైతన్య స్కూల్ ఘన విజయాన్ని సాధించింది. తెలుగు రాష్ట్రాల నుంచి అత్యధికంగా ఆరుగురు శ్రీచైతన్య విద్యార్థులు ఎంపికయ్యారు. జూనియర్ సైన్స్ ఒలింపియాడ్ లో ఎంపికైన ఏడుగురు విద్యార్థులలో నలుగురు శ్రీచైతన్య విద్యార్థులే కావడం గమనార్హం. అలాగే ఆస్ట్రానమీ ఒలింపియాడ్‌లో ఎంపికైన ఆరుగురు విద్యార్థులలో ఇద్దరు శ్రీచైతన్య విద్యార్థులే ఉన్నారు. శ్రీచైతన్య విద్యార్థులు అంతర్జాతీయ స్థాయిలో 6 గోల్డ్ మెడల్స్, 3 సిల్వర్ మెడల్స్ సాధించారని శ్రీచైతన్య విద్యాసంస్థల అకాడమిక్ డైరెక్టర్ సీమ తెలిపారు.

అందుబాటు ధరల్లోనే స్లిమ్ ల్యాప్‌టాప్‌లు

- రూ. 50 వేలు పెడితే మంచి స్పెసిఫికేషన్లతో అందుబాటులోకి
- తక్కువ బరువున్న ల్యాపీలను కోరుతున్న యువత
- తేలికగా ఉండేవాటికి పెరుగుతున్న డిమాండ్

న్యూఢిల్లీ: ల్యాప్ టాప్ దగ్గరుంటే దాన్ని ఎక్కడికైనా తేలిగ్గా వెంట తీసుకెళ్లొచ్చు. అందుకే విద్యార్థులు, తరచూ ప్రయాణించే వారు ల్యాప్ టాప్ కే ప్రాధాన్యం ఇస్తుంటారు. మరి ల్యాప్ టాప్ లలోనూ స్లిమ్ గా చాలా తక్కువ బరువు ఉండే వాటిని కోరుకునే వారు కూడా ఎక్కువే. అటువంటి వారు ఇక్కడి జాబితాలోని ల్యాప్ టాప్ లను పరిశీలించొచ్చు. ఇవన్నీ కూడా రూ.50,000కుపైన ధర ఉన్నవే.



1. డెల్ న్యూ ఇన్ స్పిరాన్ 15

స్లీక్ బెజెల్స్ తో కూడిన 15.6 అంగుళాల డిస్ ప్లే, రిజల్యూషన్ 1,9201,080 పిక్సల్స్, బ్యాక్ లిట్ కీబోర్డు, 8వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్, 8జీబీ ర్యామ్, నివిడియా జీఫోర్స్ 940 ఎంఎక్స్ జీపీయూ, 4జీబీ డెడికేటెడ్ మెమొరీ, 128 జీబీ 1టీడీతో కూడిన డ్యుయల్ హార్డ్ డిస్క్ ఇందులో ఉన్నాయి.

2. హెచ్ పీ ఎన్వీ

13.3 అంగుళాల డిస్ ప్లే కలిగిన ల్యాప్ టాప్. ఐపీఎస్ స్క్రీన్, 1,920, 1,080 హెచ్ డీ రిజల్యూషన్, క్వాడ్ స్పీకర్, 8వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్, 8జీబీ ర్యామ్, 256జీబీ ఎస్ఎస్ డీ, 6సెల్ బ్యాటరీ, ఫాస్ట్ చార్జింగ్ తదితర ఫీచర్లున్నాయి. దీని బరువు 1.3 కేజీలే.

3. ఆసుస్ యూఎక్స్ 430

ఆసుస్ కు చెందిన ఈ ల్యాప్ చాలా పల్చగా ఉంటుంది. బరువు 1.25 కేజీలే. 14 అంగుళాల నాన్ రిఫ్లెక్టివ్ డిస్ ప్లే, నివిడియా ఎంఎక్స్ 150 జీపీయూ, 8వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ7 ప్రాసెసర్, 16జీబీ ర్యామ్, 512 జీబీ ఎస్ఎస్ డీ ఉన్నాయి. బ్యాటరీ 9 గంటల పాటు పనిచేసే సామర్థ్యం కలిగినది.

4. లెనోవో ఐడియా ప్యాడ్ 320 స్లిమ్


స్లీక్ బెజెల్స్ శ్రేణిలో తక్కువ ధరకు లభించే ల్యాప్ టాప్ మోడల్ ఇది. 14 అంగుళాల డిస్ ప్లే, 1,920, 1,080 హచ్ డీ రిజల్యూషన్ తో ఉండే దీని బరువు 1.9 కిలోలు. 7వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ3 ప్రాసెసర్, 4జీబీ ర్యామ్, 1టీబీ హార్డ్ డిస్క్, 7 గంటల బ్యాకప్ కలిగిన బ్యాటరీ ఉన్నాయి. అల్యూమినియం ఫినిష్ తో 2 వాట్స్ పవర్ కలిగిన రెండు హార్మన్ డాల్బీ స్పీకర్లతో వస్తుంది.


5. హెచ్ పీ పెవిలియన్ 14

ఇది న్యారో బెజిల్ డిస్ ప్లే తో ఉంటుంది. 14 అంగుళాల స్క్రీన్ తో ఉండే ఈ నోట్ బుక్ బరువు 1.62 కిలోలు. స్క్రీన్ రిజల్యూషన్ విషయానికొస్తే 1,920, 1,080 పిక్సల్స్ తో ఉంటుంది. హెచ్ పీ ఆడియో బూస్ట్ డ్యుయల్ స్పీకర్లతో వస్తుంది. 7వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ3 ప్రాసెసర్, 4జీబీ ర్యామ్, 1టీబీ హార్డ్ డిస్క్, 10 గంటల బ్యాకప్ కలిగిన బ్యాటరీ ఉన్నాయి.

6. డెల్ న్యూ ఎక్స్ పీఎస్ 13

13.3 అంగుళాల ఫుల్ హెచ్ డీ ఇన్ఫినిటీ ఎడ్జ్ డిస్ ప్లేతో ఉంటుంది. ఇతర ల్యాప్ టాప్ లు సైడ్ స్లిమ్ బెజెల్స్ తో ఉంటే, ఇది మాత్రం స్లిమ్ సైడ్ తో పాటు స్లిమ్ టాప్ బెజెల్స్ తో వస్తుంది. దీని బరువు కేవలం 1.22 కిలోలే.





8వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ5 ప్రాసెసర్, 8జీబీ ర్యామ్, 256 జీబీ ఎస్ఎస్ డీ ఇందులో ఉన్నాయి.


7. లెనోవో యోగా 920

13.9 అంగుళాల టచ్ స్క్రీన్ తో వస్తుంది. దీని రిజల్యూషన్ ఇతర స్లిమ్ ల్యాప్ టాప్ లతో పోలిస్తే ఎంతో ఎక్కువనే చెప్పాలి. 3,840, 2,160 పిక్సల్స్ తో ఉంటుంది. బరువు 1.3 కిలోలు. యోగా 920 ల్యాప్ టాప్ ను 360 డిగ్రీల కోణంలో ఏ దిశలో అయినా తిప్పుకుని పనిచేసుకోవచ్చు. జేబీఎల్ స్పీకర్లుతో వస్తుంది. 8వ జనరేషన్ ఇంటెల్ కోర్ ఐ7 ప్రాసెసర్, 16జీబీ ర్యామ్, 512 జీబీ ఎస్ ఎస్ డీ ఉన్నాయి.

చంద్రబాబు వైఖరి అర్థం కావడం లేదు : వైసీపీ ఎంపీ మేకపాటి

ప్రకాశం, మేజర్‌న్యూస్ : ఆంధ్రప్రదేశ్‌కు జరిగిన అన్యాయన్ని తెలియజేసేందుకు ఢిల్లీ వెళ్తున్నామని వైసీపీ ఎంపీ మేకపాటి రాజమోహన్‌రెడ్డి అన్నారు. వైసీపీ నేతలు ఈ నెల 5న ఢిల్లీలో ప్రత్యేక హోదా కోసం ధర్నా చేపడుతున్న నేపథ్యంలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల కోసం పార్లమెంట్‌లో పోరాడుతామన్నారు. సీఎం చంద్రబాబు నాయుడి తీరుపై ఎంపీ మేకపాటి నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి చంద్రబాబు చాలా అన్యాయం చేశారని మండిపడ్డారు. చంద్రబాబు వైఖరి తమకు అర్థం కావడం లేదన్నారు. చంద్రబాబు రాష్ట్ర ప్రజలను వంచించారని మండిపడ్డారు. మార్చి 5 నుంచి ఏప్రిల్ వరకు పార్లమెంట్‌లో పోరాడుతామని ఆయన తెలిపారు. కేంద్రంపై అవిశ్వాసం తీర్మానం కూడా పెడతామని స్పష్టం చేశారు. దీనికి ఎవరు సహకరిస్తారో, ఎవరు సహకరించరో చూస్తామని అన్నారు. ఏపీకి జరిగిన అన్యాయంపై పార్లమెంట్లో నిలదీస్తామని చెప్పారు. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు రాజీనామా చేసేంతవరకు అసెంబ్లీ సమావేశాలను బాయ్‌కాట్ చేయనున్నట్టు తెలిపారు. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసిన వ్యక్తి చంద్రబాబు అని ఎంపీ మేకపాటి ధ్వజమెత్తారు.

దళితుల అభివృద్ధికి టీడీపీ కట్టుబడి ఉంది : మంత్రి నారాయణ



నెల్లూరు,సూర్యబ్యూరో: దళితుల అభివృద్ధి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి నారాయణ తెలిపారు. శనివారం నెల్లూరులో రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు దళితవార్డులను ఆయన సందర్శించి అక్కడి ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. అలాగే దళిత తేజం కార్యక్రమంలో భాగంగా పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... దళితుల అభివృాఎద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే దేశంలోనే ఎస్సీ సబ్ ప్లాన్‌కు అత్యధిక నిధులు కేటాయించిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందని మంత్రి అన్నారు.

ఇక దేశం మొత్తం మాదే: అమిత్ షా

- అన్ని చోట్ల బీజేపీ జెండా ఎగురవేస్తాం బీజేపీ జాతీయ అధ్యక్షుడు
- మోడీ విధానాల వల్లే విజయం అంటూ వ్యాఖ్య
- మిగతా రాష్ట్రాలు గెలిస్తే బీజేపీకి స్వర్ణయుగమని వెల్లడి
- త్రిపుర, నాగాలాండ్‌లో బీజేపీ విజయం ఖరారు

న్యూఢిల్లీ : లెఫ్ట్ పార్టీ ఈ దేశానికి రైట్ (సరైనది) కాదని బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్ షా అన్నారు. బీజేపీకి ఇది చాలా సంతోషకరమైన రోజు అని, 21 రాష్ట్రాల్లో తాము అధికారంలోకి వచ్చామని చెప్పారు. ఒడిశా, పశ్చిమ బెంగాల్, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో కూడా అధికారంలోకి వస్తే ఇక బీజేపీకి స్వర్ణ యుగమే అని ఆయన అన్నారు. శనివారం ఉదయం త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ రాష్ట్రాల ఎన్నికల వోట్ల లెక్కింపు ప్రారంభమైంది. త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో బీజేపీ అధికారం దాదాపు ఖరారైన నేపథ్యంలో నేప థ్యంలో అమిత్ షా మీడియాతో మాట్లాడారు. 'ఇది బీజేపీకి చరిత్రాత్మక దినం. ప్రధాని నరేంద్ర మోడీ విధానాలకు అందిన విజయం ఇది. దేశంలోని అన్ని ప్రాంతాల్లో బీజేపీ జెండా ఎగురుతుంది. మూడు రాష్ట్రాల కార్యకర్తలకు హృదయపూర్వక ధన్యవాదాలు. 2013లో త్రిపురలో మాకు 1.3 శాతం వోట్లు మాత్రమే లభించాయి. ఇప్పుడు 43 స్థానాలు గెలుస్తున్నాం. త్రిపురలో పలువురు కార్యకర్తలు ప్రాణత్యాగాలు చేశారు. త్రిపుర వాసులు వామపక్షాల నుంచి విముక్తి కోరుకుంటున్నారు. త్రిపుర, నాగాలాండ్‌లో కాంగ్రెస్ ఖాతా కూడా తెరవలేక పోయింది. మాపై నమ్మకంతో వోట్లు వేసిన త్రిపుర ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. గత ఎన్నికలతో పోల్చితే బీజేపీకి వోటింగ్ శాతం పెరిగింది. ఇక కర్నాటకలో భారీ మెజారిటీ లక్ష్యంగా బరిలోకి దిగుతాం. ఈశాన్య రాష్ట్రాల్లో శాంతి మా లక్ష్యం. దేశంలో 21 రాష్ట్రాల్లో బీజేపీ అధికారంలోకి వచ్చింది. నాగాలాండ్‌లో కూడా అధికారంలోకి వస్తాం. దేశంలోని ఏ ప్రాంతానికి కూడా లెఫ్ట్ (వామపక్షాలు) రైట్ (సరైనది) కాదు. త్రిపుర వోటర్లు మార్పునకు పట్టంకట్టారు. మేఘాలయలో మెజారిటీ రాకున్నా అక్కడి ప్రజలు కూడా మార్పు కోరుకున్నారు. వచ్చే ఎన్నికలకు ఈ ఫలితాలు దిక్సూచి వంటివి. నాలాంటి బీజేపీ కార్యకర్తలకు చాలా సంతోషకరమైన రోజు. దేశంలోని 21 రాష్ట్రాల్లో మేం అధికారంలో ఉన్నాం. ప్రతి రోజు ప్రధాని నరేంద్ర మోడీ,




ఆయన ప్రభుత్వానికి అనుకూలత పెరుగుతోంది. దేశంలో పశ్చిమ దిక్కున చాలా అభివృద్ధి చెందింది కానీ, అలాంటిది తూర్పు దిక్కు లేదని 2014లో ప్రధాని నరేంద్ర మోడీ చెప్పారు. ఆ వెంటనే ఆయన 'యాక్ట్ ఈస్ట్ పాలసీ'ని ప్రారంభించారు. ఆయన విధానాలే ఈ భారీ విజయాన్ని అందించాయని మేం నమ్ముతున్నాము. ఇక ఒడిశా, బెంగాల్, కర్నాటక, కేరళ రాష్ట్రాల్లో కూడా మేం అధికారంలోకి వస్తే బీజేపీకి ఇక స్వర్ణ యుగమే' అని అమిత్ షా అన్నారు.

పోలవరం కేంద్రానికే అప్పగించి ప్రతి పైసా భరించేలా కోరండి

- చంద్రబాబుకు కేవీపీ బహిరంగలేఖ
- ఉన్నత న్యాయస్థానానికి ఇదే తెలియజేయండి

(ఏపీ–పొలిటికల్‌బ్యూరో): పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ప్రతి పైసా కేంద్రమే భరించాలని కోరి మీ పాపాలను కొంతమేరైనా కడిగేసుకోవాలని ఏపీ సీఎం చంద్రబాబు నాయుడిని కాంగ్రెస్ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు కేవీపీ రామచంద్రరావు కోరారు. ఈ మేరకు లిఖితపూర్వక విన్నపం కేంద్రానికి చేయాలని ఆయన చంద్రబాబుకు సూచించారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణ ఖర్చు కేంద్రమే భరించాలని ఉన్నత న్యాయస్థానానికి సైతం తెలియజేసుకొని, చంద్రబాబు కొంతమేరైనా చేసిన పాపాలకు ప్రాయశ్చితం చేసుకోవాలని కోరారు. ఈ మేరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి శనివారంనాడు కాంగ్రెస్ సీనియర్‌నేత, రాజ్యసభసభ్యులు కేవీపీ రామచంద్రరావు ఓ బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖలోని సారాంశం ఇలావుంది. "పోలవరం విషయంలో మీ స్వార్థపూరిత వైఖరి వల్ల ప్రాజెక్టుపై అదనపు వ్యయంపడటంతోపాటు నిర్మాణం కూడా ఆలస్యమై తీవ్రనష్టం జరుగుతుందని పలు లేఖల ద్వారా మీ దృష్టికి తీసుకొచ్చాను. కానీ మీకు ఉన్న అధికారమత్తువల్ల వాటిని పట్టించుకోకుండా మీ భజనపరులతో నాపై విమర్శలదాడి చేయించారు. నేను ఈ ప్రాజెక్టును అడ్డుకొంటున్నట్లు ప్రచారం చేయించారు. వైశ్రాయ్ ఉద్దంతం ఆలోచనలతో టీడీపీని మీ చెప్పుచేతుల్లో తెచ్చుకొన్నట్లుగా ఆదే తరహా ఆలోచనలతో నేడు పోలవరం ప్రాజెక్టును కేంద్రం నుంచి తప్పించి మీ చేతుల్లోకి తీసుకొన్నారు. వైశ్రాయ్ ఉద్దంతం అనంతరం కుట్రలు, కుతంత్రాలు తెలియని ఎన్‌టీఆర్ మీకు ఏమీ చేయలేక జామతా దశమ గ్రహం: అని నిట్టూర్చుతూ మానసికంగా కృంగిపోవడం తప్పా ఏమీ చేయలేక పోయారు. కానీ కుట్రలు కుతాంత్రాలలో మిమ్మల్నీ మించిన నరేంద్రమోడీ పోలవరం ప్రాజెక్టుకు పలు షరతులు పెట్టి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ బాధ్యతల నుంచి తెలివిగా తప్పించుకొన్నారు. పోలవరం విషయంలో కేంద్రం నిర్లక్ష్యాన్ని, కాంట్రాక్టులు దక్కించుకొనే విషయంలో మీ కక్కుర్తిని నేను తొలినుంచి గమనిస్తున్నాను, ప్రాజెక్టు నిర్మాణంలో చోటుచేసుకొన్న లోపాలను పలు లేఖల ద్వారా మీ దృష్టికి తీసుకొచ్చాను. అయితే రాష్ట్రానికి, ప్రజలకు ఏమీ జరిగినా మీకు వ్యక్తిగతంగా వచ్చే నష్టం ఏమీలేదు కాబట్టి, రాష్ట్రాన్ని, ప్రజలను ముంచైనా కాంట్రాక్టర్లకు సంతృప్తిపర్చాలన్న మీ దృష్ట సంకల్పంవల్ల, మీ అనుకూల మీడియా నైపుణ్యం వల్ల వాస్తవలు ప్రజలకు తెలియరాలేదు. విభజన హామీల అమలు విషయంలో దేశవ్యాప్తంగా చర్చ మొదలు కావడం,



కాంట్రాక్టర్ల విషయంలో మీకు కేంద్రానికి మధ్య చోటు చేసుకొన్న విభేదాల కారణంగా మీపై ప్రజలకు అనుమానాలు బలపడటంతో మీరు కేంద్రం నుంచి తెచ్చిన నిధుల వివరాలు, గత మూడేళ్లుగా జరిగిన పరిణామాలు తప్పని పరిస్థితుల్లో మీరు ప్రజల ముందు ఉంచాల్సి వచ్చింది. మరీ ముఖ్యంగా మీ వ్యక్తిగత స్వార్థం వల్ల ఈ ఏడాది పూర్తికావాల్సిన పోలవరం ప్రాజెక్టు ఎప్పుడు పూర్తవుతుందో చెప్పలేని పరిస్థితి నెలకొంది. విభజన చట్టం ప్రకారం, రాజ్యసభలో ప్రధాని ఇచ్చిన హామీ ప్రకారం, కేంద్ర మంత్రి మండలి 2014 మే ఒకటి తీసుకొన్న నిర్మాణం ప్రకారం కాస్ట్ ఎస్క్ లేషన్‌తోపాటు పునరావాస కార్యక్రమాల ఖర్చుతో సహా పోలవరం పూర్తి ఖర్చును కేంద్రమే భరించి నిర్మించి ఇవ్వాల్సి ఉండగా, విభజన హామీలను పణంగా పెట్టి, కుట్రపూరిత పథకం ప్రకారం మీరు కేంద్రానికి సహకరించకుండా పోలవరం నిర్మాణాన్ని "అనేక రహస్య కండిషన్ల"కు ఒప్పుకొంటూ మీరు ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని మీ చేతుల్లోకి తీసుకొన్నారు. కమిషన్ల కోసం ఆశపడి కాంట్రాక్టర్లప పట్టుకోసం ప్రాజెక్టు నిర్మాణ్నా మీ చేతుల్లోకి తీసుకొంటే, మీ అత్యాశ గమనించిన కేంద్రం 2014 ఏప్రిల్ ఒకటి నాటి రేట్ల ప్రకారం ఖర్చు భరిస్తామని చెప్పినా అందుకు మీరు ఒప్పుకొన్నారు. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్‌పార్టీతోపాటు ఇతర ప్రతిపక్షాలు, గత ఎన్నికల్లో మీ విజయానికి దోహదపడ్డ తురుపుముక్క పవన కళ్యాణ్ సైతం పోలవరంపై శ్వేతపత్రంకు డిమాండ్ చేసినా మీరు విడుదల చేయక మెండికేశారు. ప్రాజెక్టులో జరుగుతున్న అవకతవకల వల్ల పోలవరం నిర్మాణ భారం రాష్ట్రంపై పడకూడదన్న ఉద్దేశాన్ని గమనించి ప్రాజెక్టుపై కేంద్రానికి ఉన్న బాధ్యతను గుర్తుచేస్తూ నేను రాష్ట్ర ఉన్నత న్యాయస్థానానికి ఈ అంశాన్ని ఆశ్రయించారు. దీనిపై వాస్తవాలు చెప్పాల్సి వస్తుందన్న భయంతో మీరు ఈ కేసు విషయంలో మూడు నెలలు గడుస్తున్నా ఇంతవరకు కౌంటర్‌ను దాఖలు చేయలేదు, మీ వ్యక్తిగత విషయాలలో తప్పా రాష్ట్రానికి చెందిన ఏ అంశంలో ఎలా వ్యవహరించిన మీరు నోరెత్తరని కేంద్రంలోని మోడీ సర్కార్ ఈ ఏడాది బడ్జెట్‌లో ఏపీకి మెండిచేయ్యి చూపింది. దీనిపై నేను పార్లమెంటు వెల్‌లో నిరసన తెలిపి జాతీయ మీడియా దృష్టిని ఆకర్షించడంతో మీరు మీ ఎంపీలతో నామ మాత్రపు నిరసన చేయించారు. ఇక ఈ బడ్జెట్‌పై అన్ని రాజకీయ పార్టీలు, తటస్థులు ఏపీకి జరిగిన అన్యాయంపై గొంతెత్తి ప్రశ్నించడంతో కేంద్రంనుంచి వచ్చిన నిధుల లెక్క బటయపెట్టాలని మీకు కోరడంతో వివరాలు అన్‌లైన్‌లో పెట్టామని పాట మొదలెట్టారు. ఇక మీకు ప్రభుత్వాని కేంద్రం ఇచ్చిన నిధుల గురించి బీజేపీ నేతలు లెక్కలు చెప్పడం మొదలెట్టడంతో గత్యంతరం లేక మీరు పోలవర వివరాలన్నీ ఆన్‌లైన్‌లో ఎక్కించారు. ఈ ఆన్‌లైన్ వివరాలను చూస్తే పోలవరం ప్రాజెక్టు అవినీతి విషయంలో మేం చేసిన ఆరోపణలు నిజమని, కేవలం కాంట్రక్టులకు అంచనా వ్యయం పెంచడం కోసం మీరు కృషిచేశారన్న మీ అత్యాశ బయటపడింది. కాంట్రాక్టర్లను మెప్పించేలా మీరు ఇష్టమొచ్చినట్లు వ్యవహరించిన విషయం రుజువు అయింది. విభజన హామీలు, సీమంధ్ర ప్రజల పట్ల సానుభూతి కురిపిస్తూ మాకు అధికారం ఇస్తే మీకు న్యాయం చేస్తామన్న మోడీ, మీ వ్యాఖ్యలను నమ్మిన ప్రజలు "గొర్రె కసాయిని నమ్మినట్లుగా" మీమ్మల్నీ నమ్మి ఓటు వేశారు. మీరు నమ్మించి ప్రజల గొంతు కోశారు. ఏ రాష్ట్రానిక ఇవ్వని విధంగా ఏపీకి సహాయం చేశామని మోడీ సర్కార్ చెబుతుంటే మీరు దానికి వంతపడుతూ జబ్బలు చార్చారు. కేంద్రంతో లాలుచి పడ్డి మీ స్వకార్యాలు తీర్చుకొంటూ ఏపీకి ప్రత్యేక హోదా, విశాఖకు రైల్లే జోన్ విషయంలో కేంద్రం స్పందించే ముందే మీరే దానిపై వక్రభాష్యాలు చేశారు. పోలవరంలో మీ లీలలు చూసి, విభజన హామీలపై మీరు నోరెత్తకపోవడంతో కేంద్రంలోని బీజేపీ సర్కార్ సైతం ఏపీని నిర్లక్ష్యంచేసింది. ఇప్పటికైనా వాస్తవాన్ని గ్రహించి, మీ స్వార్థం విడిచిపెట్టి పోలవరం విషయంలో ప్రతి పైసా కేంద్రం భరించాల్సిందేనని మోడీ సర్కార్‌కు కోరి, ఇదే విషయాన్ని రాష్ట్ర ఉన్నత న్యాయస్థానంలో చెప్పి మీ పాపాలను కొంతమేరైనా కడిగేసుకొని ప్రాయశ్చితంచేసుకొంటారని ఆశిస్తున్నాను." అని ఆ లేఖలో కోరారు.

మొదటి పేజీ తరువాయి

హోదా వచ్చి ఉంటే ప్రతి జిల్లా హైదరాబాదే




పోయారని అన్నారు. నీరు లేక కంది పంట వేసుకుంటే మార్కెట్‌లో రూ.5450 మద్దతు ధర ఉంటే కనీసం ఇప్పుడు 4,400లకు కూడా తీసుకొనే నాథుడు లేడని విమర్శించారు. వైఎస్ జగన్ మాట్లాడుతూ "దివంగత నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారి హయాంలో జామాయిల్, సుబాబుల్‌కు రూ.4,400 మద్దతు ధర ఇచ్చేవారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చాక కనీసం జామాయిల్‌కు రూ.1800, సుబాబుల్‌కు రూ.2500 కూడా ఇచ్చే పరిస్థితుల్లో కూడా ప్రభుత్వం లేదు. నాలుగేళ్లలో ఒక్ కపంటకైనా గిట్టుబాటు ధర ఇచ్చారా, రైతులను చూస్తే బాధేస్తోంది. వెలుగొండ ద్వారా ప్రకాశాన్ని సస్యశ్యామలం చేయాలని నాన్నగారు భావించారు. ఇందులో భాగంగానే రెండు సొరంగాల్లో, ఒక దాంట్లో 13 కిలోమీటర్లు, రెండో దాంట్లో 9కిలో మీటర్లు పూర్తి చేశారు. కానీ చంద్రబాబు అధికారంలోకి వచ్చిన నాలుగేళ్లలో నాలుగు కిలోమీటర్లు కూడా పూర్తి చేయలేకపోయారు. దొనకొండలో 50 వేల ఎకరాల్లో రాజధాని పెట్టాలని కేంద్ర కమిటీ సిఫారసు చేస్తే దాన్ని చంద్రబాబు చెట్టబుట్టలో పడేశాడు. జిల్లా ప్రజలను మభ్యపెట్టడానికి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటు చేస్తా అన్నాడు. కానీ ఇప్పటికి ఒక్క పరిశ్రమ కూడా రాలేదు. విశాఖ మీటింగ్‌లో మాత్రం లక్షల కోట్ల పెట్టుబడులు, లక్షల్లో ఉద్యోగాలు అన్నాడు. మోసాలు, అబద్దాలతో చంద్రబాబు పబ్బం గడుపుకుంటున్నాడు. రాష్ట్రానికి ప్రత్యేక హోదా వచ్చి ఉంటే ప్రతి జిల్లా మరో హైదరాబాద్ అయ్యిందేది. చంద్రబాబు ఓటుకు నోటు కేసు కోసం ప్రత్యేక హోదాను నీరుగార్చారు. పోలవరం ప్రాజెక్ట్ కట్టాల్సిన బాద్యత కేంద్రానిది కానీ, కమీషన్ కోసం మేమే కడతామంటూ తెచ్చుకున్నారు. సిమెంట్, ఇసుక, స్టీల్ రేట్లు తగ్గినా ప్రాజెక్టు రేట్లు విపరీతంగా పెంచేశారు. సబ్ కాంట్రాక్టర్లు ఆయన బినామీలే. ఊసరవెల్లిలో ఎన్ని రంగులుంటాయో తెలీదుకాని, చంద్రబాబు మాత్రం రోజుకో రంగు మారుస్తారు. ప్రత్యేక ప్యాకేజీకి అంగీకరించిన ఆయన ప్రత్యేక హోదాకోసం పోరాటం చేస్తారట. కానీ వైసీపీ మాత్రం పట్టు విడవకుండా హోదా కోసం పోరాడతాం. మార్చి ఒకటిన కలెక్టరేట్ల ముందు ధర్నా చేశాం, ప్యాకేజీ వద్దు– ప్రత్యేకహోదా మన హక్కు అని చాటాం. శుక్రవారం విజయవాడ నుంచి వైసీపీ శ్రేణులు ఢిల్లీ బయలు దేరాయి. మార్చి ఐదున ధర్నా చేయబోతున్నాం. చంద్రబాబు పార్ట్నర్ పవన్ కళ్యాణ్ చెప్పినట్లు 21న అవిశ్వాసం పెట్టబోతున్నాం. మీరు చంద్రబాబుతో మాట్లాడి తెలుగుదేశం ఎంపీలను ఒకే తాటిపైకి రమ్మని కోరుతున్నాం. అప్పటికీ కేంద్రం దిగిరాకపోతే ఏప్రిల్ 6న 25మంది ఎంపీలు రాజీనామ చేసి ఇంటికొద్దామని చెపుతున్నాం. పార్లమెంట్ మొదటి రోజు చేయాల్సింది కేంద్రంలో మంత్రులు రాజీనామా చేయాలి. రెండో అస్త్రం అవిశ్వాసానికి మద్దతు ఇవ్వండి. అప్పటికి



దిగిరాకపోతే ఏప్రిల్ 6న 25మంది ఎంపీలు రాజీనామా చేయాలి. అప్పుడే కేంద్రం దిగివస్తుంది. ప్రత్యేక హోదా ఇస్తారు. అధికారంలోకి వచ్చిన వెంటనే బెల్టు షాపులను తీసేస్తాం అన్నారు. ప్రతి గ్రామంలో వాటర్ ప్లాంట్ ఉందో లేదో తెలీదు కానీ మందు షాపు లేని గ్రామం మాత్రం లేదు. ఆర్టీసీ చార్జీలను మూడు సార్లు పెంచారు. కరెంట్ చార్జీలను సైతం అదీ రీతిలో పెంచారు. ప్రజలను మోసం చేస్తూ పెద్ద పెద్ద అబద్దాలు చెబుతాడు. ప్రతి ఇంటికి కేజీ బంగారం, బెంజ్ కారు ఇస్తానంటాడు. ప్రతి చెల్లెమ్మకు ప్రతి ఇంటికి మూడు వేల రూపాయలు అంటూ చెబుతాడు. డబ్బు ఇస్తే తీసుకోండి. అదంతా ప్రజల సొమ్మే' అంటూ ప్రజలనుద్దేశించి మాట్లాడారు. చెడిపోయిన రాజకీయ వ్యవస్థలో మార్పులు కోసం పోరాడుతున్నామని, వాటిని తీసుకురావాంటే ప్రజలందరి సహకారం కావాలన్నారు.

తృతీయ కూటమి



చెబుతోందన్నారు. ఈ విషయంపై కూడా పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని కేసీఆర్ తెలిపారు. రిజర్వేషన్ల గురించి సుప్రీం కోర్టు చెప్పినట్లుగా రాజ్యాంగ సవరణ చేయొచ్చునని అన్నారు. అదేమి పెద్ద కష్టమేమి కాదన్నారు. దేశ వ్యాప్తంగా ఉన్న డిమాండే అదేనని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుకుంటే ఆర్టికల్ 16ను సవరణ చేయొచ్చునని కేసీఆర్ చెప్పారు. బిల్లు కూడా పాస్ అవుతుందన్నారు. కాకపోతే కేంద్రం తన పెత్తనాన్ని వదులుకోవడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. వాళ్ల గుప్పిట్లో పవర్ పెట్టుకోవాలని కూర్చుంటున్నదని ధ్వజమెత్తారు. ఆదిలాబాద్, కరీంనగర్ పర్యటన సందర్భంగా ప్రధాన మంత్రి గారినో లేక మరొకరినో కించపర్చేవిధంగా మాట్లాడినట్లు చెబుతున్నారని, అదిఏమాత్రం కరెక్టు కాదని కేసీఆర్ తెలిపారు. ప్రధానిని ఉద్దేశించి తాను చేసినట్లుగా బీజేపీ నేతలు చెబుతున్న మాటలు శుద్ధ తప్పన్న ఆయన బీజేపీ నేతలు చేస్తున్న ప్రచారాన్ని ఖండిస్తున్నానని చెప్పారు. లేని దాన్ని ఉన్నట్లు చిత్రీకరించడం సరికాదన్నారు. నేను అలా అన్లేదని, టేప్ తెప్పించుకొని మరోమారు చూశానని చెప్పారు. టంగ్ స్లిప్ ఉందా అని చూశానని, నేను ప్రధాన మంత్రి గారికి, మోదీ గారికి అని అన్నానని వివరణ ఇచ్చారు. దానికి గాడికి అన్నానని బీజేపీ నేతలు తప్పుడు ప్రచారాన్ని చేస్తున్నారని మండిపడ్డారు. అది వాళ్ల కర్మ. దానికి నేను ఏం చేయలేనన్నారు. ప్రధాన మంత్రిని వాళ్లే కించపరుచుకుంటామంటే తానేం చేయలేనన్నారు. ఎందుకంటే అక్కడ నేను మాట్లాడిన సందర్భం వింటే అందరికి అర్థమవుతుందన్నారు. అటువంటి మాట అనాల్సిన సందర్భం కూడా లేదన్నారు. ఆ అవసరం కూడా లేదన్న ఆయన, నేను అనలేదని స్పష్టం చేశారు. అయినా కూడా మేము అలాగే అంటాం అంటే ఇక వాళ్ల ఇష్టమన్నారు. ఒకాయనేమో ప్రధాన మంత్రినే విమర్శిస్తరా అని అంటున్నారని, ప్రధాన మంత్రిని విమర్శించొద్దని రాజ్యాంగంలో ఎక్కడన్నా ఉన్నదా అని కేసీఆర్ ప్రశ్నించారు. ఇది ప్రజాస్వామ్యదేశమని, అవసరం అని భావించిన సందర్భంలో దేశంలో ఎవ్వరినైనా సరే విమర్శించొచ్చునన్నారు. కేసీఆర్‌కు జైలుకు పోవాలని ఉందా అని ఓ బీజేపీ ఎమ్మెల్యే అంటున్నారని, ప్రధానిని విమర్శిస్తే జైలుకు పంపిస్తారా? అని కేసీఆర్ ప్రశ్నించారు. దేశంలో మాట్లాడినోళ్లందరిని జైలుకు పంపిస్తారా అని నిలదీశారు. ఇదేం రాజకీయం నాకర్థం కావడం లేదన్న ఆయన, ఎవ్వరినైనా సరే మేం ఏమైనా చేయగలమని అనుకుంటే కష్టమన్నారు. కొన్ని సందర్భాల్లో కొంతమందిని ముట్టుకుంటే భస్మమవుతారని హెచ్చరించారు. మేం కడుపు కట్టుకొని, నోరు కట్టుకొని అద్భుతమైన పరిపాలన కొనసాగిస్తున్నామని చెప్పారు. తెలంగాణలో బ్రహ్మాండంగా పరిపాలన కొనసాగుతుందని, ప్రధాన మంత్రి పదిసార్లు కితాబిచ్చారని గుర్తు చేశారు. దేశంలో కరెంట్ అందరు ప్రైవేట్ వాళ్లకు ఇస్తే , మనం బీహెచ్‌ఈఎల్‌కు ఇచ్చామని ప్రధాని కితాబునిచ్చారని పేర్కొన్నారు. మాకు ఉన్నదేంది... మేము చేసిన కుంభకోణం ఏంటిదన్న కేసీఆర్, . మేం ఏం చేయలేదని స్పష్టం చేశారు. ఎవ్వరు కూడా మమ్మల్ని ఏం చేయలేరని స్పష్టం చేశారు. అంత నిటారుగ ఉన్నామన్న ఆయన, మాకు ఉన్న ఆస్థులు అన్ని బహిరంగ రహస్యమేనని చెప్పారు. మాకు పెద్దగా ఆస్తులేమి లేవన్నారు. మేము మా కుటుంబం కలిసి తీర్మానం కూడా చేసుకున్నామని, ఇంతకంటే మాకు ఆస్థులు అవసరం లేదనుకున్నామని చెప్పారు.

చెన్నై అపోలో ఆసుపత్రిలో చేరిన కేరళ సీఎం పినరయి విజయన్

- ప్రత్యేక వైద్య బృందం పరీక్షలు
- అస్వస్థతపై రాని అధికారిక ప్రకటన



చెన్నై : కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఉన్నట్టుండి చెన్నైలోని అపోలో ఆసుపత్రిలో శనివారం తెల్లవారు జామున చేరారు. ఏమి జరిగిందో అధికారికంగా ప్రకటన లేదు. కానీ చెన్నై అపోలో ఆసుపత్రి వర్గాల సమాచారం మేరకు విజయన్‌ను ప్రత్యేక వైద్యుల బృందం పరీక్షిస్తోంది. ఇందులో ఇన్ఫెక్షన్ వ్యాధి నిపుణులు కూడా ఉన్నారు. దీన్ని బట్టి 72 ఏళ్ల విజయన్ ఏదో ఇన్ఫెక్షన్‌తో బాధపడుతున్నట్టు తెలుస్తోంది. ఇటీవల అల్లరి మూకల చేతిలో హత్యకు గురైన మధు చందకి కుటుంబాన్ని కేరళ సీఎం శుక్రవారం పరామర్శించారు. నింది తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఆయన అస్వస్థతకు గురైనట్టు తెలుస్తోంది.

ఫార్మా పరిశ్రమలు నిర్దేశిత కాలుష్య ప్రమాణాలు పాటించాలి

- కాలుష్యకారక పరిశ్రమలు అవుటర్ ఆవలికి తరలింపు
- ఫార్మాసిటీ ఏర్పాటు
- ఫార్మా అభివృద్ధితోపాటు వాతావరణ కాలుష్యాన్ని ఆపడానికి ప్రాధాన్యత ఇస్తాం
- ఫార్మా పరిశ్రమల ప్రతినిధులతో మంత్రి కెటి రామారావు



హైదరాబాద్, సూర్యప్రధానప్రతినిధి: భారత దేశ ఫార్మ రాజధానిగా హైదరాబాద్ నగరానికి ఉన్న పేరును నిలుపుకునేందుకు అవసరం అయిన అన్ని రకాలైన సహాయ సహాకారాలను అందిస్తామని రాష్ట్ర పరిశ్రమలు, ఐటి, మున్సిపల్‌శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు తెలిపారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ కార్యాలయంలో బల్క్ డ్రగ్ మ్యాన్యూఫాక్చరర్స్ అసోసియేషన్ (బిడియంఏ) ప్రతినిధులతో మంత్రి కెటి రామారావు శనివారం సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించారు. ఈ మేరకు తెలంగాణ ఫార్మసిటీని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ ఫార్మసిటీ ఏర్పాటు ద్వారా ఫార్మ అభివృద్ధితోపాటు కాలుష్య సమస్యను పూర్తిగా అరికట్టేలా అత్యుత్తమ సాంకేతిక పద్దతులను ఉపయోగించుకోనున్నట్లు తెలిపారు. దీంతోపాటు కాలుష్యకారక పరిశ్రమలను అవుటర్ రింగు రోడ్డు అవతలకు తరలించడం, క్లస్టర్ల వారీగా అయా పరిశ్రమల అభివృద్ధికి ప్రయత్నం చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఫార్మ పరిశ్రమకు ఏల్లప్పుడు చేయూత అందిస్తు వస్తుందని మంత్రి తెలిపారు. మరోపైపు ఫార్మ కంపెనీలు నిర్దేశిత కాలుష్య నియంత్రణ ప్రమణాలు పాటించాలని, లేకుంటే కఠిన చర్యలు తీసుకునేందుకు వెనకాడదన్నారు. పటాన్ చెర్వు, బొల్లారం వంటి పారిశ్రామిక కేంద్రాల్లో ఆసుపత్రుల అప్ గ్రేడేషన్ వంటి కార్యక్రమాల్లో పాలుపంచుకునేందుకు పరిశ్రమ వర్గాలు ముందుకు వచ్చాయి. దీంతోపాటు అయా ప్రాంతాల్లోని చెరువులు, జలవనరుల పాలు పంచుకోవా లన్న మంత్రి విజప్తికి సానుకూలంగా స్పందించారు. ఈ సమావేశంలో ఫార్మ ప్రతినిధులు తమ కంపెనీల విస్తరణ ప్రణాళికలను మంత్రికి తెలిపారు. ముఖ్యంగా పరిశ్రమ ఏదుర్కోంటున్న పలు సమస్యలను, సవాళ్లను ప్రభుత్వ సహాకారాన్ని వారు మంత్రికి వివరించారు. దీంతోపాటు తాము అధునాతన సాంకేతిక పరిజానాన్ని ఉపయోగించుకునే దిశగా వెళ్తున్నామని, కాలుష్యాన్ని పూర్తిగా తగ్గించే దిశగా ముందుకు వెళ్తున్నామని బిడియంఏ ప్రతినిధులు తెలిపారు. పరిశ్రమల అభివృాఎద్ధికి కావాల్సిన పలు చర్యలను ప్రభుత్వానికి వారు సూచించారు. జీడిమెట్ల అఫ్లూయంట్ ట్రీట్ మెంట్ ప్లాంట్ను అప్ గ్రేడ్ చేయాలని మంత్రిని కోరారు. హైదరాబాద్ ఫార్మసిటీ ద్వారా ఫార్మ రంగంలో తెలంగాణ స్థానం మరింత సుస్థిరం అవుతుందని ఫార్మ ప్రతినిధులు మంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో తెలంగాణ ప్రభుత్వ ఛీప్ అడ్వయిజర్ రాజీవ్ శర్మ, పిసిబి సభ్య కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి, పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్ రంజన్ ఇతర ముఖ్య అధికారులున్నారు.

పక్కా గృహాలు అక్రెడిటేషన్లు సాధించేవరకు పోరాటం

- 6న ప్రదర్శనలు
- బడ్జెట్ అనంతరం తదుపరి కార్యాచరణ
- దశల వారిగా కొనసాగించాలని ఏపీయూడబ్ల్యూజే పిలుపు

అమరావతి,సూర్యబ్యూరో: రాష్ట్రంలో జర్నలిస్టులకు ముఖ్యమంత్రి ప్రకటించిన మూడు పడకల గృహాల నిర్మాణ పథకం సాధించేవరకు దశల వారిగా కొనసాగించాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు పిలుపు నిచ్చింది. అందులో భాగంగా ఈనెల 6వతేదిన అన్నీ జిల్లా నియోజకవర్గ కేంద్రాలలో ప్రదర్శనలు నిర్వహించి అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఐవి సుబ్బారావు తెలిపారు. గృహా నిర్మాణ పథకానికి సంబందించిన ఇంతవరకు స్పష్టమైన ప్రభుత్వ ఉత్తర్వులు వెల్లడి కాక పోవడంతో జర్నలిస్టుల్లో అయోమయం నెలకొందని తెలిపారు. సీఎం చంద్రబాబు నాయుడు, అలాగే సమాచార శాఖ మంత్రి కాల్వ శ్రీనివాసులు సానుకులంగా స్పందిస్తున్నారే తప్ప ఆచరణలో పలితం కనిపించడం లేదన్నారు. గృహా నిర్మాణానికి అయ్యే వ్యయంలో 70 శాతం సబ్సిడీతో గృహ నిర్మాణ పథకాన్ని ప్రకటిస్తూ అందుకు గాను బడ్జెట్‌లో రూ200 కోట్లు ప్రత్యేక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆమేరకు గతంలో సమాచార శాఖ కమిషన్‌కు వినతి పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. అలాగే కొత్త అక్రెడిటేషన్లు ఏప్రిల్ 1లోపు ఇవ్వాలని సమావేశం కోరింది. అక్రెడిటేషన్ మంజూరుకు జర్నలిస్టులకు విద్యార్హతను విధించే నిబందనలను తొలగించి వెంటనే అక్రెడిటేషన్లు జారీ చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల పిల్లలకు అన్ని రకాల విద్యా సంస్థలలో ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని,సంక్షేమ నిధికి రూ50 కోట్లు కేటాయించాలని వేజ్ బోర్డు నిర్ణయాలకు అనుగుణంగా వేతనాలకు చర్యలు చేపట్టాలని తదితర డిమాండ్ల సాధన కోసం ఉద్యమం చేయాలని నిర్ణయించారు.

మొదటి పేజీ తరువాయి

ఈశాన్యాన కమల వికాసం

మద్దతు ఇచ్చినందున ఈసారి కూడా కాంగ్రెస్, ఎన్‌పీపీ భాగస్వామ్యంలో ప్రభుత్వం ఏర్పాటు చేయవచ్చని రాజకీయ విశ్లేషకులు సూచిస్తున్నారు. నాగాలాండ్ బీజేపీ ఖాతాలో నాగాలాండ్ కూడా బీజేపీ ఖాతాలో దాదాపు పడింది. ఇక్కడ బీజేపీ ఒంటరిగా కాకుండా వివిధ పార్టీలతో కలసి నేషనల్ డెమొక్రటిక్ ప్రొగ్రెసివ్ పార్టీ (ఎన్‌డీపీపీ ప్లస్)గా పోటీ చేసింది. ఈ కూటమి మొత్తం 30 స్థానాలు కైవసం చేసుకుంది. కాంగ్రెస్ పార్టీ గతంలో ఇక్కడ 8 స్థానాలు గెలుచుకోగా ఈసారి మాత్రం ఖాతా కూడా తెరవలేకపోయింది. అయితే, నాగా పీపుల్స్ ఫ్రంట్ (ఎన్‌పీఎఫ్) మాత్రం 28 స్థానాలు గెలుచుకుంది.



మహిళా సాధికారత హెూదాతోనే సాధ్యం : ఎన్ఎఫ్ఐడబ్ల్యూ

విజయవాడ, సూర్య బ్యూరో : అన్ని రంగాల్లో వురుషూలకు ధీటుగా నిలుసున్న మహిళలకు సాధికారత దక్కాలంటే ప్రత్యేక హోదాతోనే సాధ్యపడుతుందని సి.పి.ఐ రాష్ట్ర కార్యవర్గసభ్యులు, నగర కార్యదర్శి దోనేపూడి శంకర్ చెప్పారు. ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య (ఎన్ఎఫ్ఐడబ్ల్యూ), అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) నగర శాఖల ఆధ్వర్యాన శనివారం నగరంలో నరేంద్ర మోడీ, చంద్రబాబు మోసపూరిత వైఖరి పై నిరసన జరిగింది. కార్యక్రమాన్ని ప్రారంభించిన దోనేపూడి శంకర్ మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాల్లో వురోగమిస్తున్నప్పటికీ సమాజంలో వివక్షకు లోనౌతూనే ఉన్నారన్నారు. మహిళలకు సమానత్వం, సాధికారత కావాలంటే రాష్ట్రం అభివృద్ధి చెందాలని, ఇందుకోసం ప్రత్యేకహోదా సాధించుకోవాల్సిన ఆవశ్యకత మహిళాలోకం, ఆంధ్ర రాష్ట్ర ప్రజలపై ఉందన్నారు. ఓటుకు నోటు కేసులో అడ్డంగా దొరికిపోయిన చంద్రబాబు కేసు మాఫీ కోసం కేంద్రంతో రాజీ పడిపోయారని ఆరోపించారు. కేంద్రంలో మంత్రుల కొనసాగుతున్న టిడిపి మంత్రులతో ఇంత వరకు ఎందుకు రాజీనామా చేయించలేకపోయారని, రాష్ట్రంలో ఉన్న 25 మంది ఎం.పి.లు రాష్ట్ర ప్రయోజనాల కోసం ఏం పోరాటాలు చేస్తున్నారని విమర్శించారు. మార్చి 5 నుండి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు పెట్టకపోతే ఎం.పిలను ప్రజలు క్షమించరని హెచ్చరించారు. సిపిఎం సిటీ సెంట్రల్ కార్యదర్శి డి.విష్ణువర్ధన్, మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు వి.జయలక్ష్మి, నగర మహిళా సమాఖ్య ప్రధానకార్యదర్శి పంచదార్ల దుర్గాంబ, ఐద్వా జిల్లా కార్యదర్శి శ్రీదేవి, కార్పొరేటర్ గాదె ఆదిలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా అధికార, ప్రతిపక్ష పార్టీలు బేషజాలకు పోకుండా సమిష్టిగా పోరాడాలని, ఈ పోరాటంలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు, ప్రజాతంత్ర వాదులు, అన్నివర్గాల ప్రజలు ఏకతాటి పైకి రావాలని కోరారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నాయకులు డి.సీతారావమ్మ, దుర్గాసి రమణమ్మ, ఐద్వా నాయకులు కాజా సరోజ, పాలవల్లి, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

భద్రాచలంలో ఎర్ర జెండా ఎగిరేనా?

- కాకా వికలమైన భద్రాచలం నియోజకవర్గం
- మూడు మండలాలు పూర్తిగా భద్రాచలం పాక్షకంగా ఎపిలోకి
- దుమ్ముగూడెంలో సిపిఎంకు పలువురు గుడ్‌బై
- భద్రాచలంలో మంచినీటి కష్టాలు తీర్చక ప్రజల్లో అసంతృప్తి
- టెంపుల్ అభివృద్ధి మ్యాప్‌లకే పరితమా?
- 100 కోట్ల నిధులు ఏమయ్యాయి.
- సిపిఎంకు ప్రజల ఆదరణ ఉంటుందా?



ఖమ్మం-సూర్యప్రతినిధి : భద్రాచలం అసెంబ్లీ సిపియంకు పెట్టని కోట. ఈ నియోజకవర్గంలో జెండా ఎగరవేయాలని తెలుగుదేశంలో ఉండగానే మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్ర ప్రయత్నాలు చేశారు. భద్రాచలం అభివృద్ధికి కృషిచేశారు. ప్రస్తుతం టిఆర్‌యస్‌లో చక్రం తిప్పుతున్న తుమ్మల భద్రాచలంపై పట్టుకు తీవ్రంగానే వ్యూహరచన చేస్తున్నారు. ఈ సారి టిఆర్‌యస్ ఖాతాలోకి భద్రాచలంను తీసుకుని వెళ్ళాలనే పట్టుదల ఎంతవరకు ఫలిస్తుందో మరి. 2009లో కాంగ్రెను నుంచి పోటిచేసిన కుంజా సత్యవతి గెలిచారు. అంతకుముందు వరసగా సిపియంనే గెలుస్తు వస్తుంది. ముర్ల ఎర్రయ్యారెడ్డి కుంజాబొజ్జి లాంటి వారు గతంలో సిపియం నుంచిపోటిచేసి గెలిచారు. ఆది నుంచి సిపియంకు కార్యకర్తల బలం, గిరిజనుల్లో మంచి పట్టు ఉంది. పూర్తి అటవీ ప్రాంతం, గోదావరి వడ్డుతో కూడుకున్న నియోజకవర్గం. ఇక్కడ తునికాకు రేటు పెంపు, రైతు కూలీ పోరాటాలు, పోడుభూములపై హక్కుల కోసం ఉద్యమాలకు సిపియం నాయకత్వం వహించింది. నక్సల్స్‌కు వ్యతిరేకంగా నిలిచిన చరిత్ర సిపియంకు ఉంది. సిపియం కు చెందిన ముఖ్యనేతలు , బండారు చంద్రరావు,బత్తుల బీష్మారావు, వెంకటరెడ్డి, వెంకయ్య లాంటి వారు నక్సలైట్లు దాడిలో మరణించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తరువాత భద్రాచలం నియోజకవర్గంకాకా వికలమైంది. సిపియంకు బలమైన చింతూరు, విఆర్‌పురం, కూనవరం మండలాలు ఆంధ్రప్రదేశ్‌లో కలిశాయి. ఈ మూడు పార్టీకి గుండెకాయలాంటి మండలాలే. ఇక పోతే దుమ్ముగూడెం బలమైందే . అయితే ఇటీవల సిపియం నుంచి టిఆర్‌యస్‌లో కొంతమంది ముఖ్యలు చేరటంతో ఇబ్బందిగా మారింది. ప్రస్తుతం భద్రాచలం మండలం పాక్షికంగాను, దుమ్ముగూడెం, చర్ల, వెంకటాపురం, వాజేడు మండలాలు ఈ నియోజకవర్గంలో ఉన్నాయి. ఖమ్మం జిల్లాలో ఉన్న వెంకటాపురం, వాజేడు మండలాలను జయశంకర్‌భూపలపల్లి జిల్లాలో కలిపారు. భద్రాచలంకు చెందిన ఐదు గ్రామాలు తిరిగి తెలంగాణకు ఇస్తే సరిహద్దుల ఇబ్బందులు లేకుండా ఉంటుంది. దాని కోసం తెలంగాణ ప్రభుత్వం సీరియస్‌గానే ప్రయత్న చేస్తుంది. దానికి కొంత సానుకూలత వ్యక్తం చేసిన ఎపి సర్కార్ ఎందుకో వెనకడుగు వేసింది. సిపియంకు చెందిన సున్న రాజయ్య ఇక్కడ నుంచి ప్రాతినిద్యం వహిస్తున్నారు. వ్యక్తి గతంగా మంచి వాడు సమస్యలపై నిరంతరం పోరాటాలు చేయటంతో ముందుంటాడు. సిపియం ఇక్కడ బలంగా ఉండటం ఒక్కటే ఈయనకు కలిసొచ్చే ఆంశం. అయితే ఎన్నో సంవత్సరాలుగా భద్రాచలం పట్టణ మంచినీటి కష్టాలు తీర్చటంలో ఎమ్మెల్యే శక్తి సరిపోవటంలేదనే అభిప్రాయాలు ఉన్నాయి. రెండవ ఫిల్టర్‌బెడ్ ఏర్పాటు చేసినప్పటికి మంచినీటి కొరత తీరలేదు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడి నాలుగు సంవత్సరాలు అయింది. టెంపుల్ సిటిగా ఉన్న భద్రాచలంను అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు 100 కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఇంతవరకు నిధులు రాలేదు. టెంపుల్ సిటి అభివృద్ధి కాలేదు. ప్రతిసారి దేవాయలం రూపురేఖలు మార్చుతున్నట్లు మ్యాపులు పరిశీలించటం వాటిని పేపర్లలో వేయించుకోవటం తప్ప ముందుకు సాగటంలేదనే విమర్శలు ఉన్నాయి. స్థానిక ఎమ్మెల్యేగా ఉన్న రాజయ్య వీటిపై శ్రద్ధ పెట్టడంలేదనే ఆరోపణలున్నాయి. దీనికి తోడు ఇటీవల కాలంలో కమ్యూనిస్టుల ప్రభావం బాగా తగ్గింది. ఒకప్పటి పోరాటలు కనుమరుగైయ్యాయి. పార్టీ వైపు యువత ఆకర్షిణ తగ్గింది. ప్రపంచ వ్యాపితంగా కమ్యూనిస్టు ఉద్యమంపై జరుగుతున్న దాడుల ప్రభావం మనదేశంలో కూడా కనిపిస్తున్నాయి. కమ్యూనిస్టు ఐక్యత అనేది మాటలకే పరిమితమైంది. ఎమ్మెల్యేగా గెలిచిన సున్న రాజయ్య నిరంతరం నియోజకవర్గంలో పర్యటిస్తు గిరిజనుల పక్షాన పోరాడుతున్నాడు. ఎమ్మెల్యేగా తనకొచ్చే నిధులను ఖర్చుచేయటంతో ఆదర్శంగా ఉన్నారు. తన పక్కన అసెంబ్లీలో కూర్చొనే దేవరకొండకు చెందిన సిపిఐ శాసనసభ్యుదు రవీందర్ అధికార పార్టీ ఆకర్ ష పథకానికి లోనై అందులో చేరినపప్పటికి అసెంబ్లీలో కమ్యూనిస్టు వాణిని వినిపించే ఏకైక సభ్యుడుగా సున్నం రాజయ్య ఉన్నారు. ప్రలోభాలకు లొంగకుండా తాను నమ్ముకున్న ఆశయంకోసం, సిద్దాంతం కోసం నిలబడిన రాజయ్యను అభినందించాల్సిందే. ఇటీవల కొన్ని సంస్థలు నిర్వహించిన సర్వేల్లో ఖమ్మం జిల్లాలో సిపియం ఒక్కసీటు గెలిస్తుందని చెబుతున్నాయి. అయితే అది భద్రాచలం అనే భవన ఉంది. సిపియం తిరిగి గెలిచేందుకు ఇప్పటినుంచే యంత్రాంగాన్ని సన్నద్ధంచేస్తుంది. నియోజకవర్గంలో సిపియంకు బలమైన ప్రాంతాలన్ని ప్రస్తుతం లేకపోవటంతో పాటు టిఆర్‌యస్‌కు కొంత అనుకులంగా ఉందనే అభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి. భద్రాచలం, చర్ల, వెంకటాపురం, వాజేడులలో సిపియం బలం అంతంత మాత్రంగానే ఉంది. ఇక దుమ్ముగూడెం సిపియం కంచుకోట దాన్ని బద్దులు కొట్టేందుకు అధికార టిఆర్‌యస్ తీవ్ర ప్రయత్నాలు చేస్తుంది. కాంగ్రెస్‌కు ఈ నియోజకవర్గంలో ఓటింగ్ ఉన్నప్పటికి అభ్యర్దుల కొరత ఉంది. ఆంధ్ర, చత్తీస్‌ఘడ్ సరిహద్దుల్లో ఈ నియోజకవర్గం ఉంది. దట్టమైన అటవీ ప్రాంతాలు ఇప్పటికి రోడ్డు కూడా సరిగా లేని అనేక గ్రామాలు ఉన్నాయి. కోయ, కొండరెడ్లు, గుత్తికోయలు అధికంగా ఉన్నారు. మావోయిస్టుల సమస్యతో చత్తీస్‌ఘడ్ నుంచి వలస వచ్చి గుంపులుగా నివాసాలు ఏర్పాటు చేసుకుని ఉన్న గిరిజనులు కూడా ఉన్నారు. ఈ సారి సిపియం రాష్ట్రంలో బహుజన లెఫ్ట్‌ఫ్రంట్ ఏర్పాటు చేసింది. బడుగులకు రాజ్యాధికారం దక్కాలనే లక్ష్యంతో ఏర్పాటైన ఈ ఫ్రంట్‌లో 28 పార్టీలు ఉన్నాయి. భద్రాచలం ప్రాంతంలో వాటి ప్రభావం పెద్దగా లేదు. ఎన్నికల నాటికి ఎవరు ఎవరితో జతకడతారనే దాన్ని బట్టి అభ్యర్దుల నిర్ణయం జరుగుతుంది. ఈ సారి టిడిపి కాంగ్రెస్‌తో జత కట్టే ఆవకాశం ఉందనే సంకేతాలు అందినట్లు తెలుస్తుంది.అయితే తెలుగు దేశం నుంచి ఫణీశ్వరమ్మ అభ్యర్థిగా ఉండే ఆవకాశాలు ఉన్నాయి. ఇక టిఆర్‌యస్ నుంచి ముగ్గురు, నలుగురు టిక్కెట్ కోసం ప్రయత్నాలు చేస్తున్నా నూనె రామకృష్ణ, మరొకరు ఉన్నారు. బలమైన అభ్యర్థిగా డాక్టర్ తెల్లం వెంకట్రావు ఉన్నారనే ప్రచారం జరుగుతుంది.

రైతు సంక్షేమమే ప్రథమ కర్తవ్యం

- విత్తన ఉత్పత్తిలో జగిత్యాల జిల్లా దేశానికే ఆదర్శం కావాలి
- మహిళల కోసం ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెడుతున్నాం
- రాష్ట్ర వ్యవ సాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి



(కరీంనగర్-సూర్యప్రతినిధి): రైతు సంక్షేమమే ప్రథమ కర్తవ్యంగా ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఆహర్నిశలు రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శనివారం జగిత్యాల రూరల్ మండలంలో లక్ష్మీపూర్ గ్రామంలోఓ రూ.7కోట్లతో నిర్మించనున్న విత్తన శుద్ధి కర్మాగారం, 5వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం గల విత్తన నిల్వ గో డౌన్ పనులకు మంత్రి నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవితతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు చరిత్రలో మొదటి సారిగా మంజీర నది నీటిని సింగూరు ప్రాజెక్టు నుండి నిజాంసాగర్ ద్వారా శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు తరలించి ఈ యాసంగిలో లక్షల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామన్నారు. గోదావరి దాని ఉప నదులపై మహారాష్ట్ర, కర్నాటకల్లో 400కు పైగా ప్రాజెక్టులు, చెక్‌డ్యాంలు నిర్మించారని ఆయన అన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు శాశ్వత పరిష్కారం కోసం కాళేశ్వరం నీటిని రివర్స్‌పంపింగ్ ద్వారా పునర్‌జీవం చేస్తారన్నారు. విత్తన శుద్ధి కర్మాగారం కోసం రూ.4కోట్లు విడుదల చేసినట్లు పనుల కనుగుణంగా మిగతా మొత్తాన్ని విడుదలచేస్తామని అన్నారు. ఈ నెలలోనే రైతులకు పట్టాదారుపాసు పుస్తకాలను పంపిణి చేసి వచ్చే నెల నుండి ఎకరాకు ఒక సీజన్‌కు రూ.4వేల చొప్పున రెండు సీజన్‌లకు రూ.8వేలు అందచేస్తామన్నారు. రైతులకు అవసరమైన సాగునీరు, 24గంటల కరెంటు , సాగు పెట్టుబడి అందిస్తున్నామన్నారు. మహిళల సంక్షేమం కోసం అనేక పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఈ ప్రభుత్వానిదే అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాధిముబారక్‌ల ద్వారా పేదింటి ఆడ బిడ్డలకు ఆర్థిక సహాయం, కేసిఆర్ కిట్,ఆసారా పెన్షన్ ద్వారా పేద వారిని ఆదుకుంటున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న నిజామాబాద్ ఎంపి కల్వకుంట్ల కవిత మాట్లాడుతు విత్తన ఉత్పత్తిలో జగిత్యాల జిల్లా దేశానికే ఆదర్శం కావాలన్నారు. లక్ష్మిపురం రైతుల మొత్తం వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చే విషయంలో అందరి కంటే ముందున్నా రన్నారు. మే నెల నుండి రూ. 8వేల చొప్పున రైతులకు ప్రభుత్వం వ్యవసాయ పెట్టుబడి సమకుర్చుతున్నదని, దీనికోసం రూ12వేల కోట్లకు పైగా ప్రభుత్వం ఖర్చు చేయనున్నారని తెలిపారు. లక్ష్మీపూర్ విత్తన శుద్ధి కర్మాగారం నిర్మాణం పూర్తి అయితే రైతులకు విత్తనాలు ఇచ్చి, మళ్లీ రైతుల నుండి మార్కెట్ ధర కన్నా 20శాతం ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తామన్నారు. లక్ష్మీపూర్ రైతులు లక్ష్మీపూర్ బ్రాండ్ పేరిట బియ్యాన్ని అమ్ముతుండడం సంతోషకరమన్నారు. లక్ష్మీపూర్ గ్రామానికి 200డబుల్ బెడం రూం ఇండ్లు మంజురు చేయానున్నట్లు ఎంపి తెలిపారు. ఇండ్లతో పాటు కుటుంబం కోస మహిళలు ధరఖాస్తులు ఇచ్చారని త్వరలోనే లక్ష్మీపురం గ్రామంలో 868 మందికి పెన్షన్లు ఇస్తున్నారని మిషన్ భగీరథ క్రింద మంజురు చేసారని, మిషన్ కాకతీయతో భాగంగా గ్రామంలో 4 చెరువులకు రూ.90.70లక్షలతో మరమ్మత్తులు పునరుద్దరణ పనులు చేశారని తెలిపారు. గ్రామంలోని 464 మంది రైతులకు రూ.2 కకోట్లకు పైగా రుణమాఫి జరిగిందన్నారు. గొల్లకుర్మలకు రూ.50.70లక్షలు వెచ్చించి గొర్రెలను పంపిణి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే టి. జీవన్‌రెడ్డి, రాష్ట్ర విత్తన కార్పోరేషన్ చైర్మేన్ కొండ బాల కోటేశ్వర్‌రావు, మార్క్‌ఫేడ్ చైర్మేన్ లోక బాపురెడ్డి, జడ్పి చైర్‌పర్సన్ తుల ఉమ, వ్యవసాయశాఖ కమిషనర్ యం. .జగన్మాణ్, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గోన్నారు.

ఉత్పత్తి వ్యయాన్ని తగ్గించి తక్కువ ధరకు విద్యుత్ సరఫరా చేయాలి

- ఎన్టీపీసీ విద్యుత్‌కు డిమాండ్ తగ్గడం అంటూ ఉండదు
- తెలంగాణ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేయండి
- ఎన్టీపీసీ ఉన్నతాధికారులను ఆదేశించిన సిఎండి గురుదీప్‌సింగ్



గోదావరిఖని, మేజర్‌న్యూస్: ఉత్పత్తి వ్యవయాన్ని తగ్గించి వినియోగదారుడికి తక్కువ ధరకు విద్యుత్‌ను అందించేందుకు ఉద్యోగాలు ప్రత్యేక చొరవ చూపాలని ఎన్టీపీసీ సిఅండ్ఎండి గురుదీప్‌సింగ్ సూచించారు. ఈ మేరకు రెండు రోజుల పర్యటన కోసం ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా రామగుండం ఎన్టీపీసీ సందర్శనకు వచ్చిన ఆయన శనివారం ముందుగా ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టును సందర్శించి, నిర్మాణ పనుల పురోగతి పై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్టీపీసీ ఉన్నతాధికారులతో సమావేశమైన మాట్లాడుతూ విద్యుత్ ఉత్పత్తి వ్యయం తగ్గించుకునేందుకు అవసరమైన మార్గాలను అన్వేషించాలని, ఉద్యోగులు ఇంకా వారి పనికి మెరుగు పెట్టాలని అన్నారు. ఎన్టీపీసీ విద్యుత్‌కు డిమాండ్ తగ్గిందంటూ జరుగుతున్న ప్రచారం పూర్తిగా అవాస్తవమని, సోలార్ విద్యుత్ ద్వారా కేవలం 12 గంటలు మాత్రమే ఉత్పత్తి జరుగుతుందని, ఎన్టీపీసీ విద్యుత్ కు ఎటువంటి ఇబ్బందులు ఉండవని తేల్చి చెప్పారు. అదే విధంగా భవిష్యత్తులో పూర్తిగా విద్యుత్‌తో నడిచే వాహనాలు రాబోతున్న దృష్ట్య పవర్ చార్జింగ్ వ్యాపారంలోకి ఎన్టీపీసీ అడుగుపెట్టబోతుందని అన్నారు. అదే విధంగా ఎన్టీపీసీ తెలంగాణ ప్రాజెక్టును నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ఉత్పత్తి దశలోకి తీసుకరావాలని అధికారులు ఆదేశించారు. అనంతరం వివిధ యూనియన్‌లు, అసోసియేషన్‌ల ప్రతినిధులతో సిఅండ్ఎండి సమావేశమైన ఇంకా సంస్థ తీసుకోవాల్సిన చర్యల పై చర్చించారు. ఈ సందర్భంగా ఇక్కడి గుర్తింపు సంఘమైన ఎన్టీపీసీ డెమోక్రటిక్ ఎంప్లాయిస్ యూనియన్(హెచ్ఎంఎస్) ప్రధాన కార్యదర్శి సిహెచ్.ఉపేందర్ సిఅండ్ఎండికి ఎనిమిది డిమాండ్‌లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమాల్లో ఎన్టీపీసీ రీజినల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కెఆర్‌సి.మూర్తి, రామగుండం ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డికె.దూబే, తెలంగాణ ప్రాజెక్టు జిఎం ఎంఎన్.ప్రసాద్ తదితురులతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

ఏపీలో రీజనల్ ఇన్నొవేటివ్ సెంటర్ ఏర్పాటుకు కృషి

వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



అమరావతి, సూర్య బ్యూరో : ఫిలిప్ఫిన్స్ కేంద్రంగా పనిచేసే అంతర్జాతీయ వరి పరిశోధన సంస్థ (ఇర్రి) డైరెక్టర్ జనరల్ మాథ్యూ మొరెల్ నేతృత్వంలోని శాస్త్రవేత్తల బృందం శనివారం నెల్లూరు జిల్లాలో పర్యటించింది. ఇటీవల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బందం ఫిలిప్ఫిన్స్, వియత్నాం, థాయిలాండ్ల దేశాల్లో పర్యటించిన సంగతి తెలిసిందే. ఏపీలో రీజనల్ ఇన్నొవేటివ్ సెంటర్ (వినూత్న ఆవిష్కరణ కేంద్రం) ఏర్పాటు చేసేందుకు ఆ పర్యటనలో ఇర్రితో ఒప్పందం చేసుకున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఈ బందం అమరావతిలో సీఎం నారా చంద్రబాబు నాయుడుతో సమావేశమైంది. ప్రస్తుతం ఇలాంటి కేంద్రం ఉత్తర భారతదేశంలోని వారణాసిలో ఉంది. దేశంలోనే రెండోదైన ఇన్నొవేటివ్‌సెంటర్‌ను ఇరీ భాగస్వామ్యంతో నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేసేందుకు ఉన్న అనుకూలమైన పరిస్థితులను అధ్యయనం చేసేందుకు ఇర్రి శాస్త్రవేత్తల బందం పర్యటించింది.

జిల్లా అధికారులతో సమావేశం : మాథ్యూ మొరెల్ నేతృత్వంలోని బ ంధం శనివారం ఉదయం నెల్లూరులో జిల్లా అధికారులతో సమావేశమైంది. ఏపీఐఐసీ చైర్మన్ పి.కష్ణయ్య, కలెక్టర్ రేవు ముత్యాలరాజు, ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్స లర్ వల్లభనేని దామోదర్ నాయుడు, ఆర్డీట పి.హరిత, ఏపీఐఐసీ జెడ్జిఎం కె.వెంకటేశ్వరరావు, డీడీఏ శివనారాయణ తదితరులు ఈ సమావేశానికి హాజరయ్యారు. ఇర్రి కార్యకలాపాలను శాస్త్రవేత్తలు వివరించగా వరి సాగుతో పాటు నూతన ఆవిష్కరణలకు నెల్లూరులో ఉన్న విశిష్టతలను, వరితో నెల్లూరుకు ఉన్న అనుబంధాన్ని కష్ణయ్య, ముత్యాలరాజు వివరించారు.

బృందం భూముల పరిశీలన : రీజనల్ ఇన్నవేటివ్ సెంటర్ ఏర్పాటుకు అనుకూలమైన భూములను శాస్త్రవేత్తల బృందం పరిశీలించింది. మొదట కోవూరు మండలం పోతిరెడ్డి పాళెంలోని భూములను పరిశీలించారు. ఇక్కడ ఉన్న అనుకూలతలపై అధికా రులతో చర్చించారు. దగ్గరలో జాతీయ రహదారి ఉండటంతో పాటు నెల్లూరు కు అనుకునివున్న ప్రదేశమని, పక్కనే పెన్నానది కూడా ఉందని అధికారులు వివరించారు. అనంతరం శాస్త్రవేత్తల బృందం ముత్తుకూరు మండలం నారికేళపల్లి పంచాయతీ పరిధిలోని భూములను పరిశీలించింది. మొదట అక్కడ రైతులు సాగుచేసిన వేరుశనగ పంటను పరిశీలించి దిగుబడులపై చర్చించారు.

ఏఆర్ఎస్‌లో శాస్త్రవేత్తల బృందం : భూముల పరిశీలన అనంతరం శాస్త్రవేత్తల బందం నెల్లూరులోని వ్యవసాయ పరిశోధన క్షేత్రం (ఏఆర్ఎస్)ను సందర్శించింది. రైస్ మ్యూజియంను సందర్శించడంతో పాటు ఏఆర్ఎస్‌లో జరుగుతున్న అన్ని కార్యకలాపాలను స్థానిక శాస్త్రవేత్తల నుంచి తెలుసుకున్నారు. నూతన వంగడాల ఆవిష్కరణల ప్రదర్శన క్షేత్రాలను పరిశీలించారు. నెల్లూరు శాస్త్రవేత్తలు సష్టిస్తున్న వంగడాల విశిష్టతను తెలుసుకున్నారు. అనంతరం ఇర్రి శాస్త్రవేత్తలను ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ వల్లభనేని దామోదర్ నాయుడు ఘనంగా సత్కరించారు.

రీజనల్ ఇన్నోవేటివ్ సెంటర్ ప్రయోజనాలు : ప్రస్తుతం సందరీకరణ ద్వారా కొత్త వంగడాలు సష్టిస్తున్నారు. వాటిలో కొన్ని సత్ఫలితాలను ఇస్తున్నాయి. మరికొన్ని విఫలమవుతుండటంతో రైతులు నష్టపోతున్నారు. రీజనల్ ఇన్నోవేటివ్‌సెంటర్ ద్వారా మాత్రం దీర్ఘకాలం మనుగడలో ఉండే వరి వంగడాలను సష్టిస్తారు. వాతావారణంలో చోటు చేసు కునే అనూహ్య మార్పులను తట్టుకోవడంతో పాటు స్థిరమైన దిగుబడులు దీర్ఘకాలంపాటు లభించే వంగడాలను సష్టించడం ఇందులోని ప్రత్యేకత. పోషక విలువలు కలిగిన ధాన్యాన్ని ఉత్పత్తి చేయడంతో పాటు దిగుబడి కూడా 25 శాతానికిపైగా అధికం చేయడం ఇందులోని మరో ముఖ్యమైన విశేషం. అంతేకాక వరి ఆధారిత ఉత్పత్తులకు మార్కెటింగ్ అవకాశాలు అభివద్ధి చేయడం కూడా ఇన్నోవేటివ్ సెంటర్ లోని కార్యకలాపాల్లో ఓ భాగం. ఇలాంటి ఎన్నో విశిష్టతలు ఉన్న కేంద్రాన్ని వరిసాగుకు పుట్టిల్లు అయిన నెల్లూరులో ఏర్పాటు చేసేందుకు మన మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి కషి చేస్తున్నారు. శాస్త్రవేత్తల బృందంలో అంతర్జాతీయ వరిపరిశోధన సంస్థ డైరెక్టర్ జనరల్ డాక్టర్ మాథ్యూ మొరెల్, శాస్త్రవేత్తలు డాక్టర్ నఫీస్ మెహ్, డాక్టర్ అరవింద్ కుమార్, డాక్టర్ అల్దాస్ జానయ్య, డాక్టర్ వికాస్ కుమార్ సింగ్, రూబినా నిషాత్, ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ఉపకులపతి దామో దర్ నాయుడు, పరిశోధన సంచాలకులు ఎన్.వీ నాయుదు ఉన్నారు. ఆర్డీఓ హరిత ఏడీఆర్ రాజశేఖర్, ఆయా మండలాల తహసీల్దార్లు పాల్గొన్నారు. శాస్త్రవేత్తల బందం పర్యటన ఏర్పాట్లను వ్యవసాయ శాఖ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఓఎస్డీ సజ్జా ప్రసాద్ రావు పర్యవేక్షించారు.

మహిళలు ఆత్మస్థైర్యంతో ముందుకు వెళ్లాలి: సంయుక్త కలెక్టర్ సంజీవరెడ్డి



సూర్యాపేటప్రతినిధి,మేజర్ న్యూస్: మహిళలు ఆర్ధికంగా బలోపేతం చేయడంలో ప్రతి ఒక్కరు చే యూత అందించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ డి. సంజీవరెడ్డి అన్నారు. శనివారం ముద్ర రుణాల కొరకు అనర్హుల నుండి డబ్బులు వసూలు చేయడంపై నిర్వా హకులపై వచ్చిన కథనాలను జిల్లా సంయు క్త కలెక్టర్ డి. సంజీవరెడ్డి స్పందించి బ్యూటీ పార్లర్ నిర్వాహకులను కలెక్టరేట్ కార్యాలయం తన ఛాంబర్ నందు విచారణ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన నిర్వహకులపై వచ్చిన అవాస్తవాలను ఖండించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవాలను నిర్ధారించుకొని ప్రజలలోకి తీసుకరావాలని అన్నారు. స్వయం ఉపాధి కొరకై మహిళలకు ఆర్థికంగా బలోపేతం చేసేందుకు అర్హులైన మహిళలకు ముద్ర రుణాలను అందజేయడం జరుగుతుందని తెలిపారు. ప్రపంచ మహిళ దినోత్సవం రోజున అందదివ్వడానికి ప్రణాళికలు స్థిం చేసుకున్నారని బ్యూటీ పార్లర్ నిర్వాహకులు మహిళల నుండి డబ్బులు వసూలు చేయడం పూర్తి అవాస్తవం అని పేర్కొన్నారు. మార్చి 8న మహిళా దినోత్సవం రోజున అర్హులైన మహిళలకు ముద్ర రుణాలను అందించే కార్యాక్రమంలో పాల్గొంటానని తెలిపారు. ఈకార్యక్రమంలో మన్నెం పద్మావతి, వాసా ఉమారాణి, గూడూరు రోజా, రాధాకృష్ణ, రేవతి, విద్యా, కరుణ, చంద్ర, పురుషోత్తం, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతంలో బంద్‌కు పిలుపు




విజయవాడ, సూర్య బ్యూరో : మార్చి 4న రాష్ట్ర ఏజెన్సీ ప్రాంతంలో బంద్‌కు పిలువునిచ్చిన ఎపి గిరిజన జెఎసి మాన్యం రాష్ట్రంలో వున్నటువంటి గిరిజనులు అందరూ కూడా సంపూర్ణ మద్దతు వులికి బంద్‌ను విజయవంతం చేయమని గిరిజన సంఘాల జెఎసి రాష్ట్ర అధ్యక్షులు పాలకీర్తి రవి పిలువునిచ్చారు. బోయలను మత్స్యకారులను, ఎస్టీ జాబితాతో చేర్చే విధానాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తిరస్కరించాలి, గిరిజన విశ్వ విద్యాలయం పనులను వెంటనే ప్రారంభించాలన్నారు. పోలవరం నిర్వాసితులకు వునరావాసం పూర్తి అయ్యే వరకు వెంటనే పనులను నిలిపి వేయాలి, రాష్ట్రానికి ప్రత్యేక హోదా కల్పించాలన్నారు. విశాఖ రైల్వేజోన్‌ను ఏర్పాటుచేయాలి, ఉత్తరాంధ్ర, రాయలసీమ, కోస్తా ఆంధ్రాలో నివసిస్తున్న గిరిజనలను ప్రత్యేక ప్యాకేజీ రూపంలో మార్చి 8 నుండి మార్చి 28 వరకు జరుగు రాష్ట్ర బడ్జెట్ సమావేశంలో ఐదు వేల కోట్ల బడ్జెట్ కేటాయించి గిరిజనుల అభివృద్ధికి తోడ్పడాలని తదితర తమ డిమాండ్‌ను తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన నాయకులు ఇట్లా బాబూరావు, తిమ్మసత్తి నాగేశ్వరరావు, కావేటి లక్ష్మన్న, మేడా కృష్ణ, ఎం.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ

తిరుమలగిరి, మేజర్‌న్యూస్: మహాత్మ గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథ కంలో భాగంగా మండలంలో 01-01- 17 నుండి 31-12-17 వరకు జరిగిన ప నులపై ఈనెల 5న సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో 10విడత సామా జిక తనిఖీ ఉంటుందని ఎంపిడిఓ ఉమేష్ చారి శనివారం ఒక ప్రకటనలో తెలి పారు. ఈకార్యక్రమానికి ప్రజాప్రతి నిధు లు, అధికారులు, టీఏలు, ఎఫ్ఏలు, మేట్లు సకాలంలో హాజరుకావాలని కోరారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసిడిఎస్ అధికారులు



తిరుమలగిరి, మేజర్‌న్యూస్: మండలం లోని తాటిపాముల గ్రామంలో ఈనెల 5న జరుగుబోయే బాల్య వివాహాన్ని ఐసిడిఎస్ అధికారులు పోలీసుల సహకారంతో నిలుపుదాల చేశారు. ఈసందర్భంగా డిసిపిఓ నాగులమీరా మాట్లాడుతూ తాటి పాముల గ్రామంలో ఇట్టబోయిన లింగ య్య-పద్మల కుమార్తె ప్రత్యూష(13)ను జనగామ జిల్లా కొడకండ్ల మండలం పాకాల గ్రామానికి చెందిన ముక్కాంల మల్లేష్‌తో 5న జరిగే విహహాన్ని నిలుపుదల చేసి తల్లిదండ్రులకు బాల్యవివహాలు చేయకూడ దని తెలిపారు. బాల్యవివాహాలు చేస్తే చట్టపరంగా శిక్షపడుతుందన్నారు. ఈకార్య క్రమంలో సిడిపిఓ వెంకటరమణ, హెడ్‌కానిస్టేబుల్ రవీందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ అనుపమ, విఆర్ఓ శ్రీనివాస్, సునీత, పుష్పలత, భూషనమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఏపి ప్రత్యేక హోదా ఉద్యమానికి దక్షిణాది తారలు మద్దతు ప్రకటించాలి



విజయవాడ, సూర్య బ్యూరో : ఆంధ్ర ప్రత్యేక హోదా ఉద్యమానికి దక్షిణాది తారాలందరు మద్దతు ప్రకటించాలని తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు, తెలుగుభాష పరిరక్షణ వేదిక, కన్వీనర్ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శనం చేసుకున్నారు. స్వామికి తాను కేంద్ర ప్రభుత్వం దక్షిణాదిపై చూపుతున్న వివక్షకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఉద్యమంలో భాగంగా త్వరలో దక్షిణాది తారలతో విశాఖ సాగరతీరంలో పత్యేక హోదా ఉద్యమ కెరటం పేరుతో త్వరలో తలపెట్టనున్న కార్యక్రమం విజయవంతం అవ్వాలని కోరుతూ స్వామిని మొక్కుకోవటానికి దర్శించుకోవటం జరిగిందని, దక్షిణాదికి చెందిన రజనీ కాంత్ , కమలహాసన్, ఉపేంద్ర, శివరాజ్ కుమార్, మోహన్‌లాల్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం వలన తెలుగు వారికి జరుగుతున్న అన్యాయం గురించి వివరించి ఉద్యమానికి మద్దతు తెలిపి, విశాఖసాగం తీరంలో జరిపే కార్యక్రమంకు హాజరుకావాలని కోరనునట్లు, తెలుగు వారు పరభాషా డబ్బింగ్ చిత్రాలను ఆంధ్రప్రదేశ్‌లో విపరీతంగా ఆదరిస్తారు కాబట్టి ఇది ఆ నటీనటుల కనీస ధర్మమని, జల్లికట్టు ఉద్యమం నాకు ఎలా మద్దతు తెలిపారో అదే విధంగా ఆంధ్ర ప్రజల హక్కు అయ్యిన ప్రత్యేక హోదా ఉద్యమానికి మద్దతు తెలపాలని డిమాండ్గ చేశారు. ప్రపంచవ్యాప్తంగా ఉన్న తెలువారందరిని ప్రత్యేక హోదా ఉద్యమంలో భాగస్వామ్యం చేయుటకు తాము ఇంటర్నేషనల్ జాయింట్ యాక్షన్ కమిటీ ఫర్ ఏపి స్పెషల్ స్టేటస్ పేరుతో ఒక సంస్థను ఏర్పాటు చేయటం జరిగిందని, ఆ సంస్థ యెక్క ముఖ్య ఉదేశ్యం ఎన్ ఆర్ఐ తెలుగు వారిని, పొరుగు రాష్ట్రాల ఉన్న తెలుగువారిని ఉద్యమంలో భాగ స్వామ్యం చేసే లక్ష్యంతో ఒక కార్యాచరణను చేపట్టనునట్లు, ఆ సంస్థ లోగోను స్వామి పాదాల చెంత ఉంచినట్లు, స్వామి ఆశీసులతో ఉద్యమం ముందుకు సాగాలని స్వామిని కోరినట్లు, ఉద్యమం విజయవంతం అవ్వాలని, ఉద్యమం విజయవంతం అయ్యి ప్రత్యేక హోదా వస్తే తాను చెన్నైనగరం నుంచి తిరుమల వరకు పాదయ్త్రాను చేయనున్నట్లు స్వామి వారిని మొక్కుకున్నట్లు కేతిరెడ్డి తెలిపారు.

కేంద్రం ఇలా చేస్తే 50 ఏళ్లయినా రాజధాని పూర్తి కాదు

లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ

హైదరాబాద్, సూర్య ప్రతినిధి : రాజధాని గ్రీన్ ఫీల్డ్ క్యాపిటల్ సిటీ అని, అక్కడి మౌలిక సదుపాయాలు, రహదారులు ఇలా అన్నింటికి నిధులు ఇవ్వాల్సిన బాధ్యత కేంద్రానిదే అని లోక్‌సత్తా అధ్యక్షుడు జయప్రకాష్ నారాయణ అన్నారు. ఇలాగే ఆలస్యం చేసుకుంటూ పోతే రాజధాని నిర్మాణానికి మరో 50 ఏళ్ల సమయం పడుతుం దన్నారు. ఇవ్వలేమని కేంద్రం చెప్పడం తగదని, స్పెషల్ స్టేటస్ ఇచ్చే తీరాలన్నారు. ఉండవల్లి లాంటి వాళ్లు తనదైన శైలిలో పోరాటాలు చేస్తున్నారన్నారు. ఫిబ్రవరి 16 కంటే ఇప్పటికి తనకు క్లారిటీ వచ్చిందన్నారు. అంతేగాకుండా కేంద్రం ఇచ్చిన నిధులకు లెక్కలు చెప్పాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి ఉందన్నారు. హక్కుల సాధనకు ప్రజాస్వామ్య పద్ధతిలో సంఘటితంగా కృషి చేయాలన్నారు. తెలంగాణకు సంబంధించి విభజన చట్టం 13వ షెడ్యూల్‌లో ఏడు నిర్దుష్టమైన అంశాలున్నా యన్నారు. వాటి గురించి కూడా అంతే స్థాయిలో పోరాటం జరపాలన్నారు. తెలుగు రాష్ట్రాల అభివృద్ధికి పాటు పడాలని జేపీ అన్నారు. విభజన చట్టం సరిగ్గా లేకపోవడం వల్లే ఏపీ తీవ్రంగా నష్టపోతుందనీ లోక్‌సత్తా అధినేత, జేఎఫ్‌సీ సభ్యులు జయప్రకాశ్ నారాయణ తెలిపారు. తమ దగ్గరున్న లెక్కల ప్రకారం ఇప్పటివరకు రాష్ట్రానికి రావలసినవి రూ. 74,540 కోట్లని తెలిపారు. 2014 - 15 సంవత్సరానికి రెవెన్యూ లోటును ఇంకా భర్తీ చేయ లేదని అన్నారు. రూ. 10,225 కోట్లు రావాలని చెప్పారు. హైదరాబాద్ కేంద్రంగా పన్నులు కట్టాల్సి వస్తుందని, దీని వల్ల ఏపీ రూ. 3,825 కోట్ల మేరకు నష్టపోయిందన్నారు.



ఎన్టీఆర్ నాటిన విత్తనమే తెలుగుగంగ ప్రాజెక్టు

- సమర్ధవంతంగా పని చేసిన ఇంజనీర్లకు, రిటైర్డ్ ఇంజనీర్లకు మంత్రి దేవినేని సత్కారం
- జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు

విజయవాడ, సూర్యబ్యూరో : రాయలసీమ జలసీమగా మారటానికి స్వర్గీయ ఎన్టీ రామారావు కారకులైతే ఆ విధంగా సాకారం చేయటంలో కృషి చేసిన ఇంజనీర్ కుడితిపూడి శ్రీరామకృష్ణయ్య అని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. శనివారం స్థానిక జల వనరుల శాఖ ఆవరణ లో ప్రఖ్యాత ఇంజనీర్ డాక్టర్ కే. శ్రీరామకృష్ణయ్య జయంతిని 16వ ఇరిగేషన్ దినోత్సవంగా నిర్వహించటం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో గత మూడు సంవత్సరాలుగా ఇరిగేషన్ దినోత్సవాన్ని నిర్వహించటం జరుగుతోంది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జల వనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు హాజరై మాట్లాడుతూ శ్రీరామకృష్ణయ్య 92వ జయంతి దినోత్స వాన్ని 16వ ఇరిగేషన్ దినోత్సవంగా జరపటం ఆనందంగా ఉందన్నారు. శ్రీ రామకృష్ణయ్య స్ఫూర్తితో రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు ముఖ్యంగా రాయలసీమ లో తెలుగుగంగ, హంద్రీనీవా, గాలేరునగరి తదితర ముఖ్యమైన ప్రాజెక్టులు కట్టడంలో ముందుచూపుతో వ్యవహరించిన విధానాన్ని మంత్రి విశదీకరిం చారు. అంతగా సాంకేతికత అందుబాటులో లేనికాలంలో కొండలు, కోనలు దాటుకుండా పొలాల వెంట తన కుటుంబంతో నడుచుకుంటూ రాయలసీమ లో ప్రాజెక్టులు పూర్తికావటానికి శ్రీరామ కృష్ణయ్య తనవంతు కృషి చేశార న్నారు. నేటి ఇంజనీర్లకు శ్రీరామకృష్ణయ్య సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని ఆయన ఇరిగేషన్ శాఖకు చేసిన సేవలు యువ ఇంజనీర్లు నేర్చుకుంటే మంచి ప్రయోజకులుగా మారతారన్నారు. ఎన్టీఆర్ నాటిన విత్తనమే తెలుగుగంగ ప్రాజెక్టు, హంద్రీనీవా ప్రాజెక్టులని అందుకే రాయలసీమకు నేడు త్రాగు నీరు, సాగు నీరు వాటి ద్వారా సకాలంలో అందించగల్గుతున్నామన్నారు.




పట్టిసీమ ప్రాజెక్టును ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపుతో నిర్మించ బట్టి వేల కోట్ల రూపాయల కృష్ణా డెల్టాలో పంటను కాపాడగలిగామని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో లోటు బడ్జెట్ ఉన్నా జల వనరుల శాఖకు గత మూడు సంవత్సరాలలో 54 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసి తన దార్శనికతను చాటి చెప్పారన్నారు. వెనుకబడిన జిల్లా అనంతపురంలో కియా మోటార్స్ రావటానికి కారణం రాయలసీమ పట్టిసీమ మచ్చుమర్రి ప్రాజెక్టు ద్వారా నీళ్లు అందించటమే ఒక కారణమన్నారు. కుప్పం కన్నా ముందే వులువెందుల నియోజకవర్గానికి నీళ్లు అందిచ్చామని, తిరుపతి బాలాజీ సాగర్ 10 టీఎంసీల నీటిని వేణుగోపాల్ సాగర్ ద్వారా ఇస్తామన్నారు. సకాంలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసి రైతులకు మేలు చేసేవిధంగా చర్యలు తీసుకుం టామన్నారు. ఇప్పటి వరకు పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి రూ. 2,950 కోట్ల రూపాయలు కేంద్రం నుంచి రావాల్సి ఉందన్నారు. 2018 డిసెంబర్ నాటికి పోలవరం గేట్లు అమర్చే విధంగా నవయుగ కంపెనీ వేగవంతంగా పనులు చేస్తున్నారన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలలో నీటి వసతి కల్పించే విధంగా చర్యలు చేపడుతున్నామన్నారు. డయాఫ్రమ్ వాల్‌కు సంబం ధించి 70 – 80 శాతం పనులు పూర్తయ్యాయని, ఇప్పటి వరకు ఏడున్నర కోట్ల క్యూబిక్ మీటర్ల కొండరాయి, మట్టిని తొలగించామని 5,30,000 క్యూబిక్ మీటర్ల కాంక్రీట్ పనులు చేశామన్నారు.

ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు మాట్లాడుతూ రాష్ట్రంలో పలు ప్రాజెక్టులు పూర్తిచేసే విధంగా జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు ఒక లక్ష్యంతో కృషి చేసి డెల్టా ప్రజలకు చేరువయ్యారన్నారు. ఈఎన్‌సి ఎం. వెంకటే శ్వర రావు మాట్లాడుతూ డా. కె. శ్రీరామకృష్ణయ్య ముందుచూపు చర్యలను గుర్తించుకుని ముందుకు వెళ్లాల్సిన తరుణమన్నారు. జల వనరుల శాఖ రాష్ట్ర ఎపెక్స్ కమిటీ సభ్యులు ఆళ్ళ గోపాలకృష్ణ మాట్లాడుతూ గత మూడేళ్ళలో రాష్ట్రంలో జల సంరక్షణ పనుల కోసం 10,867 కోట్ల రూపాయలు ఖర్చు చేసి



68.43 కోట్ల ఘనప మీటర్ల పూడికను తీసి 32 టి.ఎం.సీలు భూగర్భజలాలుగా మార్చడం జరిగిందన్నారు. ప్రాజెక్టు కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ మాట్లా డుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా రైతు లందరు జలసంరక్షణ పనుల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్ర మంలో వ్యవసాయ అధికారులు ఉపనీటిని మంచినీటిగా మార్చే మొబైల్ వాటర్ ట్రీట్‌మెంట్ వాహనం (వాటర్ ప్యూరిఫికేషన్ వెహికల్), వాటర్ స్ట్రక్చ రింగ్ యూనిట్, మెగనేట్ సేఫ్టీ యంత్రాలను వీడియోల ద్వారా రైతులకు అవగా హనకు ప్రదర్శించారు. 16వ ఇరిగేషన్ దినోత్సవం సందర్భంగా రాష్ట్రంలో వివిధ ప్రాజెక్టులలో సమర్ధవంతంగా పనిచేసిన ఇంజనీర్లకు, రిటైర్డ్ ఇంజనీర్లకు మంత్రి చేతుల మీదుగా దుశ్శాలువాతో సత్కరించి మెమెంటోలను అందిం చారు. గోదావరి పెన్నా ఫేజ్1లో భాగంగా నాగార్జునసాగర్ కుడి కాలువకు గోదావరి జలాలు తీసుకువెళ్లడానికి 3,600 కోట్ల రూపాయల గ్రాంటు మంజూరు చేయించినందుకు మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావును ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు, ఎపెక్స్ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. 16వ ఇరిగేషన్ దినోత్సవ వేడుకలలో జలవనరుల శాఖ ఈఎన్‌సి ఆడ్మిన్ కె.శ్రీనివాస్, కె.డి.యస్ సి.ఈ సతీష్‌కుమార్, ప్రాజెక్టు కమిటీ చైర్మన్లు జి.వి భుజంగ రాయులు, మైనేని మురళీకృష్ణ, డి.సి చైర్మన్లు, నీటి సంఘాల ఆధ్యక్షు లు, జలవనరుల శాఖ ఎక్స్‌పర్ట్ కమిటీ సభ్యులు, పలువురు రిటైర్డ్ ఇంజనీర్లు, 13 జిల్లాల నుంచి జలవనరుల శాఖ ఎస్.ఈలు పాల్గొన్నారు.

బాలయోగికి సీఎం చంద్రబాబు నివాళులు



అమరావతి, సూర్య బ్యూరో : లోక్‌సభ మాజీ స్పీకర్, దళిత నేత, టిడిపి నాయకుడు బాలయోగి 16వ వర్ధంతి సందర్భంగా ముఖ్యమంత్రి చంద్ర బాబు నివాళులు అర్పించారు. తొలిసారి దళితుణ్ణి లోక్‌సభ స్పీకరుగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీదే అని ఆయన అన్నారు. ప్రమాదాల వల్ల బాలయోగి, లాల్ జాన్ పాషా, ఎర్రం నాయుడు లాంటి విలువైన నేతలను టీడీపీ కోల్పోయిందని, యానాం ఎదుర్లంక వారధికి, ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌లోని గచ్చిబౌలీ స్టేడియంకు బాలయోగి పేరు పెట్టామన్నారు. తూర్పుగోదావరి అభివృద్ధిలో ముఖ్యంగా కోనసీమ అభివృద్ధిలో బాలయోగి ముఖ్యపాత్ర పోషించారరని ముఖ్యమంత్రి చంద్రబాబు కొని యాడారు. బాలయోగిని కోల్పోవడం పార్టీకి, వ్యక్తిగతంగా తనకు తీరని లోటన్నారు.

అందుకోసమైనా అసెంబ్లీకి వెళ్తాం




వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి

ఒంగోలు, సూర్య ప్రతినిధి : రాజ్యసభ ఎన్నికల్లో ఓటేసేందుకు అసెంబ్లీకి వెళ్తామని వైసీపీ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. శనివారం ప్రకాశం జిల్లా తాళ్లూరులో వైసీపీ ప్రజాప్రతినిధులతో జగన్ సమావేశమయ్యా రు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ విభజన హామీల అమలు కోసం వైసీపీ ఎంపీల పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఎంపీల పోరా టానికి నేతలంతా సంఘీభావం తెలపాలని కోరారు. ఫిరాయింపు ఎమ్మెల్యేలను అనర్హులుగా ప్రకటించాలని జగన్ డిమాండ్ చేశారు. అనర్హత వేటు వేసే వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. వైసీపీ ఎమ్మెల్యేలకు ఎలాంటి ఆఫర్లు ఇస్తున్నారో తన దృష్టికి వచ్చిందన్నారు. ఎవరు వేలెత్తిచూపలేని విధంగా రాజకీయాలు చేస్తానని వైఎస్ జగన్ అన్నారు. ఈ సమావేశానికి వైసీపీ ఎంపీ లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు హాజరయ్యారు.

నిరసనలతో పార్లమెంట్‌ను స్తంభింపజేస్తాం


రాజమహేంద్రవరం ఎంపీ మురళీమోహన్



రాజమహేంద్రవరం, సూర్య ప్రతినిధి : అమరావతిలోని ఉండవల్లిలో ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన టీడీపీ పార్లమెంటరీ పార్టీ సమా వేశంలో ఎంపీలు తమ అభిప్రా యాలు వ్యక్తంచేశారని ఎంపీ మురళీ మోహన్ అన్నారు. రాజమహేంద్రవరంలో ఆయన మీడియాతో మాట్లాడారు. మార్చి 5 నుంచి ప్రారంభమయ్యే పార్లమెంట్ బడ్జెట్ మలివిడత సమావేశాల్లో తాము తీవ్ర నిరసన తెలుపుతామన్నారు. ఈ సమావేశాలు ఏప్రిల్ 10 వరకు జరుగుతా యని, ఈలోగా కేంద్రం స్పష్టమైన నిర్ణయం తీసుకొనేలా నిరసనలతో పార్ల మెంటును స్తంభింపజేస్తామని తెలిపారు. లేదంటే ఏప్రిల్ 5న ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయం మేరకు తాము ముందుకెళ్తామని మురళీ మోహన్ స్పష్టం చేశారు. వైసీపీ అవిశ్వాస తీర్మానం అనడం వల్ల ఒరిగేదేమీ ఉండదని ఆయన అభిప్రాయపడ్డారు.

ఎస్సీ సబ్‌ప్లాన్‌కు అత్యధిక నిధులు

దళిత వార్డుల్లో మంత్రి నారాయణ పర్యటన



నెల్లూరు, సూర్య ప్రతినిధి : రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ శనివారం నెల్లూరు నగ రంలో పర్యటించారు. ఈ సందర్భం గా పలు దళితవార్డులను ఆయన సంద ర్శించి అక్కడి ప్రజల సమస్య లను తెలుసుకున్నారు. అలాగే దళిత తేజం కార్యక్రమంలో భాగం గా పలు అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళితుల అభివృద్ధికి తెలుగుదేశం ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. అలాగే దేశంలోనే ఎస్సీ సబ్ ప్లాన్‌కు అత్యధిక నిధులు కేటా యించిన ఘనత తెలుగుదేశానికే దక్కుతుందని మంత్రి అన్నారు.

ఉత్తమ శిక్షణ కేంద్రాలుగా స్టడీ సర్కిల్స్


- అంబేద్కర్ స్టడీ సర్కిల్‌లో ఆకస్మిక తనిఖీ
- ఉత్తమ శిక్షణ అందించేందుకు మౌలిక సదుపాయాలు
- సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు

విజయవాడ, సూర్య బ్యూరో : అంబేద్కర్ స్టడీ సర్కిల్స్‌ను అత్యుత్తమ శిక్షణా కేంద్రాలుగా తీర్చిదిద్దడం కోసం ప్రణాళికలను రూపొందిస్తున్నామని, ఇందుకు సంబంధించి ప్రతిపాదనలు రూపొందించాల్సిందిగా స్పష్టమైన ఆదేశాలు ఇచ్చా మని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. శనివారం విజయవాడ ఆరండల్‌పేటలోని డా.బి.ఆర్ అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు అత్యుత్తమ శిక్షణను అందించేందుకు అంబే ద్కర్ స్టడీ సర్కిల్స్ పనిచేస్తున్నాయన్నారు. గత ఏడాది గ్రూప్2 కు నిర్వహించిన పరీక్షలలో విజయవాడకు చెందిన స్టడీ సర్కిల్ ద్వారా నలుగురు అభ్యర్థులు డివ్యూటీ తాహశిల్దార్లుగా ఎంపిక అవ్వడం పట్ల బోధనా సిబ్బందిని మంత్రి అభినందించారు. ప్రైవేట్ సంస్థలకు ధీటుగా నగరంలోని శిక్షణా కేంద్రం తరగ తుల నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారన్నారు. శిక్షణకు హాజరయ్యే అభ్యర్థులకు మరింతగా స్టడీ మెటిరియల్‌లను అందుబాటుల్లోకి తీసుకు రావాలని మంత్రి తెలిపారు. శిక్షణ ఇచ్చే బోధనా సిబ్బంది సబ్జెక్టుల వారీగా టైమ్‌టెబుల్‌ను రూపొందించుకుని బోధన అందించాల్సి ఉందన్నారు. బాలురకు, బాలికలకు వేరు వేరుగా వసతి సౌకర్యం కల్పిం చేందుకు ప్రతిపాదనలు రూపొందించాలని మంత్రి ఆనందబాబు తెలియ జేశారు. గత 12 సంవత్సరాలుగా అంబేద్కర్ స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్1 నుంచి కానిస్టేబుల్ వరకు, ఆర్.ఆర్.బి, బ్యాకింగ్ వంటి ఎన్నో పోటీ పరీక్షలకు శిక్షణ పొంది ఇప్పటివరకు సుమారు 160 మందికి పైగా అభ్యర్థులు ఉద్యోగాలు సాధించడం జరిగిందన్నారు. మరింత ఉత్తమ శిక్షణ అందించేం దుకు మౌలిక సదుపాయాలను కల్పించడంతో పాటు శాశ్వత శిక్షకులను కూడా అందుబాటు ల్లోకి తీసుకురావడానికి చర్య లు తీసుకుంటామన్నారు.



గ్రూప్–2 ద్వారా డిటిగా ఎంపికైన భద్రయ్యకు మంత్రి ఫోన్‌లో అభినందన

ప్రస్తుతం శిక్షణకు సంబంధించి 100 మంది అభ్యర్థులకు మాత్రమే అందిస్తున్న శిక్షణను 200 మందికి పెంచాల్సిన అవశ్యకత ఉందని విజయవాడ స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొంది ఎంపికైన అభ్యర్థులతో నేరుగా మాట్లాడటం జరిగిందని మంత్రి తెలిపారు. కృష్ణా జిల్లా విసన్న పేట మండలం వెమిరెడ్డిపల్లి శివారు నామినగర్ గ్రామానికి చెందిన మొం డ్రు భద్రయ్యతో మంత్రి మాట్లాడి డివ్యూటి తాహశిల్దార్‌గా గ్రూప్–2 పోస్టుకు ఎంపికైనందుకు అభినందనలు తెలిపారు. 2016–17 బ్యాచ్‌లో తాను ఎ.పీ. స్టడీ సర్కిల్‌లో శిక్షణ పొందానని,



నిరుద్యోగుల పాలిట స్టడీ సర్కిల్ ఒక వరమని మంత్రికి వివరించారు. నాలాంటి నిరుపేదలకు వసతితో కూడిన ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగం సంపాదించేందుకు దోహదపడే ఎ.పీ స్టడీ సర్కిల్‌ను రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు మరింత అభివృద్ధి చేసేందుకు ప్రణాళికను రూపొందించి నిధులను విడుదల చేసేందుకు సంసిద్ధత వ్యక్తం చేయడం పట్ల పేద విద్యార్థులు కృతజ్ఞత్తతో ఉంటారన్నారు. దీనిపై మంత్రి స్పందిస్తు ఎ.పీ స్టడీ సర్కిల్‌కి డైరెక్టర్ పోస్టును నియమించి మరింత సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడంతో పాటు అవసరమైన నిధులను విడుదల చేసి నాణ్యతా ప్రమాణాలతో కూడిన శిక్షణను అందిస్తామన్నారు. నాణ్యమైన శిక్షణను అందించే శిక్షణా తరగతులను సద్విని యోగం చేసుకోవాలని మంత్రి కోరారు. ఇందుకోసం రాష్ట్రంలో తిరుపతి, విశాఖపట్నం, విజయవాడ కేంద్రాలుగా అంబేద్కర్ స్టడీ సర్కిల్‌ను ఎస్సీ, బిసీ (సీ)లకు అందుబాటులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఆకస్మిక తనిఖీలో స్టడీ సర్కిల్ కోర్సు కోఆర్డినేర్ జి.భాస్కర్, పర్యవేక్షకులు వి.ఆంజనేయులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

బాలికలతో కలసి భోజనం చేసిన గంటా



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : విశాఖపట్నంలో భీమిలిలో కోటి ఇరవై అయి దు లక్షల వ్యయంతో ఏర్పాటు చేసిన కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆంధ్రప్రదేశ్ మానవ వనరుల శాఖ మంత్రి గంటా శ్రీనివాసరావు శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

ఆధునిక శస్త్ర చికిత్సల అభివృద్ధిలో రేడియాలజీ పాత్ర అద్భుతం

ప్రముఖ ఇంటర్‌వెన్షనల్ రేడియాలజిస్ట్ డా॥ చలపతిరావు



విజయవాడ, సూర్య బ్యూరో : ఆధునిక శస్త్ర చికిత్సల అభివృద్ధిలో ఇంటర్‌వేన్షనల్ రేడియాలజీ ప్రా అద్భుతమని ప్రముఖ ఇంటర్‌వేన్షనల్ రేడియాలజిస్ట్ డా॥ యం. వి. చలపతిరావు అన్నారు. శనివారం చల్లపల్లి బంగ్లా వద్ద ఉన్న ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐ.ఎమ్.ఎ) హాల్లో 21వ శతాబ్దంలో శస్త్ర చికిత్సల పురోగమనం అనే అంశంపై జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులకు ముఖ్య వక్తగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఇంటర్‌వేన్షనల్ రేడియాలజికి సంబంధించిన ఎక్స్‌రే, సిటి, అల్ట్రా సౌండ్గ, యం.ఆర్.ఐ. వంటి సాధనాలతో శరీరం మీద కోత లేకుండా, కష్టమైన ఆపరేషన్లు సైతం అతి సులువుగా చేయగలుగుతున్నారని తెలిపారు. కాళ్లల్లో వేరికోజ్ వెయిన్స్ ఉబ్బి ఎంతో నొప్పిని కలిగించడం, వుండ్లు పడటం వంటి సమస్యను ఎండో వీనస్ లేజర్ ట్రీట్మెంట్ ద్వారా ఉబ్బిన రక్తనాళాలను అణిగి పోయేటట్లు చేయవచ్చు న్నారు. అదేవిధంగా స్త్రీలలో గర్భాశయానికి ఫైబ్రాయిడును సర్జరీ లేకుండానే యుటిరైన్స్ అర్టరీ ఎంబలైజేషన్ ద్వారా నిర్మూలించవచ్చని తెలిపారు. ముఖ్యంగా కేన్సర్ కంతులను సర్జరీ లేకుండానే ఇంటర్‌వేన్షనల్ రేడియాలజీ టెక్నిక్స్ ద్వారా అరికట్టడం జరుగుతుందని అన్నారు. ప్రాణాంత కమైన రక్తపు వాంతులు, దగ్గుతో రక్తం పడటం, ముక్కు వెంట రక్తం కారడం లాంటి సమస్యలను అరికట్టడంలోనూ రేడియాలజీ కీలక పాత్ర పోషిస్తుం దన్నారు. రేడియాలజీ పురోగమనంతో రోగికి చికిత్స సులువుగా అందడంతో పాటు ఆసుపత్రిలో ఎక్కువ రోజులు వుండే పరిస్థితులు లేవని పలు సందర్భాల్లో కొద్ది గంటల్లోనే ఇంటికి వెళ్ళే అవకాశం ఉందన్నారు. అభివృద్ధి చెందిన ఆధు నిక శస్త్ర చికిత్స అందరికి అవగాహన కలిగి ఉండాలని సూచించారు.

ప్రత్యేక హోదా ఉద్యమానికి మద్దతు ప్రకటించాలి


తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి



తిరుమల, సూర్య ప్రతినిధి : తమిళనాడు తెలుగు యువశక్తి అధ్యక్షుడు, తెలుగు భాష పరిరక్షణ వేదిక, కన్వీనర్ కేతిరెడ్డి జగదీశ్వరరెడ్డి తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామిని శనివారం దర్శనం చేసుకు న్నారు. స్వామికి తాను కేంద్ర ప్రభుత్వం దక్షిణా దిపై చూపుతున్న వివక్షకు నిరసనగా ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఉద్య మంలో భాగంగా త్వరలో దక్షి ణాది తారలతో విశాఖ సాగర తీరం లో ప్రత్యేక హోదా ఉద్యమ కెరటం పేరుతో త్వరలో తలపెట్టనున్న కార్యక్రమం విజయవంతం కావాలని కోరు తూ స్వామి ని మొక్కుకున్నాని చెప్పారు. దక్షిణాదికి చెందిన రజనీకాంత్, కమలహాసన్, ఉపేంద్ర, శివరాజ్ కుమార్, మోహన్ లాల్‌ను కలిసి ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక హోదా ఇవ్వకపోవడం వలన తెలుగు వారికి జరుగుతున్న అన్యాయం గురించి వివరించి ఉద్యమానికి మద్దతు తెలిపి విశాఖ సాగరతీరంలో జరిపే కార్యక్ర మానికి హాజరు కావాలని కోరనునట్లు కేతిరెడ్డి తెలిపారు.

టీడీపీ సవాల్‌ను స్వీకరిస్తాం

బీజేపీ శాసనసభా పక్ష నేత విష్ణుకుమార్‌రాజు



విశాఖపట్నం, సూర్య ప్రతినిధి : ఏపీకి కేటా యించిన ప్రాజెక్టుల గురించి ప్రజలకు చెప్తామని, హైవేలకు నిధుల కేటాయింపుపై టీడీపీ సవాల్‌ను స్వీకరిస్తామని బీజేపీ శాసన సభాపక్షనేత విష్ణు కుమార్ రాజు చెప్పారు. విశాఖలో బీజేపీ ప్రజా ప్రతినిధుల సమావేశం కొద్దిసేపటి క్రితం ముగి సింది. అనంతరం మీడియాతో మాట్లాడు తూ ఏపీ కి బీజేపీ ఏం చేసిందో ప్రజలకు వివరిస్తా మని, ప్రజా సమస్యలపై అసెంబ్లీలో ప్రభుత్వాన్ని నిలదీస్తామన్నారు. ఏపీకి ఇచ్చిన హామీల అమలుకు కేంద్రం కట్టుబడి ఉందని, సీఎం చంద్రబాబు నాయుడును కొందరు తప్పుదోవపట్టిస్తున్నారని విష్ణుకుమార్‌రాజు ఆరోపించారు.


మరోసారి సీఎస్‌ల సమావేశం వాయిదా

న్యూఢిల్లీ, సూర్య ప్రతినిధి : కేంద్ర హోంశాఖ ఆధ్వర్యంలో ఈనెల 5న జరగాల్సిన ఇరురాష్ట్రాల సీఎస్‌ల సమావేశం మరోసారి వాయిదా పడిం ది. ఈనెల 12న ఇరురాష్ట్రాల సీఎస్‌ల సమావేశం జరిగే అవకాశం ఉంది. అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో సమావేశం వాయిదా వేయాలని కేంద్రాన్ని ఇరు రాష్ట్రా లు కోరాయి. గతంలో మూడు సమావేశాలు వివిధ కారణాలతో వాయిదా వేశారు. విభజన చట్టంలోని పెండింగ్ అంశాలపై చర్చించేందుకు సమావేశాన్ని నిర్వహించనున్నారు.

అధికారులు సమాచారంతో సిద్ధంగా ఉండాలి

ప్రభుత్వ చీఫ్ విప్ పల్లె రఘునాథరెడ్డి


అనంతపురం, సూర్య ప్రతినిధి : అనంతపురం జిల్లా పరిషత్‌లో శనివారం జడ్పి చైర్మన్ పూల నాగరాజు అధ్యక్షతన జరిగిన సర్వ సభ్య సమావేశంలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ వీరపాండ్యన్, జడ్పి సీఈఓ శోభ స్వరూప పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మార్చి 5 నుంచి అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, శాసన మండలిలో ఎమ్మెల్సీలు అడిగే ప్రజా సమస్యలపై ఆయా శాఖల అధికారులు పూర్తి సమా చారంతో సిద్ధంగా ఉండాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశించారు. ముఖ్యంగా త్రాగునీరు, ఉపాధిహామీ, వైద్యం, గృహనిర్మాణం, వ్యవసాయ, ఉద్యాన వన శాఖ తో పాటు జలవనరుల శాఖ అధికారులు పూర్తి సమాచారాన్ని సిద్ధం చేసుకుని అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లాలో కాలువల ద్వారా విడుదల అయ్యే సాగు, త్రాగు నీటిని అత్యంత ప్రతిష్ఠాత్మ కంగా క్రింది ప్రాంతాల రైతులకు అందేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కు సూచించారు. అదేవిధంగా జిల్లాలో భూగర్భజలాలు పెంపు పై ప్రభుత్వం అమలు చేస్తున్న నీరు చెట్టు, వంటి ఇరిగేషన్ పనులు సత్వరమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా యంత్రాంగానికి ఆదేశించారు. జిల్లాలో వర్షపు నీరు ఎక్కడికక్కడే ఒడిసి పట్టేలా నీరు చెట్టు కార్యక్రమం జిల్లాకు ఎంతో మంచి



కార్యక్రమం అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందు చూపుతో జిల్లాలో నీరు చెట్టు కార్యక్రమం, పంట సంజీవిని కార్యక్రమంతో నేడు చెరువులు, కుంటలు, చెక్ డ్యామ్‌లు నిండి త్రాగునీటి ఇబ్బంది లేకుండా ప్రయోజనం చేకూరిందన్నారు. బుక్కపట్నం, ధర్మవరం చెరువుకు హంద్రీనీవా ద్వారా కృష్ణా జలాలను అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు జెడ్పి సమావేశంలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు.

ప్రత్యేక హోదా సున్నితమైన అంశం

కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి అశోక్ గజపతిరాజు



విజయనగరం, సూర్య ప్రతినిధి : ప్రత్యేక హోదా సున్నితమైన అంశమని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి పూసపాటి అశోక్ గజపతిరాజు పేర్కొన్నారు. జిల్లాలో ఐదు గ్రంథాలయ భవనాల నిర్మాణా లకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రయోజ నాల కోసం కేంద్రప్రభుత్వంతో చర్చలు జరుగు తున్నా యన్నారు. అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్యాయం చేసినవారే ఇవాళ ఆందోళన చేయడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మీసాల గీత, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింగరావులతోపాటు పలువురు పాల్గొన్నారు.

లక్షల జీతం కాదని వ్యవసాయం వైపు అడుగులు

అందనంత ఎత్తుకు ఎదిగిన మహిళామణి



భారతదేశ ఆర్థిక వ్యవస్థకు పట్టుకొమ్మల్లాంటి రైతుల వరస ఆత్మహత్యలు ఆమెను ఆందోళనకి గురిచేసింది. దేశానికి వెన్నెముకగా నిలవాల్సిన వారంతా మోడుబారి రాలిపోతే? ఫలితాన్ని ఊహించుకున్న ఆమెకు అత్యంత భయంకరమైన అక్షరసత్యం బోధపడింది. మీడియాలో రైతాంగ ఆత్మహత్యలపై వస్తున్న కథనాలు, వార్తలు చూసి చలించిపోయింది. దేశం మొత్తాన్ని తను బాగుచేయలేక పోయినా కనీసం కొన్ని ఊర్లలోని రైతాంగానికైనా అండగా నిలవాలని అనుకుంది. అంతే తను ఓ కార్పొరేట్ కంపెనీలో పనిచేస్తున్న చార్టెర్డ్ ఎకౌంటెంటు ఉద్యోగాన్ని, నెల నెలా వస్తున్న లక్ష రూపాయల సంపాదన వదులుకుని వ్యవసాయంపై దృష్టి మరల్చింది. ఆర్గానిక్ పంటను పండించే విధానంపై మెళుకులు నేర్చుకుని మారుమూల అటవీ ప్రాంతంలో గిరిజన రైతాంగంతో కలిసి అక్కడ వారి భూములలో సంప్రదాయ పద్ధతిలో వ్యవసాయం చేయటం ఆరంభించింది. తను నేర్చుకున్న అధునాతన పద్ధతులను అక్కడి రైతాంగానికి నేర్పిస్తూ ప్రశంసాత్మకమైన పాత్ర పోషిస్తోంది విశాలాక్షి పద్మనాభన్.

విశాలక్షి పద్మనాభన్. చదివింది సీఏ. పనిచేస్తున్నది బెంగుళూరులోని ఓ కార్పొరేట్ కంపెనీలో. లక్షల్లో జీతం. విలాసవంతమైన జీవితం. [illegible] లో ఏదో సాధించాలనుకుంది. ఐదు సంవత్సరాల క్రితం [illegible] కార్పొరేట్ ఉద్యోగం చేస్తున్నా మీడియాలో దేశంలో రైతాం[illegible] వస్తున్న కథనాలు కలచివేసింది. అంతే ఆమె దృష్టి వ్యవ[illegible]ది. వెంటనే చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా చేసింది. కర్ణాటకలోని బెంగళూరుకు 40కి.మీల దూరంలో ఉన్న[illegible] ఆనుకొని చిన్న గ్రామం. పట్టుమని 20 కుటుంబాలు కూ[illegible] వెళ్లిన విశాలక్షి. అక్కడ వారి వ్యవసాయ పద్ధతులను గ[illegible] డులు రావాలన్న ఆతృతతో పెద్ద మెత్తంలో ఎరువులను వా[illegible] నాశనం చేసుకుంటున్న అక్కడి రైతాగాన్ని గమనించింది. వారి బతుకులను చక్కదిద్దాలనుకుంది. వీళ్లలో చైతన్యం తీసుకురావాలని భావించింది. అయితే తనను నమ్మాలి అంటే తను కూడా అక్కడే ఉ[illegible] జీవించేందుకు తన భర్త [illegible] ఎలక్ట్రానిక్స్ పార్కు ఏర్పాటుకు [illegible] హన కల్పించుకునేందుకు వ్యవసాయ అధికారులతో పాటు స్థానిక రైతాంగ పద్ధతులను నేర్చుంది.

అక్కడ కొంత భూమిని కొనుగోలు చేసింది. అందులోనే వ్యవసాయం చేయడం మొదలు పెట్టింది. అయితే సాధారణంగా రైతులు పండించినట్టుగా కాకుండా పూర్తిగా సహజ సిద్ధమైన పద్ధతిలో ఎరువులను తయారు చేసి వాటితో పంటలను పండించడం మొదలు పెట్టింది. అయితే ఇలా ఆర్గానిక్ ఫామింగ్ చేసేందుకు విశాలాక్షి ముందుగా ఆ అంశంపై ఎంతగానో వివరాలను సేకరించి వాటిని ఆకళింపు చేసుకుంది. ఎన్నో పుస్తకాలు చదివింది. నిపుణులను కలిసింది. ఆ తరువాతే ఆర్గానిక్ ఫామింగ్ చేయడం మొదలు పెట్టింది. తెలియకున్నా దానిపై అవగాహన పెంచుకుని మరీ ఆర్గానిక్ పద్ధతిలో వ్యవసాయం చేస్తూ అద్భుత ఫలితాలు సాధించిన ఆమెపై పూర్తి నమ్మకాన్ని ఏర్పరుచుకున్న స్థానికులు తమలో ఓ మనిషిగా భావించడం ప్రారంభించారు. తొలినాళ్లలో ఆమె అక్కడ వ్యవసాయం చేయటాన్ని వ్యతిరేకించిన వారు కూడా ఆమెతో జత కలిసారు.

దీంతో సాధారణ వ్యవసాయ పద్ధతులతో భూమి సాగు చేయడమే కాదు, ఇంటి వెనుక ఉన్న స్థలాన్ని కూడా ఎలా వినియోగించుకోవాలో అర్థమయ్యేలా తెలియ చేసింది. గ్రామంలోని మహిళలను ఏకం చేసి స్వయం సహాయక బృందాలుగా ఏర్పాటు చేసింది. ఈ బృందాలకు ప్రభుత్వాలు ఎలా సహాయపడతాయో, పథకాలను ఎలా వినియోగించుకోవచ్చన్న విషయంపై వారిలో అవగాహన పెంపొందించింది.

[illegible] పండిస్తూ సంతోషపడుతున్న ఆమె యావత్ [illegible] చ్చేలా ప్రయత్నాలు ప్రారంభించింది విశాలక్షి [illegible] రైతులను కూడా భాగస్వాములను చేస్తూ ఎంతో [illegible] మెళకువలను చెబుతోంది. రైతులు కూడా [illegible] దిగా ఆమె అందులో విజయాలు సాధించడం [illegible] గాయల సాగును వారికి పరిచయం చేసింది. [illegible] కూడా లాభం కలిగేలా ఆమె అనే వినూత్న [illegible] తరువాత స్థానికంగా ఉన్న 16 కుటుంబాలకు చెందిన రైతులు ఆమెతో కలిపి పనిచేస్తున్నారిప్పుడు. వారికి ఆర్గానిక్ ఫామింగ్ ఎలా చేయాలో చెప్పడంతోపాటు ఆ వెంచర్‌లో వారికీ భాగస్వామ్యం ఇచ్చి సమిష్టిగా పనిచేయడం ప్రారంభించడంతో పెద్ద ఎత్తున విజయం వరించింది. దీనికి తోడు అటవీ ప్రాంతంలో లభించే ఉత్పత్తులను స్థానికులు సేకరిస్తే వాటి ద్వారా ప్రయోజనాలు అందించే బాధ్యతలనీ తీసుకుందామె. తమ ఉమ్మడి వ్యవసాయ క్షేత్రాలలో పండించిన పంటలు ఏరోజు ఎక్కడ ఎంత ధరలు ఉన్నాయో, రైతాంగానికంతటికీ చూపిస్తూ, మధ్య దళారీ వ్యవస్థ కు అందుబాటులో లేకుండా ఎన్జీవోలు తీసుకొని అమ్మి పెట్టేలా చూసుకుంది. అంతేకాదు.. అప్పుడప్పుడు ఆ పంటలను ఊళ్లల్లోకి తీసుకెళ్లి అంగడి పెట్టించేది. దీంతో దళారుల చేతికి డబ్బులు అంద కుండా ఆ గ్రామాన్ని కాపాడింది. పైగా ఆర్గానిక్ పంట కాబట్టి గిట్టు బాటు కూడా బాగానే అందింది. ఈ ఐదు సంవత్సరాల్లో ఆ గ్రామం ఆమె వల్ల ఎంతో అభివృద్ధికి నోచుకుంది.

అలాగే పట్టణ అవసరాలకు అనుగుణం గా ఉత్పత్తి చేయగలిగితే మరిన్ని లాభాలను అందుకోగలమని, స్థానిక మహిళలకు అనుగుణంగా నూతన మార్గాలను కలిగి ఉంది. ప్రస్తుతం ఈ గ్రామంలోని రైతాంగం మొక్క జొన్నలతో సహా సేంద్రీయ వ్యవసాయ పద్ధతులతో అనేక వ్యవసాయ ఉత్పత్తులు, కూరగాయలు పండిస్తు లాభాలు ఆర్జిస్తున్నారు. అలాగే బఫెల్లో బ్యాక్ పేరుతో ప్రతి కుటుంబం గేదెలను పెంచేందుకు వీలుగా ప్రభుత్వం అందజేసే పథకాలు అందుకునేలా చూసింది. దీంతో ఇప్పుడు ఈ పల్లలో క్షీర విప్లవాన్ని తలదన్నేలా పాల ఉత్పత్తి జరుగుతోంది.

గ్రామంలో మార్కెటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసి, ఉత్పత్తులను ఇతర గ్రామాలు సమీప పట్టణాలలో అమ్మేందుకు గ్రామంలోని ప్రజలకు, యువతకు శిక్షణ ఇస్తూ, అమ్మకాలలోనూ లాభాలు అందజేసేలా చూడటంతో ఇక్కడ నిరుద్యోగం కూడా తగ్గుముఖం పట్టింది. అలా విశాలాక్షి గత 9 సంవత్సరాలుగా అదే గ్రామంలో ఉంటూ రైతులకు నేనున్నానంటూ భరోసా ఇస్తోంది. సరైన పద్ధతిలో చేయాలే గానీ వ్యవసాయం అంత లాభసాటి వ్యాపకం, వృత్తి మరొకటి ఉండదని ఆమె చాటి చెబుతోంది. కార్పొరేట్ జాబ్ వదిలిపెట్టి మరీ రైతుల బాగు కోసం వ్యవసాయం చేస్తున్న విశాలక్షిని ఇప్పుడు ఆ రాష్ట్రంతో పాటు దేశమంతా అభినందిస్తున్నది










తల్లిపాలపై ప్రచారం



మిగతా రాష్ట్రాలతో పోలిస్తే కేరళకు ఒక ప్రత్యేక ఇమేజ్ ఉంది. కేరళను ఒక చైతన్యానికి ప్రతీకగా, విద్యావంతుల గడ్డగా పేర్కొంటుంటారు. ఇటీవలి కొన్ని ఘటనలు ఆ పేరుకు మచ్చ తెచ్చే పనిచేసినప్పటికీ.. కొత్త ఆలోచనలకు కేరళ నుంచి బీజం పడటం ఆగలేదు. అలా మొదలైందే 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్'. ఒక మాతృమూర్తి నలుగురిలో తన బిడ్డకు పాలివ్వడానికి ఎందుకు సంకోచించాలి? లేదా తన ఎద భాగాన్ని వస్త్రంతో కప్పుకుని.. భయంగా, బెరుగ్గా ఏదో తప్పు చేస్తున్నట్టు ఎందుకు ఫీలవ్వాలి?.. ఈ ఆలోచనల నుంచి వుట్టిందే 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్'. మలయాళంలో గృహాలక్ష్మి అనే మేగజైన్ 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్' క్యాంపెయిన్ మొదలుపెట్టింది. ఇందుకోసం ఓ ప్రత్యేక సంచికను తీసుకొచ్చింది. ఆ సంచిక కవర్ పేజీపై కేరళ నటి, రచయిత అయిన గిలు జోసెఫ్ చిత్రాన్ని ముద్రించింది. ఆ చిత్రలో జోసెఫ్ చంటిబిడ్డకు 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడ్' చేస్తూ కనిపించింది. 'తల్లులు కేరళకు చెప్తారు– అలా చూడకండి.. మేం బిడ్డలకు పాలివ్వాలి' అనే కొటేషన్‌ను కూడా కవర్ పేజీపై ముద్రించారు.

ఓ తల్లి బిడ్డకు పాలివ్వడమనే అంశాన్ని లైంగిక కోణంలో చూడవద్దని, పబ్లిక్ లోనూ తల్లు లు బ్రెస్ ఫీడ్ చేసే స్వేచ్ఛా వాతావరణం ఉండాలని గృహాలక్ష్మి మేగజైన్ ఎడిటర్ చెబుతున్నారు.కొద్ది రోజుల క్రితం ఓ వ్యక్తి తన భార్య ఓపెన్ బ్రెస్ట్ ఫీడ్ చేస్తున్న ఫోటో ఒకటి ఫేస్ బుక్‌లో పోస్ట్ చేసి చర్చకు పెట్టాడు. ఓపెన్ బ్రెస్ట్ ఫీడ్ పై చర్చ చేయాల్సిందిపోయి.. చాలామంది అతన్నీ, అతని భార్యను బెది రించారు. ఆ సంఘటనే ఈ క్యాంపెయిన్‌కు స్ఫూర్తినిచ్చిందని ఎడిటర్ తెలిపారు. చీర కట్టుకునే మహిళలు బ్రెస్ట్ ఫీడింగ్ చేసే సమయంలో.. ఎద భాగంపై ఇంకేదైనా వస్త్రాన్ని కప్పుకుంటారు. కానీ చీర కాకుండా ఇతర దుస్తులు వేసుకునేవారికి ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్ ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఓపెన్ బ్రెస్ట్ ఫీడింగ్‌పై అవగాహన కల్పించడమే ఈ క్యాంపెయిన్ ఉద్దేశం అని చెబుతున్నారు.సినీ నటి, రచయిత గిలు జోసెఫ్ కవర్‌పేజ్‌పై కనిపించడం ఇప్పుడో వివాదానికీ కారణమైంది. ఓపెన్ బ్రెస్ట్ ఫీడ్ కాన్సెప్ట్ మంచిదే అయినా.. పెళ్లి కానీ గిలు జోసెఫ్ ఫొటోను చనుబాలు ఇస్తున్నట్టుగా ముద్రించడంపై కొత్తమంది అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. మరికొంతమందేమో ఇది కేవలం సంచలనాల కోసం, మేగజైన్ పబ్లిసిటీ కోసం చేస్తున్నారని మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలో మేగజైన్ పబ్లిషర్స్‌తో పాటు గిలు జోసెఫ్ జోసెఫ్‌పై కొల్లంలో కేసు కూడా నమోదైంది. మరి ముందు 'ఓపెన్ బ్రెస్ట్ ఫీడ్'పై సమాజం ఎలా స్పందిస్తుందో చూడాలి !

ఆలు మటర్ గ్రేవీ



పంజాబ్ రాష్ట్రం నుండి వచ్చిన ఆలు మటర్ గ్రేవీ ఒక ఫేమస్ వంటకం. ఇది కేవలం పంజాబ్‌లోనే కాకుండాఉత్తర భారతదేశంలోని అన్ని ప్రాంతాలలో ప్రాముఖ్యం పొందింది. మటర్ ఆలుమటర్ గ్రేవీ ని ముఖ్యంగా రొటీస్‌తో మరియు రైస్ కి సైడ్ డిష్ గా తయారుచేస్తారు. దీనిని ఆలో, బఠానీలను కొన్ని టమోటా లతో మరియు కొన్ని మసాలాలతో కలిపి ఈ రెసిపీ ని తయారుచేస్తారు. తరువాత దీనిని ప్రెషర్ కుక్కర్ లో ఉడికించి బాగా ఉడికిన తరువాత కొత్తిమీర ఆకుల తో గార్నిష్ చేస్తారు అంతే అందరికి ఎంతో ఇష్టమైన ఆలు మటర్ గ్రేవీ రెడీ! అంతేకాకుండా, ఆలు మటర్ గ్రేవీ లో మనందరం ఎంతో ఇష్టపడే బంగాళదుంపలు మరియు బటానీలను కలిగి ఉంటుంది. సిల్కీ మరియు స్పైసి రిచ్ గ్రేవీతో పాటు తీపిని అందించే బఠాణి మరియు బంగాళాదుంపని ప్రతి ఒక్కరూ మరింత కావాలని అడిగి మరీ తింటారు. ఆలు మటర్ గ్రేవీ సాధారణంగా రెస్టారెంట్ల లో ఎక్కువగా సర్వ్ చేస్తుంటారు. కానీ మీరు కూడా మీఇంటిలో ఈ వంటకాన్ని ప్రయత్నించాలనుకుంటే, ఆ వీడియోను చూసి చిత్రాలతో సహా స్టెప్ బై స్టెప్ ఎలా చేయాలో నేర్చుకోండి.



రజనీ రౌడీయిజాన్ని రుచి చూడాలంటే..

సూపర్‌స్టార్ రజనీకాంత్ హీరోగా ధనుష్ సమర్పణలో లైకా ప్రొడక్షన్స్, వండర్‌బార్ ఫిలింస్ ప్రై. లిమిటెడ్ల పతాకాలపై పా.రంజిత్ దర్శకత్వంలో ధనుష్ నిర్మిస్తున్న చిత్రం 'కాలా'. ఏప్రిల్ 27న తెలుగు, తమిళ భాషల్లో ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. కాగా, ఈ చిత్రానికి సంబంధించిన టీజర్ విడుదల చేశారు. సూపర్‌స్టార్ రజనీకాంత్ కొత్త లుక్ ఈ సినిమాకి హైలైట్‌గా నిలవనుంది. 'నలువు శ్రమ జీవుల వరం.. మా వాడకొచ్చి చూడు మురికంతా ఇంద్రధనుస్సులా కనిపిస్తుంది'

'క్యారే సెట్టింగా.. వీరయ్య బిడ్డన్రా.. ఒక్కడ్నే ఉన్నా.. దిల్లుంటే గుంపుగా రండ్రా..' 'ఈ కరికాలుడి పూర్తి రౌడీయిజాన్ని ఎప్పుడూ చూళ్ళేదు కదూ.. ఇప్పుడు చూపిస్తా..' అంటూ రజనీకాంత్ తనదైన స్టైల్‌లో చెప్పిన డైలాగ్స్ థియేటర్స్‌లో క్లాప్స్ కొట్టిస్తాయనడంలో ఎలాంటి సందేహం లేదు. రజనీకాంత్, పా.రంజిత్ కాంబినేషన్‌లో వచ్చిన 'కబాలి' రిలీజ్‌కి ముందు, రిలీజ్ తర్వాత ఎంతటి సంచలనం సృష్టించిందో అందరికీ తెలిసిందే. 'కాలా' టీజర్ రిలీజ్‌తో మరోసారి వీరిద్దరి సినిమాపై భారీ ఎక్స్‌పెక్టేషన్స్ ఏర్పడ్డాయి. సూపర్‌స్టార్ రజనీకాంత్ కెరీర్‌లో 'కాలా' మరో సెన్సేషనల్ మూవీగా నిలవబోతోంది.

సూపర్‌స్టార్ రజనీకాంత్, నానా పాటేకర్, సముద్రఖని, ప్రకాశ్‌రాజ్, ఈశ్వరీరావు, హ్యూమా ఖురేషి, అంజలి పాటిల్ తదితరులు ముఖ్యపాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: సంతోష్ నారాయణన్, సినిమాటోగ్రఫీ: మురళి జి., ఎడిటింగ్: శ్రీకర్‌ప్రసాద్, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఎస్.వినోద్‌కుమార్, నిర్మాత: ధనుష్!!

మంగళవారం మాట కలిపి మనసు దోచేశాడు!



నితిన్-మేఘ ఆకాష్ జంటగా నటిస్తున్న చిత్రం "ఛల్ మోహన్ రంగ". కృష్ణచైతన్య దర్శకత్వం వహిస్తుండగా, శ్రీమతి నిఖితా రెడ్డి సమర్పణలో, పవన్ కళ్యాణ్ క్రియేటివ్ వర్క్స్, త్రివిక్రమ్ మరియు శ్రేష్ట్ మూవీస్ సంయుక్తంగా నిర్మిస్తున్నారు.

'ఫస్టు లుక్కు సోమవారం" అంటూ మొదలయ్యే సాహిత్యాన్ని సీరియస్ గా తీసుకున్నారేమో తెలియదు కాని, నిజంగానే ఈ సినిమా ఫస్ట్ లుక్ సోమవారం (ఫిబ్రవరి 12న) రిలీజ్ చేశారు. ఇక ఈ 'వారం' పాట నిన్న 10 గంటలకు విడుదల అయింది.

'గ ఘ మేఘ" పాటతో జనాలకి మరోసారి మంచి మెలోడీ అందించిన థమన్ ఈసారి మంచి డాన్స్ నెంబర్‌తో వస్తున్నారు. ఆయన పాటల్లో ట్యూన్‌కి ఎంత ప్రాముఖ్యత ఉంటుందో.. ఇన్స్ట్రుమెంట్స్ కి కూడా అంతే ప్రాముఖ్యత ఉంటుంది. అందుకే ఆయన పాటలు వినగానే ఆడియన్స్ మదిని దోచుకుంటాయి..

మంత్రమేసి.. మానవీయ విలువలు మేల్కొలిపి



గోలిసోడా ఫిల్మ్ పతాకంపై సురక్ష్ ఎంటర్‌టైన్‌మెంట్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ అధినేత మల్కాపురం శివకుమార్ సమర్పణలో అర్జున్‌రెడ్డితో యూత్‌ఫుల్ స్టార్‌గా మారిన విజయ్ దేవరకొండ హీరోగా, శివానీ సింగ్ నాయికగా శ్రీధర్ మర్రి స్వీయ దర్శకత్వంలో నిర్మించిన చిత్రం 'ఏ మంత్రం వేసావె. ఈ చిత్రం త్వరలో ప్రేక్షకుల ముందుకు రానుంది.

ఈ సందర్భంగా దర్శకనిర్మాత శ్రీధర్ మర్రి, చిత్ర సమర్పకులు మల్కాపురం శివకుమార్ చిత్ర విశేషాలు తెలియజేస్తూ.. 'కంప్యూటర్, సోషల్ మీడియాకు బానిసలు కావడం వల్ల నేటి యువత ఒంటరివాళ్లుగా మిగిలిపోతున్నారు. సమాజంతో సంబంధాల్ని తెంచుకుంటున్నారు. ఈ ధోరణి చాలా ప్రమాదకరం. ఇదే అంశాన్ని సినిమాలో చూపించాం. కంప్యూటర్ గేమింగ్ సర్వస్వంగా బ్రతుకుతున్న ఓ యువకుడికి ఆన్‌లైన్‌లో ఓ అమ్మాయి పరిచయమవుతుంది. ఒక మాయా ప్రపంచంలో జీవిస్తున్న అతనికి మానవీయ విలువలు ఏమిటో పరిచయం చేస్తుంది. ప్రేమతో అతని జీవితాన్ని తీర్చిదిద్దుతుంది. ఈ క్రమంలో చోటుచేసుకునే ఆసక్తికరమైన సంఘటనలు ఏమిటన్నదే మా చిత్రం కథ. రొమాంటిక్ థ్రిల్లర్‌గా అందరిని ఆలోచింపచేస్తుంది. సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. క్లీన్ యు సర్టిఫికెట్ లభించింది. ప్రతి ఒక్కరూ చూడాల్సిన చిత్రమిదని సెన్సార్‌వారు ప్రశంసించారు. ఇందులో విజయ్ దేవరకొండ పాత్ర చిత్రణ విభిన్నంగా ఉంటుంది' అన్నారు!!

ఈ ఐక్యత ఇలానే ఉండాలి!



డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్ల తీరును నిరసిస్తూ శుక్రవారం నుండి ఐదు రాష్ట్రాల నిర్మాతల మండలి సంయుక్తంగా థియేటర్ల బంద్ చేస్తున్న విషయం తెలిసిందే. థియేటర్ల బంద్ విజయవంతంగా జరుగుతున్న సందర్భంగా . టిఎఫ్‌సిసి ఛైర్మన్ ప్రతాని రామకృష్ణగౌడ్-సెక్రటరీ సాయి వెంకట్ మాట్లాడుతూ.. 'మొదటి నుంచి డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ విధానం పై మేము పోరాటం చేస్తూ వచ్చాం. ఇప్పుడు నాలుగు భాషల సినీ పరిశ్రమ ఒకే తాటిపైకొచ్చి ఒక జేఏసిగా ఏర్పడి డిజిటల్ సర్వీస్ ప్రొవైడర్స్ ఛార్జీస్ తగ్గే వరకు పోరాటం చేయడం శుభ పరిణామం. ఈ ఐకమత్యం ఇలాగే ఉండాలని కోరుకుంటున్నాం' అన్నారు!! నిర్మాతలు ఎంత నష్టపోతున్నారో, ఎన్ని ఇబ్బందులు పడుతున్నారో అర్థం

షడ్రుచులు పంచే సవ్యసాచి



'ప్రేమమ్' లాంటి సూపర్ సక్సెస్ అనంతరం అక్కినేని నాగచైతన్య- చందు మొండేటిల క్రేజీ కాంబినేషన్ లో రూపొందుతున్న చిత్రం 'సవ్యసాచి'. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థలో మాధవన్, భూమికలు ప్రత్యేక పాత్రలు పోషిస్తున్న "సవ్యసాచి' ఫస్ట్ లుక్ మరియు రిలీజ్ డేట్‌లను ఎనౌన్స్ చేసారు మైత్రీ మూవీ మేకర్స్.

నిర్మాతలు వై.నవీన్-వై.రవిశంకర్-మోహన్‌లు మాట్లాడుతూ.. 'మా యూనిట్ సభ్యులందరికీ 'సవ్యసాచి' ఒక స్పెషల్ ఫిలిమ్. ప్రస్తుతం హైద్రాబాద్‌లో హీరో నాగచైతన్య, భూమికలపై కీలక సన్నివేశాల చిత్రీకరణ జరుగుతోంది. ఈ షెడ్యూల్ పూర్తవ్వగానే నెక్ట్స్ షెడ్యూల్ కోసం అమెరికా వెళ్లనున్నాం. సినిమా ఫస్ట్ లుక్ ను మార్చి 18న విడుదల చేయాలనుకొంటున్నాం. అలాగే 'సవ్యసాచి' చిత్రాన్ని జూన్ 14న ప్రపంచవ్యాప్తంగా విడుదల చేసేందుకు సన్నద్ధమవుతున్నాం. ఆడియన్స్‌ను ఆశ్చర్యపరిచే స్థాయిలో సినిమా ఉంటుంది. ఆర్.మాధవన్ పాత్ర సినిమాకి ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది. ఇక "బాహుబలి" తర్వాత కీరవాణిగారు 'సవ్యసాచి'కి సంగీతం సమకూర్చడం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుంది' అన్నారు!!



ఏ నిమిషానికి ఏమి జరుగునో ఎవరూహించెదరు?

పుష్పకవిమానం, ఆదిత్య 369 వంటి ప్రయోగాత్మక చిత్రాల కోవలో మరో వినూత్న చిత్రం షో టైం స్టూడియో సమర్పణలో గణేష్ క్రియేషన్స్ సంస్థ నుంచి నాలుగవ ప్రొడక్షన్‌గా 'ఏ నిమిషానికి ఏమి జరుగునో' రాబోతోంది. నాగ అన్వేష్ కథానాయకుడిగా నటిస్తున్న ఈ చిత్రం ప్రారంభోత్సవం హైద్రాబాద్‌లో జరిగింది.

ఈ సందర్భంగా నిర్మాత లండన్ గణేష్ మాట్లాడుతూ...'ఏ నిమిషానికి ఏమి జరుగునో' అనే డిఫరెంట్ కాన్సెప్ట్‌తో యంగ్ అండ్ డైనమిక్ హీరో నాగ అశ్విన్ హీరోగా, నా స్నేహితుడు నాగేశ్వరరావు సహకారంతో నిర్మించడం జరుగుతోంది' అన్నారు.మరో నిర్మాత వి.నాగేశ్వరరావు మాట్లాడుతూ.. 'మంచి కథ అవడంతోనే నేను భాగస్వామిని అయ్యాను. ఫారిన్, సిటీ, ఫారెస్ట్ ఇలా 3 షెడ్యూల్ లో షూటింగ్ ఉంటుంది' అన్నారు. హీరో నాగ అశ్విన్ మాట్లాడుతూ.. 'చాలా ఇంట్రెస్టింగ్ సబ్జెక్ట్.. టైటిల్ కు తగ్గట్టుగానే ఏ నిమిషానికి ఏమి జరుగుతుందో అనే విదంగానే ఉంటుంది' అన్నారు. దర్శకుడు శ్రీకృష్ణ గొర్లె మాట్లాడుతూ.. 'సైన్స్ ఫిక్షన్ మూవీగా ఈ చిత్రం తెరకెక్కనుంది. మూడు షెడ్యూల్స్‌లో షూటింగ్ పూర్తి చేస్తాము' అన్నారు!

వ్యాంకిష్ మీడియా ప్రొడక్షన్ నెంబర్-1



వ్యాంకిష్ మీడియా పతాకంపై.. ఆయూష్, వర్ష హీరో హీరోయిన్లుగా.. రవి కుమార్ పొన్నగంటి దర్శకత్వంలో, షేక్‌గౌస్ నిర్మిస్తున్న నూతన చిత్రం గుంటూరులో ఘనంగా ప్రారంభమైంది.

ముహూర్తపు సన్నివేశానికి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఎం.ఎల్.ఎ క్లాప్ నివ్వగా, వై.టి.నాయుడు-ఎడిషనల్ ఎస్.పి. గుంటూరు అర్బన్ ఫస్ట్ షాట్‌కు గౌరవ దర్శకత్వం వహించారు. నిర్మాత షేక్ గౌస్ కెమెరా స్విచాన్ చేశారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో చిత్ర నిర్మాత షేక్ గౌస్ మాట్లాడుతూ.. ఈరోజు నుంచి నాన్‌స్టాప్‌గా మార్చ్ 24 వరకు షూటింగ్ జరిపి సింగిల్ షెడ్యూల్‌లో చిత్రీకరణను పూర్తి చేస్తాము. కలకత్తా, వైజాగ్, బ్యాంకాక్‌లో చిత్రికరించడానికి సన్నాహాలు చేస్తున్నాము. సినిమాను ఏప్రియల్ చివరి వారంలో లేదా మే ఫస్ట్ వీక్‌లో రిలీజ్ చేస్తాము' అన్నారు. ఈ చిత్రానికి సంగీతం: అమ్మపండు, కెమెరా: దుర్గ ప్రసాద్!!

అమ్మకు ప్రేమతో..



ఇవ్వడమే తప్పు.. తీసుకోవడం తెలియనిదానివి!

మార్చ్ 3, తన పుట్టిన రోజు సందర్భంగా శ్రీదేవి పెద్ద కూతురు జాన్వీ కపూర్ తన తల్లికి ఒక లేఖ రాసింది. ఈ లేఖను సాంతం చదివితే.. మనసు చెమ్మగిల్లక మానదు. శ్రీదేవి ఈ లోకం నుండి దూరమయ్యేనాటికి.. (ఫిబ్రవరి 24) జాన్వి పుట్టినరోజు మరో వారం రోజులు మాత్రమే ఉంది. బహుశా తన ముద్దుల కూతురికి పుట్టిన రోజు కానుకలు ఇచ్చేందుకేనేమో పెళ్లయిన వెంటనే ముంబయికి పయనం కాకుండా.. శ్రీదేవి దుబాయిలో ఉండిపోయింది. ఒకప్పుడు తనలా.. షూటింగ్ బిజీలో ఉండి ఫ్యామిలీ ఫంక్షన్‌కి రాలేకపోయిన తన కూతురును తలచుకొని ఆమె మాతృ హృదయం ఎంతగా మురిసిపోయిందో? తన సంతోషాన్ని రెట్టింపు చేసుకోవడం కోసం.. తన కూతుర్ని ఆశ్చర్యపరచడం కోసం.. ఎన్నెన్ని కానుకలు ఖరీదు చేయాలని ప్లాన్ చేసిందో ఏమో?

రోడ్డు దాటేటప్పుడు జరిగిన ఓ చిన్న తప్పు నిండు ప్రాణాన్ని బలిగొన్నట్లు.. ఒక చిన్న తప్పు శ్రీదేవిని స్వర్గస్తురాల్ని చేసింది. శ్రీదేవి సినిమాలు చూసి, ఆమెపై అభిమానం పెంచుకున్నవాళ్లే.. ఆమె మరణాన్ని జీర్ణించుకోలేకపోతున్నారంటే.. మరి ఆమె కడుపున పుట్టి, ఆమె చేతి గోరు ముద్దలు తిని, ఆమె గుండెలపై పెరిగి.. ఆమె చేయి పట్టుకొని నడిచి, 'శ్రీదేవి కూతురు' అని జనం మెచ్చుకోలుగా తనని చూసిన ప్రతిసారీ గర్వంతో ఉప్పొంగిపోయి.. లోకానికి అతిలోక సుందరి అయినా.. అద్భుత నటి అయినా.. తనకు మాత్రం 'అమ్మ' అని అనిపించినప్పుడలా భావోద్వేగానికి లోనై.. బిడ్డలే లోకంగా, బిడ్డల కోసం కెరీర్‌ని పక్కన పెట్టేసిన తన తల్లి ఇక లేదు అని తెలిసినప్పుడు ఆ పసి మనసు ఎంత తల్లడిల్లిపోయి ఉంటుందో.. తల్లే లోకంగా పెరిగిన ఆ బిడ్డ మనో వేదన ఎలా ఉంటుందో ఊహించడానికి కూడా మనసు రాదు. ఆలోచనకు అందదు. అక్షరాలలో ఇమడదు.

తన తల్లి శ్రీదేవికి కూతురు జాన్వి కపూర్ ఇంగ్లీషులో రాసుకొన్న ప్రేమలేఖకు తెలుగు అనువాదం (స్వేచ్ఛానువాదం) మీకోసం..!!

అమ్మా..

గుండె నిండా చెప్పలేనంత వెలితి. ఎప్పటికీ భర్తీ కాని వెలితి. ఈ 'వెలితి' ఇకపై నాతో 'సహ జీవనం' చేయనుంది. ఈ వెలితితో ఇకపై నేను జీవించడం నేర్చుకోవాలి. నీ ప్రేమను ఇప్పటికీ నేను ఫీలవుతూనే ఉన్నాను. ఎప్పటికీ ఫీలవుతూనే ఉంటాను.

చిన్నప్పట్నుంచీ ఏ చిన్న కష్టమొచ్చినా, నాకు ధైర్యాన్నిచ్చినట్లుగా, ఓదార్చినట్లుగా.. ఇప్పుడు కూడా నువ్వు నాకు ధైర్యాన్నిస్తున్నట్లుగా, భరోసా ఇస్తున్నట్లుగానే అనిపిస్తోంది.

నువ్వు మాతో గడిపిన క్షణాలు ఎప్పటికీ సజీవంగా ఉంటాయి. మా జీవితాలకు నువ్వొక వరం. నవ్వు మాతో ఉండడం మా పూర్వ జన్మసుకృతం.

కానీ.. అందరూ చెబుతున్నట్లుగా.. నిజంగానే నువ్వు ఈ లోకానికి చెందినదానివి కాదు. అందుకే ఈ లోకంలో మాతో కొన్నాళ్లు గడిపి.. మళ్లీ నీ లోకానికి నువ్వు వెళ్లిపోయావు. దేవుడు ఎక్కువ రోజులు నిన్ను విడిచి ఉండలేకపోయాడు. అందుకే నిన్ను చెప్పాపెట్టకుండా ఈ లోకం నుంచి తీసుకుపోయాడు.

కేవలం మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం కొన్నాళ్లపాటు మాతో ఉన్నావు. అది నిజంగా మా అదృష్టం!

నేనెప్పుడూ సంతోషంగా ఉంటానని నా ఫ్రెండ్స్ నాతో చెప్పేవారు. రవ్వంత ఈర్ష్యపడేవారు. కానీ నాకిప్పుడిప్పుడే తెలుస్తోంది.. నా సంతోషానికి కారణం నేను కాదని, నువ్వని. ఎవరేం అన్నా నాకు లెక్కుండేది కాదు. ఎంత పెద్ద సమస్య ఎదురైనా నాకది సమస్యగానే ఉండేది కాదు. అంతెందుకు పుట్టి బుద్దెరిగాక డల్‌గా ఉండడమన్నదే నాకు తెలియదు. ఎందుకంటే అందుక్కారణం నువ్వు. నువ్వెప్పుడూ మా వెనకాలే ఉండేదానివి. మేమే నీ లోకం. మేమే నీకు సర్వం. నీ హృదయమంతటితో మమ్మల్ని ప్రేమించేదానివి!

నేనెప్పుడూ ఎవరి మీదా ఆధారపడింది లేదు. ఎవరి సాయమూ కోరింది లేదు. ఆ అవసరమే నువ్వెప్పుడూ మాకు రానివ్వలేదు. నువ్వు నాలో సగమై ఉండేదానివి. నువ్వు నాకు అమ్మవు మాత్రమే కాదు. నా హృదయానివి. నా మనస్సాక్షివి. నా బెస్ట్ ఫ్రెండ్‌వి!

నీకు ఇవ్వడం తప్పు, తీసుకోవడమన్నది తెలియదు. జీవితమంతా ఇవ్వడంలోనే ఆనందం పొందిన అమృత మూర్తివి. నువ్వు మాకు పంచిన ప్రేమలో ఏ కొంచెమైనా నీకు తిరిగి ఇచ్చే రోజు కోసం నేను ఎంతాగానో తపించిపోయాను. కానీ నువ్వు మాకు ఆ అవకాశం ఇవ్వనే లేదుణ!

ఊహ తెలిసినప్పట్నుంచి నీ గురించి గొప్పగా వింటూ, నీ గొప్పదనాన్ని కళ్లప్పగించి చూస్తూ.. గర్వంతో ఉప్పొంగిపోతూ పెరిగిన నేను.. నువ్వు కూడా నన్ను చూసి ఎంతోకొంత గర్వపడేలా చేయాలని ఎంతో ఆశపడ్డాను. నువ్వు ఆ అవకాశాన్ని కూడా నాకు ఇవ్వలేదు!

కానీ ఇక నుంచి నేను ప్రతి రోజూ నిద్ర లేచేది ఒకే ఒక్క ఆశతో, ఆశయంతో. 'శ్రీదేవి కూతురు' అని నీ అభిమానులంతా గర్వపడే స్థాయికి చేరుకోవాలనే తపనతోనే నేను నిద్ర లేస్తాను. ఆరోజు నువ్వు నా పక్కనే ఉండి చూస్తావని, గర్వపడతావని.. నమ్మకం ఉంది. ఎప్పుడూ నా పక్కనే ఉంటూ.. చిన్నప్పుడు నా వేలు పట్టుకొని నడిపించినట్లుగానే ఇకముందు కూడా నన్ను నడిపిస్తావనే ఆశ ఉంది!

కొందరు అనుకుంటున్నట్లుగా.. నువ్వెక్కడికీ వెళ్లలేదు. మాతోనే ఉన్నావు. నాతో, ఖుషీ (శ్రీదేవి చిన్న కూతురు)తో, నాన్నతో, నీ ఫ్యాన్స్‌తో..! నువ్వు వదిలి వెళ్లిన ముద్రలు చెరిగిపోయేవి కావు. నీ జ్ఞాపకాలు ఎప్పటికీ తరగవు. అవి చాలు మమ్మల్ని ముందుకు నడిపించడానికి!!

నా సర్వస్వమైన నిన్ను.. నేను ఎప్పటికీ నా హృదయమంతటితో ప్రేమిస్తూనే ఉంటాను.. ధ్యానిస్తూనే ఉంటాను. స్మరిస్తూనే ఉంటాను!!

-నీ.. జాన్వి





ఆటో డ్రైవర్ కూతురు... ప్రావిన్షియల్ సివిల్ సర్వీసెస్‌లో టాపర్

- ప్రావిన్షియల్ సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో టాప్
- పూనంకు టీమిండియా మాజీ క్రికెటర్ లక్ష్మణ్ కంగ్రాట్స్
- సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్న అభినందనలు

డెహ్రాడూన్ : ఉత్తరాఖండ్ రాజధాని డెహ్రాడూన్‌కు చెందిన ఆమె పేరు పూనం తోడి. ఆమె ఓ సాదా సీదా ఆటో డ్రైవర్ కుమార్తె. అయితేనేం పట్టుదల ఉంటే సాధ్యం కానిది లేదని ఆమె నిరూపించింది. తన తండ్రి ప్రోత్సాహంతో 2016లో డెహ్రాడూన్‌లో నిర్వహించిన ప్రావిన్షియల్ సివిల్ సర్వీసెస్ (పీసీఎస్-జుడీషియల్) పరీక్షల్లో టాపర్‌గా నిలిచింది. గురువారం విడుదలైన ఫలితాల్లో తమ కుమార్తె అగ్ర స్థానంలో నిలిచిందని తెలియగానే ఆ తల్లిదండ్రుల ముఖాలు మతాబుల్లా వెలిగిపోయాయి. ఈ విషయం తెలుసుకున్న టీమిండియా మాజీ క్రికెటర్ వీవీఎస్ లక్ష్మణ్ ఆమెపై ప్రశంసలు కురిపించారు. పూనం విజయానికి గర్వపడుతున్నట్లు ట్వీట్ చేశారు. పూనంతో పాటు ఆమె ఆశయ సాధనకు ఆటంకాలు రాకుండా వెన్నంటే ఉండి ముందుకు నడిపించిన ఆమె తల్లిదండ్రులను కూడా ఆయన మెచ్చుకున్నారు. ఆమె అందరికీ నిజమైన ప్రేరణ అని లక్ష్మణ్ కొనియాడారు. ఆయనతో పాటు సోషల్ మీడియాలో నెటిజన్లు ఆమెను 'అభినందన'ల ట్వీట్లతో ముంచెత్తుతున్నారు.

త్రిపురలో గెలిచాం..కర్నాటకలో విజయం దిశగా కృషి

- భారతీయ జనతా పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా
- మేఘాలయలోనూ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం : రిజిజు
- త్రిపురలో ఊహించని స్థానాల్లో కూడా గెలుస్తున్నాం : రామ్ మాధవ్
- 'వామపక్ష ముక్త్ భారత్' కూడా సక్సెస్ : రవి శంకర్ ప్రసాద్
- మాణిక్! వెళ్లి ఎక్కడైనా తలదాచుకో: బీజేపీ నేత హిమంత బిశ్వా
- మేఘాలయ మాదే: కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అహ్మద్ పటేల్
- హుటాహుటిని మేఘాలయ బయలుదేరిన నేతలు
- ఓటమిపై స్పందించిన సీపీఎం

న్యూఢిల్లీ : త్రిపురలో భారతీయ జనతా పార్టీ 44 స్థానాల్లో విజయం సాధించింది. ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న సీపీఎం కూటమి మాత్రం 15 స్థానాల్లో మాత్రమే గెలిచింది. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా మీడియాతో మాట్లాడుతూ, ఈ విజయాన్ని కార్యకర్తల విజయంగా అభివర్ణించారు. ఈశాన్య రాష్ట్రాల్లో బీజేపీ విజయం నవ శకానికి నాంది అని అన్నారు. మేఘాలయా, నాగాలాండ్, త్రిపుర రాష్ట్రాల కార్యకర్తలకు అభినందనలు తెలుపుతున్నట్లు అమిత్ షా పేర్కొన్నారు. త్రిపురలో 2013లో తమకు 1.3 శాతం వోట్లు మాత్రమే లభించాయని అన్నారు. ఇప్పుడు అదే రాష్ట్రంలో 45 స్థానాల్లో గెలుస్తున్నామని చెప్పారు. ఇదే ఉత్సాహంతో త్వరలో ఎన్నికలు జరగబోయే కర్నాటకలోనూ భారీ విజయం సాధించేందుకు ముందుకు వెళుతున్నామని అమిత్ షా చెప్పారు. మూడు ఈశాన్య రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెలువడ్డాయి. నాగాలాండ్, మేఘాలయ, త్రిపుర మూడు రాష్ట్రాల్లోనూ భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు విశ్వాసం వ్యక్తం చేశారు. మేఘాలయాలో కూడా తామే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని కేంద్ర మంత్రి కిరణ్ రిజుజు తెలిపారు. రాష్ట్రంలో బిజెపి, యూడీపీ, ఎన్‌పీపీలతో కలసి ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని వెల్లడించారు. ఇక్కడ ప్రభుత్వం ఏర్పాటు చేయడానికి కనీస మెజారిటీ స్థానాల సంఖ్య 31. ఈశాన్య రాష్ట్రాల్లో పాగా కోసం బిజెపి తీవ్రంగా ప్రయత్నిస్తోంది. అలాగే నాగాలాండ్‌లోనూ బిజెపి జోరు కొనసాగుతోంది. 2013 ఎన్నికల్లో త్రిపురలో కనీసం ఒక్క సీటు కూడా గెల్చుకోని బీజేపీ ఈసారి చరిత్ర నెలకొల్పింది. గత ఐదు పర్యాయాలు వామపక్షానికి కంచుకోటగా ఉన్న త్రిపురలో బీజేపీ స్పష్టమైన ఆధిక్యాన్ని ప్రదర్శిస్తోంది. త్రిపురలో బీజేపీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఆ పార్టీ నేత రామ్ మాధవ్ తెలిపారు. త్రిపురలో తాము ఊహించని స్థానాల్లో కూడా ఆధిక్యంలోకి వస్తున్నామని ఆయన అన్నారు. మెజారిటీ స్థానాల్లో స్పష్టమైన ఆధిక్యం కనబరచడంతో బీజేపీ కార్యాలయాల్లో సందడి నెలకొంది. తుది ఫలితాల కోసం చూడకుండానే బీజేపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. ఈ విషయంపై కేంద్ర న్యాయ శాఖ మంత్రి రవి శంకర్ ప్రసాద్ మీడియాతో మాట్లాడుతూ హర్షం వ్యక్తం చేశారు. దేశంలో 'కాంగ్రెస్ ముక్త్ భారత్'తో పాటు 'వామపక్ష ముక్త్ భారత్' కూడా సక్సెస్ అవుతుందని వ్యాఖ్యానించారు. ఇక ఈశాన్య భారతమంతా బీజేపీతోనే ఉందని ఆయన అన్నారు. అప్పట్లో తాము 'కాంగ్రెస్ ముక్త్ భారత్' అని పిలుపు ఇచ్చామని, ప్రస్తుతం 'వామపక్ష ముక్త్ భారత్' కూడా ఎంతో దూరంలో లేదని జోస్యం చెప్పారు. త్రిపురలో బీజేపీ కూటమి ఘన విజయం దిశగా అడుగులు వేస్తుండడంతో ముఖ్యమంత్రి మాణిక్ సర్కార్‌పై బీజేపీ నేతలు వ్యంగ్యాస్త్రాలు సంధించడం మొదలుపెట్టారు. ఈ క్రమంలో మాణిక్ రాష్ట్రాన్ని విడిచి వెళ్లిపోవడం ఉత్తమమంటూ బీజేపీ నేత హిమంత బిశ్వా ఎద్దేవా చేశారు. శనివారం అగర్తలాలో బీజేపీ విజయోత్సవ ర్యాలీలో బిశ్వా పాల్గొన్నారు. 'మాణిక్ సర్కార్ కావాలంటే ఆశ్రయం కోసం పశ్చిమ బెంగాల్, కేరళ, చివరకు పొరుగున ఉన్న బంగ్లాదేశ్‌కైనా వెళ్లవచ్చు. ప్రస్తుతం ఆయన ముందు ఈ మూడు ఆప్షన్లు మాత్రమే ఉన్నాయి. ఎంచుకునే అవకాశం కూడా ఆయనకే ఇస్తున్నాం' అంటూ వ్యాఖ్యలు చేశారు. గతంలోనే ఆయన ఎన్నికల తరువాత మాణిక్‌ను బంగ్లాదేశ్‌కు సాగనంపుతానని ఆయన వ్యాఖ్యానించిన విషయం తెలిసిందే. సుమారు పాతికేళ్ల అధికారంలో కొనసాగిన వామపక్ష ప్రభుత్వాన్ని పక్కన పెట్టి త్రిపుర ప్రజలు బీజేపీ- ఐపీఎఫ్‌టీకి పట్టం కట్టిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ ఈశాన్య రాష్ట్రాల్లోని త్రిపుర, నాగాలాండ్‌లో ఓటమిని అంగీకరించింది. ఓటమికి కారణాలపై విశ్లేషించి పార్టీని మరింత బలంగా పని చేసేందుకు తగిన చర్యలు తీసుకుంటామని



కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత అహ్మద్ పటేల్ అన్నారు. గతంలో నాగాలాండ్‌లో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది స్థానాలు గెలుచుకోగా ఈసారి కనీసం ఖాతా కూడా తెరవలేదు. ఇక త్రిపురలో గతంలో 10 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ ఇక్కడ కూడా ఖాతా తెరవలేకపోయింది. అయితే, మేఘాలయలో మాత్రం 2013లో 28 స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్ ఈసారి మాత్రం 21 స్థానాలతో సరి పెట్టుకుంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస తరఫున అహ్మద్ పటేల్ అధికారిక ప్రకటన చేశారు. 'మేఘాలయలో మాకు స్పష్టమైన మెజారిటీ ఉంది. త్రిపుర, నాగాలాండ్‌లో మాత్రం ఓడిపోయాం' అని ఆయన చెప్పారు. ఇక ఓ పక్క ఎన్నికల కౌంటింగ్ జరుగుతుంటే రాహుల్ గాంధీ విదేశాలకు వెళతారా అని బీజేపీ నేత, కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ చేసిన విమర్శలపై అహ్మద్ పటేల్ స్పందించారు. ఆయన అనవసరంగా మాట్లాడుతున్నారని పటేల్ అంటూ, ఎవరైనా వారి అమ్మమ్మ దగ్గరకు వెళితే నేరం అవుతుందా అని ప్రశ్నించారు. అలాంటి వ్యాఖ్యలు చేయడం గిరిరాజ్ ప్రవృత్తిని బయటపెట్టుకోవడం తప్ప మరొకటి కాదని పటేల్ ప్రతిదాడి చేశారు.మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు హంగ్ దిశగా సాగాయి. ఈ నేపథ్యంలో ఆ పార్టీ అధిష్ఠానం అప్రమత్తమైంది. రాష్ట్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసే దిశగా పావులు కదుపుతోంది. దీనికి సరైన మద్దతును కూడగట్టే క్రమంలో ఆ పార్టీ కీలక నేతలు అహ్మద్ పటేల్, కమల్ నాథ్ మేఘాలయ బయలుదేరారు. గెలుపొందిన స్వతంత్ర అభ్యర్థులతో వారు మంతనాలు సాగించనున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో గోవా, మణిపూర్ రాష్ట్రాల్లో కూడా కాంగ్రెస్ పెద్ద పార్టీగా అవతరించింది. అయితే, సకాలంలో ఇతరుల మద్దతు కూడగట్టలేకపోవడంతో అధికారానికి దూరమైంది. దీనిని దృష్టిలో ఉంచుకున్న కాంగ్రెస్ అధిష్ఠానం మేఘాలయ విషయంలో అప్రమత్తతతో వ్యవహరిస్తోంది. మేఘాలయలో ఎట్టి పరిస్థితుల్లోనూ అధికార పీఠాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో ఉంది. త్రిపుర ఎన్నికల ఓటమిపై సీపీఎం స్పందించింది. పార్టీ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడారు. బీజేపీ డబ్బు, అధికారాన్ని ఉపయోగించి వామపక్షేతర శక్తులను ఒక తాటిపైకి తీసుకువచ్చిందని, ఈ క్రమంలోనే అది విజయం సాధించిందని ఆయన పేర్కొన్నారు. డబ్బును భారీ స్థాయిలో పంచి బీజేపీ అనైతిక రాజకీయాలను ప్రదర్శించింది. 'సీపీఎం, కాంగ్రెస్ వ్యతిరేక వోట్లను తన వైపు తిప్పుకోవడంలో విజయం సాధించింది. అయినప్పటికీ వామపక్ష పార్టీ 45 శాతం వోటు బ్యాంకును సాధించింది. అందుకు త్రిపుర ప్రజలకు ధన్యవాదాలు' అని అన్నారు. అంతకు ముందు ఆయన ట్విట్టర్‌లో కూడా స్పందించారు. త్రిపుర వోటర్లు బీజేపీ- ఐపీటీఎఫ్ కూటమికి ప్రజలు పట్టం కట్టారని, 25 ఏళ్లుగా తమకు అవకాశం ఇచ్చిన ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు. అయితే బీజేపీ మోసపూరిత రాజకీయాలను ప్రశ్నించడం మాత్రం తాము ఆపబోమని, దేశవ్యాప్తంగా బీజేపీ- ఆరెస్సెస్ వ్యతిరేక విధానాలపై పోరాటం చేస్తామని ఆయన వెల్లడించారు.

త్రిపురలో బీటలువారిన కమ్యూనిస్టుల కంచుకోట

అగర్తలా : త్రిపుర, నాగాలాండ్, మేఘాలయ అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్ కొనసాగుతోంది. త్రిపురలో ఉత్కంఠభరిత ట్రెండ్స్ వెలువడుతున్నాయి. కమ్యూనిస్టుల కంచు కోట అయిన త్రిపురలో కాషాయ జెండా రెపరెపలాడుతోంది. బీజేపీ దెబ్బకు కమ్యూనిస్టుల కంచు కోట బద్దలవుతోంది. మొత్తం 59 స్థానాలకు ఎన్నికలు జరిగిన త్రిపురలో బీజేపీ 35 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. సీపీఎం 24 స్థానాల్లో ముందంజలో ఉండగా కాంగ్రెస్ పార్టీ ఒక్క స్థానంలో కూడా ఆధిక్యతను సాధించకుండా డీలా పడింది. త్రిపుర తాజా ట్రెండ్స్‌తో బీజేపీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మాట్లాడుతూ, ఈ ఎన్నికల ఫలితాలు ఈశాన్య రాష్ట్రాలకు సంబంధించి మొత్తం రాజకీయ ముఖచిత్రాన్నే మార్చివేస్తాయని అన్నారు. 2013 ఎన్నికల్లో త్రిపురలో బీజేపీకి ఒక్క సీటు కూడా లేకపోవడం గమనార్హం.

రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ పార్టీకి 'సున్నా'

న్యూఢిల్లీ : మూడు ఈశాన్య రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో బీజేపీ హవా కొనసాగుతోంది. త్రివుర, నాగాలాండ్‌లలో బీజేపీ కూటమి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు అవసరమైన స్పష్టమైన ఆధిక్యత దిశగా దూసుకుపోతోంది. త్రిపురలో 59 స్థానాలకు గాను 41 స్థానాల్లో బీజేపీ కూటమి ఆధిక్యంలో ఉంది. గత ఎన్నికల్లో త్రిపురలో బీజేపీకి ప్రాతినిధ్యమే లేకపోవడం గమనార్హం. నాగాలాండ్‌లో 60 స్థానాలు ఉండగా ఎన్డీపీపీ కూటమి 32 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. ఈ కూటమిలో భాగస్వామిగా ఉన్న బీజేపీ 11 స్థానాల్లో ఆధిక్యంలో కొనసాగుతోంది. గత ఎన్నికల్లో ఈ రాష్ట్రంలో బీజేపీ ఒక్క స్థానంలో మాత్రమే గెలిచింది. కాంగ్రెస్ విషయానికి వస్తే త్రిపుర, నాగాలాండ్ రాష్ట్రాల్లో పార్టీ పరిస్థితి చాలా దారుణంగా ఉంది. ఒక్క స్థానంలో కూడా ఆధిపత్యాన్ని కొనసాగించలేక చతికిల పడింది. గత ఎన్నికల్లో త్రిపురలో 10 స్థానాల్లో గెలిచిన కాంగ్రెస్ ఇప్పుడు ఒక్క స్థానాన్ని కూడా గెలవలేని పరిస్థితి ఉంది. నాగాలాండ్‌లో తనకు ఉన్న 8 సిట్టింగ్ స్థానాలను కూడా కాంగ్రెస్ కోల్పోనున్నది. మేఘాలయలో మాత్రం 59 స్థానాలకు గాను 24 స్థానాల్లో ఆధిక్యంలో ఉంది. గతంతో పోలిస్తే ఇక్కడ కూడా నాలుగు స్థానాలు మైనస్సే.

హైదరాబాద్‌లో నేడు భారీగా 'పీపీపీ... డుండుండుం'...

- ఒక్కటి కానున్న 50 వేల జంటలు!
- నేడు ఒక్క రోజే 20 ముహూర్తాలు
- కల్యాణకాంతులు సంతరించుకున్న భాగ్యనగరం
- అన్నింటికీ ఫుల్ డిమాండ్

హైదరాబాద్ : ఫాల్గుణ మాసం.. ఆదివారం.. కృష్ణ పక్షం, తదియ.. వివాహానికి ఇంత కంటే శుభ ముహూర్తం ఉండదేమో! ఆదివారం ఈ శుభముహూర్తం రోజున ఒక్కటయ్యేందుకు వేలాది జంటలు ఎదురుచూస్తున్నాయి. ఒక్క భాగ్యనగరంలోనే 50 వేల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఇప్పటికే కల్యాణ మండపాలు, హోటళ్లు, ఫంక్షన్ హాళ్లు బుక్ అయిపోగా వధూవరుల లోగిళ్లు కల్యాణ కాంతులు సంతరించుకున్నాయి. ఇక, పెళ్లిళ్లకు హాజరయ్యేందుకు వచ్చే వారితో నగరం బిజీగా మారింది. గత మూడు నెలలుగా సరైన ముహూర్తాలు లేకపోవడం, శ్రావణంలో రెండు మూడు, కార్తీక మాసంలో రెండు ముహూర్తాలే ఉండడంతో మార్చిలోనే కానిచ్చేయాలని చాలా మంది భావిస్తున్నారు. మంచి ముహూర్తం కోసం ఎదురుచూస్తున్న జంటలకు



ఆదివారం ముహూర్తం బాగా కలసివచ్చింది. ఈ ముహూర్తం అన్ని రాశులు, నక్షత్రాల వారికి కలసి వస్తుందని, లగ్న బలం బాగుందని తెలంగాణ అర్చక సమితి నగర కార్యదర్శి రఘుచరన్ శర్మ తెలిపారు. తెల్లవారు జామున, ఉదయం, సాయంత్రం, రాత్రి వేళల్లో ఆదివారం ఒక్క రోజే 20 వరకు ముహూర్తాలు ఉన్నట్టు ఆయన వివరించారు. 5న సోమవారం కూడా నగరంలో మరి 30 వేల పెళ్లిళ్లు జరగనున్నాయి. ఇలా ఒకే రోజు వేలాది పెళ్లిళ్లు జరగనుండడంతో వివాహ సంబంధిత పనులకు అన్నింటికీ విపరీతమైన డిమాండ్ ఏర్పడింది. పూలు, షామియానాల నుంచి కూరగాయలు, పెళ్లి మండపాలు, వేదికలకు అలంకరించే పూలు, డెకరేటర్లు, వంట చేసే వారు... ఇలా అందరికీ, అన్నింటికీ డిమాండ్ ఏర్పడింది. పూల ధరలు రెట్టింపు అయ్యాయి. వంట సహాయకులకు గతంలో రోజుకు రూ. 800 వరకు చెల్లించేవారు. ఇప్పుడు రూ. 2 వేలు లేకుండా రాబోమని తెగేసి చెప్పేస్తున్నారు. సంపన్నులు ఈవెంట్ మేనేజ్‌మెంట్ల చుట్టూ తిరుగుతున్నారు. థీమ్ మ్యారేజీల కోసం రూ. 30 లక్షల వరకు ఖర్చు చేసేందుకు సిద్ధమవుతున్నారు. అయినా, ఆది, సోమవారాల్లో ఖాళీ లేదంటూ ఈవెంట్ మేనేజర్లు చేతులెత్తేస్తున్నారు. ట్రావెల్స్ బస్సులు, వాహనాలు కూడా పెళ్లిళ్లకు బుక్ అయిపోయాయి. ఖరీదైన కార్లకు డిమాండ్ ఉండడంతో బెంగళూరు, చెన్నై నుంచి ప్రత్యేకంగా తెప్పిస్తున్నట్టు నగరంలోని ట్రావెల్ ఏజెన్సీల వారు చెబుతున్నారు. సాధారణ రోజుల్లో 200 దాటని బుకింగ్‌లు ఆదివారానికి మాత్రం 650 అయినట్టు తెలిపారు.

ఢిల్లీలో మొదలైన ప్రత్యేక హోదా నిరసన కార్యక్రమాలు



న్యూఢిల్లీ : ఏపీకి ప్రత్యేక హోదా సాధించడమే లక్ష్యంగా దేశ రాజధాని ఢిల్లీలో అప్పుడే నిరసన కార్యక్రమాలు మొదలయ్యాయి. ప్రత్యేక హోదా సాధన కమిటీ ఢిల్లీలో నిరసన కార్యక్రమాలను మొదలు పెట్టింది. ప్రత్యేక హోదా ఇవ్వాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించింది. ప్రత్యేక హోదా ఆంధ్రుల హక్కు అంటూ ఏపీ భవన్ వద్ద ప్రత్యేక హోదా సాధన సమితి, రాజకీయేతర జేఏసీ ఆందోళన చేపట్టాయి. హోదాపై సరైన రీతిలో స్పందించకపోతే కేంద్ర మంత్రులు, ఎంపీల ఇళ్లను ముట్టడిస్తామని ఈ సందర్భంగా నేతలు హెచ్చరించారు. విభజన హామీలు అన్నింటినీ నెరవేర్చాలని, రాయలసీమ, ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలని జేఏసీ నేతలు డిమాండ్ చేశారు.

'ఆయన హృదయం, మెదడు చిన్నవి'



లక్నో : మజ్లిస్ పార్టీ అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీపై ఉత్తర ప్రదేశ్ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సోఫియా అహ్మద్ మండిపడ్డారు. 'ఆయన హృదయం చిన్నది. ఆయన మెదడు కూడా చిన్నదే.కానీ పెద్ద నోరు మాత్రం ఉంది. ఉద్రిక్తతలను రాజేయడం, ప్రజలను తప్పుదోవ పట్టించడమే ఆయన చేసే పని' అని సోఫియా అహ్మద్ వ్యాఖ్యానించారు. ఉత్తర ప్రదేశ్ రాష్ట్రం అయోధ్యలో వివాదాస్పద స్థలంలోనే బాబ్రీ మసీదు కట్టి తీరుతామని, ఈ డిమాండ్‌ను ముస్లింలు వదిలి పెట్టరని అసదుద్దీన్ ఇటీవల వ్యాఖ్యానించారు. అలాగే, బాబ్రీ మసీదు అంశంపైనే ఆయన ఘాటుగా మాట్లాడారు. ఈ నేపథ్యంలో సోఫియా అహ్మద్ వాటికి కౌంటర్‌గా మాట్లాడారు. సోఫియా ట్రిపుల్ తలాక్ బాధితురాలు, బీజేపీ నేత కూడా.

అమ్మ కోసం మనసు మార్చుకున్న బాలుడు



శ్రీనగర్ : కాశ్మీర్‌లో ఉగ్రవాదం వైపు మొగ్గు చూపి ఇంటి నుంచి పారిపోయిన ఓ బాలుడు తన తల్లి వినతి మేరకు తిరిగి ఇంటికి చేరుకున్నాడు. తల్లి కోసం అతను సన్మార్గంలో నడిచేందుకు నిర్ణయించుకున్నాడని సీనియర్ పోలీసు అధికారి ఒకరు తెలిపారు. తల్లి బాధను అర్థం చేసుకుని మరో బాలుడు హింసా మార్గాన్ని విడిచిపెట్టి తిరిగి ఇంటికి చేరుకున్నాడు అని డీజీపీ ఎస్‌పీ వాయిద్ ట్వీట్ చేశారు. కుటుంబమంతా సంతోషంగా తిరిగి కలసి మెలసి ఉండాలని ఆయన మరో ట్వీట్‌లో ఆకాంక్షించారు. అయితే ,సదరు బాలుడి భవిష్యత్ దృష్ట్యా అతని పేరు, వయసు తదితర వివరాలను మాత్రం ఆయన బహిర్గతం చేయలేదు. కాగా, 2017లో ఉగ్రవాదానికి ఆకర్షితులై ఇంటి నుంచి వెళ్లిపోయిన నలుగురు కాశ్మీరీ యువకులు ఆ మార్గాన్ని వీడి జనజీవన స్రవంతిలోకి తిరిగి చేరుకున్నారని ఆయన చెప్పారు.

రక్తమోడిన బుర్కినా ఫాసో



వాగడుగు : ఆఫ్రికన్ దేశం బుర్కినా ఫాసో రాజధాని వాగడుగు రక్తసిక్తమైంది. ఇస్లామిక్ ఉగ్రవాదులు జరిపిన దాడిలో 28 మంది ప్రాణాలు కోల్పోయారు. ఫ్రెంచ్ రాయబార కార్యాలయం, మిలిటరీ హెడ్‌క్వార్టర్స్ లక్ష్యంగా ఈ దాడులు జరిగాయి. 8 మంది మృతి చెందినట్టు అధికారులు చెబుతున్నా మృతుల సంఖ్య 28కి పైనే ఉండవచ్చని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. 80 మందికి పైగా గాయపడ్డారు. భద్రతా దళాల ఎదురుకాల్పుల్లో దాడిలో పాల్గొన్న మొత్తం 8 మంది ఉగ్రవాదులు హతమయ్యారు. ఇది ఉగ్ర దాడేనని బుర్కినా ఫాసో ప్రభుత్వం ప్రకటించింది. ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాదులు ఈ దేశంలో దాడి చేయడం 2016 నుంచి మూడోసారి. తాజా దాడికి ఇప్పటి వరకు ఏ ఉగ్రవాద సంస్థ కూడా బాధ్యత ప్రకటించలేదు. ఎంబసీ అధికారులు అంతా క్షేమంగా ఉన్నారని, ఎవరికీ ఎటువంటి గాయాలూ కాలేదని ఫ్రెంచ్ విదేశాంగ శాఖ మంత్రి జీన్-వెస్‌లీ డ్రియన్ తెలిపారు.


ఎర్రగా మారిపోతున్న తమిళనాడు చెరువులు

- టమాటాలను చెరువుల్లో పారబోస్తున్న రైతులు
- తమిళనాడులో పెరిగిన టమాటా దిగుబడి
- రూ. 20 నుంచి రూ. 2కి పడిపోయిన కిలో ధర
- మరో దారి లేక చెరువుల్లో పారబోస్తున్న రైతులు



చెన్నై : తమిళనాడులోని చెరువులు ఎర్రగా మారిపోతున్నాయి. రైతులు తాము కష్టపడి పండించిన తాజా టమాటాలను తీసుకువెళ్లి చెరువుల్లో డంప్ చేస్తున్నారు. కిలో టమాటాల ధర రూ. 20 నుంచి ఒక్కసారిగా రెండు రూపాయ లకు పడిపోవడమే ఇందుకు కారణం. రాయకొట్టై, కృష్ణగిరి జిల్లాలతో పాటు సేలంలోని వేలప్పడి టమాటా మార్కెట్‌కు ప్రసిద్ధి. ఇప్పుడిక్కడి రైతులు సమీపం లోని చెరువుల్లో టమాటాలను పారబోస్తున్నారు. కనీస పెట్టుబడి కూడా రాకపో వడం, మార్కెట్లో కిలోకు రూపాయి, రెండు రూపాయలు పలుకుతుండడంతో ఆవేదన చెందిన రైతులు మరో మార్గం లేక ఇలా చేస్తున్నట్టు తమిళ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ధీవ సిగమాని తెలిపారు. తక్కువ సమయంలో దిగు బడి వచ్చే టమాటా పంటను రైతులు అందరూ ఒకేసారి ఎంచుకోవడంతో దిగు బడి ఎక్కువై ఈ పరిస్థితి ఉత్పన్నమైనట్టు ఆయన వివరించారు. ఈ ప్రాంతంలో చెరకు, అరటి, చింత వంటి దీర్ఘ కాలంలో దిగుబడి వచ్చే పంటలను పండించే అలవాటు లేదని ఆయన పేర్కొన్నారు. అందరూ టమాటా పంటనే ఎంచుకోవడంతో దిగుబడి పెరిగి ధర తగ్గి చివరికి పారబోయాల్సిన పరిస్థితి వచ్చిందని సిగమాని ఆవేదన వ్యక్తం చేశారు. టమాటా పంటతో తీవ్రంగా నష్టపోయిన రైతులను కేంద్రం ఆదుకోవాలని అన్నా డీఎంకే అధికార ప్రతినిధి కేసీ పళనిస్వామి కోరారు. ఇందుకోసం ప్రత్యేకంగా జాతీయ విధానాన్ని తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు.

పుణె అల్లర్ల నిందితుడిని పద్మశ్రీకి సిఫారసు చేసిన మహారాష్ట్ర ప్రభుత్వం



ముంబయి : భీమా- కొరెగావ్ అల్లర్ల కేసులో నిందితుడైన సంగ్లికి చెందిన రైట్ వింగ్ నేత మనోహర్ అలియాస్ శాంభాజీ భిడేను మహారాష్ట్ర ప్రభుత్వం పద్మ అవార్డు కోసం సిఫారసు చేయడం చర్చనీయమైంది. పది మంది సీనియర్ మంత్రులతో కూడిన హై పవర్ కమిటీ భిడేను పద్మశ్రీ అవార్డు కోసం సిఫారసు చేస్తూ నిర్ణయం తీసుకుంది. అయితే, ఇందుకు సంబంధించిన పత్రాలు ఇంకా ప్రభుత్వం వద్దకు చేరుకోలేదు. సమాచార హక్కు చట్టం కింద ఈ విషయం వెలుగులోకి వచ్చింది. 84 ఏళ్ల భిడే అలియాస్ భిడే గురూజీ ఆది నుంచీ వివాదాస్పద నేత. మేవార్ సైన్యానికి నివాళులు అర్పించేందుకు వచ్చిన దళితులపై దాడి చేసిన కేసులో భిడేతో పాటు రైట్ వింగ్‌కు చెందిన మరో నేత మిలింద్ ఎక్బోటేపై ఎఫ్ఐఆర్ నమోదైంది. సంగ్లి జిల్లాలోని మిరాజ్- సంగ్లిలో జరిగిన గణపతి నిమజ్జనోత్సవంలో మత ఘర్షణలు రేకెత్తించారని భిడేపై మరో కేసు కూడా ఉంది. 2008లో 'జోధా అక్బర్' సినిమా విడుదలను నిరసిస్తూ చేపట్టిన ఆందోళనలో థియేటర్లను దోచుకున్న కేసు కూడా అతడిపై నమోదైంది. ఇన్ని కేసులు ఉన్న ఓ నిందితుడిని పద్మశ్రీ పౌర పురస్కారానికి సిఫారసు చేయడంపై సర్వత్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

'అమెరికానే అంతర్జాతీయ ఉగ్రవాది'


ఇస్లామాబాద్ : అంతర్జాతీయ ఉగ్రవాది, ముంబయి పేలుళ్ల సూత్రధారి హాఫీజ్ సయీద్ అమెరికాపై సంచలన ఆరోపణలతో విరుచుకుపడ్డాడు. అసలు అమెరికానే ప్రపంచంలో అతిపెద్ద ఉగ్రవాది అని, దాని ద్వారానే ప్రపంచానికి పెను ముప్పు పొంచి ఉందని హాఫీజ్ చెబుతున్నాడు. గృహ నిర్బంధం నుంచి విముక్తి పొందిన తరువాత పాక్ అతనిపై ఆంక్షలు విధించింది. అయినప్పటికీ శుక్రవారం సెర్మోన్‌లో నిర్వహించిన ఓ బహిరంగ సభకు హాజరై హాఫీజ్ ప్రసంగించాడు. ఈ క్రమంలో అమెరికాతో పాటు పాక్ పాలకులపైనా విరుచుకుపడ్డాడు.

అమెరికా ఉగ్రవాద రాజ్యం

'శాంతి స్థాపన పేరిట యుద్ధాలు, దాడులు చేస్తూ లక్షల మంది ప్రజల ప్రాణాలను తీస్తున్న అమెరికానే అసలైన ఉగ్రవాది. పాక్ గడ్డ నుంచే అఫ్ఘనిస్తాన్‌పై అమెరికా దళాలు డ్రోన్ల దాడులతో విరుచుకుపడ్డాయి. తీరా ఓటమి పాలు కావడంతో పాక్‌పై ఆ నెపం నెట్టేసి ఆర్థిక సాయంపై ఆంక్షలు విధించారు. చివరకు అఫ్ఘన్ ఉగ్ర సంస్థలకు సంధి కోసం అమెరికా ఆహ్వానం పంపింది. అలాంటి వారి ముందు పాకిస్తాన్ మోకరిల్లుతోంది. వారు ఇచ్చే ఆర్థిక సాయం కోసం ఎఫ్ఏటీఎఫ్ (ఫైనాన్షియల్ యాక్షన్ టాస్క్ ఫోర్స్) సమావేశంలో నేను నిర్వహించే సంస్థలను ఉగ్ర సంస్థలుగా తీర్మానించే ప్రయత్నం చేయబోతున్నారు. కానీ, ఆ ప్రయత్నం ఫలించదు. ఎఫ్ఐఎఫ్ వంటి ట్రస్ట్‌ల ద్వారా సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాను. జమాత్- ఉద్- దావా (జేయూడీ) ద్వారా కాశ్మీర్ స్వేచ్ఛ కోసం నేను పోరాడుతున్నాను. అలాంటి నన్ను కట్టడి చేయాలని అమెరికా ఆదేశించడవేమిటి? దానిని పాక్ అమలు చేయాలని చూడడమేమిటి? నా రాజకీయ ఎదుగుదలను ఓర్వలేని కొందరు పాక్ పాలకులు అందుకు సహకరిస్తున్నారు. నా రాజకీయ విభాగం జమాత్- ఉద్- దావా ఆస్తులు జప్తు చేయాలని ఆదేశిస్తున్నారు. అసలు వారికి ఆ హక్కులు ఉన్నాయా?' అని హాఫీజ్ అన్నాడు. తమ సంస్థలు ఉగ్ర సంస్థలు కాదన్న విషయం ప్రపంచానికి తెలియజేసేలా పోరాటం చేస్తానని జైషే మహ్మద్ ఉగ్రవాద సంస్థ సహ వ్యవస్థాపకుడైన హాఫీజ్ చెప్పుకొచ్చాడు.

అల్లాను వ్యతిరేకించే వారంతా శత్రువులే

అల్లాను, ఇస్లాంను వ్యతిరేకించే వారంతా పాకిస్తాన్‌కు శత్రువులేనని హాఫీజ్ పేర్కొన్నాడు. ఈ విషయంలో చైనా, టర్కీలకు బానిసత్వం చేయడం ఆపి వాటికి దూరంగా ఉండాలని పాక్ ప్రభుత్వానికి అతను సూచిస్తున్నాడు. ఆపద సమయంలో అల్లా తప్ప వారు ఎవ్వరూ పాక్‌ను ఆదుకోలేరని అంటున్నాడు. క్రైస్తవులు, అమెరికన్లు, హిందువులు ఇలా.. అందరినీ శత్రువులుగానే భావించాలని



ప్రజలను హాఫీజ్ కోరాడు. కొసమెరుపు... ఓ పక్క హాఫీజ్ సయీద్, అతని సంస్థలపై ఆంక్షలు విధించినట్లు ప్రకటించిన ప్రభుత్వం.. అవి యథాతథంగా కొనసాగుతున్నా అడ్డుకోకపోవడం విశేషం. పైగా హాఫీజ్ నిర్వహించే రాజకీయ ర్యాలీలు, సమావేశాలకు అనుమతులు ఇస్తూ.. భద్రత కల్పించడం గమనార్హం.

ఎన్‌కౌంటర్లో చనిపోయింది వీరే



హైదరాబాద్ : దండకారణ్యంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 10 మంది మావో యిస్టులు చనిపోయిన సంగతి తెలిసిందే. మరణించిన మావోయిస్టుల వివరాలను పోలీ సులు వెల్లడించారు. చనిపోయిన వారిలో ఒకరు తెలంగాణకు చెందినవారు కాగా, మిగిలిన వారంతా ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారు. మృతుల్లో ఏడుగురు మహిళలు, ముగ్గురు పురుషులు ఉన్నారు. తెలంగాణకు చెందిన మావోయిస్టు పేరు స్వామి అలియాస్ ప్రభాకర్. వరంగల్ జిల్లా హన్మకొండ మండలం రాంపూర్ గ్రామానికి చెందినవాడు. బీఏ, బీఈడీ చదివిన ప్రభాకర్ 14 సంవత్సరాలుగా మావోయిస్టుగా పని చేస్తున్నారు. మిగిలిన మృతుల్లో రమే (వీరాపురం), బుద్రి (సింగం), కోసి (రంగాయిగూడెం), కమల (పశ్చిమ బస్తర్), రత్న (బిజాపూర్), సుక్కి (గంగ్లూర్), ఐతు (తిప్పాపురం), సోంబి (తిప్పాపురం), మల్లేష్ (ఇంద్రావతి) ఉన్నట్టు పోలీసులు తెలిపారు.

ఆదిలోనే బంగ్లాకు ఎదురుదెబ్బ ట్రై సిరీస్‌కు దూరమైన షకిబ్



ఢాకా : భారత్, శ్రీలంక జట్లతో ముక్కోణపు టీ20 సిరీస్‌లో తలపడబోయే బంగ్లాదేశ్‌కు ఆదిలోనే గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఈ ట్రై సిరీస్ నుంచి బంగ్లాదేశ్ ఆల్ రౌండర్, కీలక ఆటగాడు షకిబుల్ హసన్ గాయం కారణంగా వైదొలిగాడు. ప్రస్తుతం వేలి గాయంతో బాధపడుతున్న షకిబుల్.. ట్రై సిరీస్‌కు దూరం కానున్న విషయాన్ని బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు శనివారం ప్రకటించింది. ఇటీవల ఢాకాలో జరిగిన ముక్కోణపు వన్డే సిరస్‌లో గాయపడిన షకిబ్ ఉల్ హసన్ ట్వంటీ 20 ట్రై సిరీస్ నాటికి అందుబాటులోకి వస్తాడని తొలుత భావించారు. కానీ అతని గాయం ఇంకా పూర్తిగా నయం కాకపోవడంతో షకిబుల్‌కు మరికొన్ని రోజులు విశ్రాంతినిస్తూ బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిర్ణయం తీసుకుంది. షకిబుల్ గాయంపై డాక్టర్ల నిర్ణయం తర్వాతే అతనికి రెస్ట్ ఇవ్వడానికి టీమ్ మేనేజ్‌మెంట్ ముందుకొచ్చింది. మంగళవారం (మార్చి6వ తేదీ) నుంచి ముక్కోణపు టీ20 సిరీస్ ఆరంభం కానుంది.

కివీస్‌పై ఇంగ్లండ్ విజయం



వెల్లింగ్టన్ : ఐదు వన్డేల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో జరిగిన మూడో వన్డేలో ఇంగ్లండ్ నాలుగు పరుగుల తేడాతో విజయం సాధించింది. న్యూజిలాండ్‌కు నిర్దేశించిన 235 పరుగుల లక్ష్యాన్ని కాపాడుకుని విజయం సాధించింది. తద్వారా వరుసగా రెండో విజయాన్ని సాధించి సిరీస్‌లో 2-1 ఆధిక్యం సంపాదించింది. ఈ మ్యాచ్‌లో న్యూజిలాండ్ కడవరకూ పోరాటం చేసినా ఫలితం దక్కలేదు. ప్రధానంగా న్యూజిలాండ్ కెప్టెన్ కేన్ విలియమ్సన్ అజేయ శతకంతో ఒంటరి పోరాటం చేసినా జట్టును గెలిపించలేకపోయాడు. విలియమ్సన్ 143 బంతుల్లో 6 ఫోర్లు, 2 సిక్సర్లతో 112 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అయితే అతనికి మరో ఎండ్‌లో తగినంత సహకారం లభించలేదు. మిగతా న్యూజిలాండ్ ఆటగాళ్లలో కోలిన్ మున్రో(49), సాంత్నార్ (41)లు ఆకట్టుకున్నా జట్టును గెలిపించడంలో విఫలమయ్యారు. న్యూజిలాండ్ 50 ఓవర్లలో ఎనిమిది వికెట్లు కోల్పోయి 230 పరుగులకే పరిమితమైంది. ఇంగ్లండ్ బౌలర్లలో వోక్స్, రషీద్ తలో రెండు వికెట్లు సాధించగా, మొయిన్ అలీ మూడు వికెట్లతో మెరిశాడు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ నిర్ణీత ఓవర్లలో 234 పరుగులు చేసింది.

రేటింగ్‌లో సెంచూరియన్‌కే టాప్‌ర్యాంక్



సెంచూరియన్ : భారత్-దక్షిణాఫ్రికా మధ్య సెంచూరియన్‌లో జరిగిన రెండో టీ20ని అభిమానులు రికార్డు స్థాయిలో వీక్షించారట. తాజాగా ఓ సర్వే ప్రకటించిన ఫలితాల్లో ఈ మ్యాచ్ అగ్రస్థానాన్ని సంపాదించుకుంది. ఈ ఏడాది జనవరి, ఫిబ్రవరిలో కోహ్లి సేన సఫారీ గడ్డపై పర్యటించింది. ఈ పర్యటనలో ఆతిథ్య జట్టుతో మూడు టెస్టులు, ఆరు వన్డేలు, మూడు టీ20లు ఆడింది. మొదట టెస్టు సిరీస్ కోల్పోయిన భారత్ ఆ తర్వాత పుంజుకుని వరుసగా వన్డే, టీ20 సిరీస్‌లను సొంతం చేసుకుంది. ఇరు జట్ల మధ్య మూడు టీ20ల సిరీస్ ఫిబ్రవరి 18న ప్రారంభమైంది. జొహాన్నెస్‌బర్గ్‌లో జరిగిన మ్యాచ్‌లో భారత్ 28 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఫిబ్రవరి 21న రెండో మ్యాచ్. ఇది గెలిస్తే సిరీస్ భారత్ వశం. కానీ, అప్పటికే వన్డే సిరీస్ కోల్పోయి, తొలి టీ20లో పరాజయం పాలైన సఫారీ జట్టు ఎలాగైన సిరీస్‌ను సమం చేయాలనుకుంది. దీంతో ఈ మ్యాచ్‌పై సర్వత్రా ఆసక్తి నెలకొంది. హోరాహోరీగా జరిగిన ఈ పోరులో భారత్ 6 వికెట్ల తేడాతో పరాజయం పాలైంది. సఫారీ గడ్డపై కోహ్లి సేన ఆడిన అన్ని మ్యాచ్‌ల కంటే ఈ మ్యాచ్‌కు 25శాతం వీక్షకుల సంఖ్య ఎక్కువగా నమోదైందని సర్వే తెలిపింది. మిగతా అన్ని క్రీడలతో పోలిస్తే క్రికెట్‌ను ప్రత్యక్ష ప్రసారం చేసే బ్రాడ్‌కాస్టర్స్‌కు కాసుల వర్షం కురుస్తోందని సర్వే ప్రతినిధులు తెలిపారు. క్రికెట్ తర్వాత ఫుట్‌బాల్‌ను ఎక్కువగా వీక్షిస్తున్నారని వీరు వెల్లడించారు.

సెహ్వాగ్‌తో పోల్చకండి : అగర్వాల్



న్యూఢిల్లీ : ఓపెనర్‌గా బరిలోకి దిగి ప్రత్యర్థి బౌలర్లకు చుక్కలు చూపించిన ఆటగాడు వీరేంద్ర సెహ్వాగ్. డాషింగ్ ఓపెనర్‌గా పేరు తెచ్చుకున్నాడు. అలాంటి ఆటగాడితో తనని పోల్చవద్దని కోరుకుంటున్నాడు యువ ఆటగాడు మయాంక్ అగర్వాల్. విజయ్ హజారే టోర్నీలో ఓపెనర్‌గా బరిలోకి దిగిన మయాంక్ ఏకంగా 723 పరుగులు సాధించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. దీంతో అందరూ అతన్ని సెహ్వాగ్‌తో పోల్చడం మొదలుపెట్టారు. దీనిపై అతడు తాజాగా స్పందించాడు. ఒకరితో పోల్చుకునే స్థాయికి నేను ఇంకా రాలేదు. దయచేసి నన్ను వీరేంద్ర సెహ్వాగ్‌తో పోల్చకండి. సెహ్వాగ్ ఓ దిగ్గజ ఆటగాడు. నన్ను అతనితో పోల్చడం సరికాదు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో నేను కింగ్స్ ఎలెవన్ పంజాబ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాను. అదృ‌ష్టవశాత్తూ ఇదే ఫ్రాంఛైజీకి సెహ్వాగ్ మెంటార్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్నాడు. కాబట్టి అతడి నుంచి నేను విలువైన సలహాలు పొందుతాను. సెహ్వాగ్ బ్యాటింగ్ చేసే తీరు చూడటం అంటే నాకు చాలా ఇష్టం. స్పిన్నర్లను ఎదుర్కొనే శైలి నాకు ఇంకా బాగా నచ్చుతుంది. మానసికంగా దృఢంగా ఎలా ఉండాలి, గేమ్‌ను ఎలా ఎంజాయ్ చేయాలో సెహ్వాగ్ నుంచి నేర్చుకుంటా. భవిష్యత్తులో ఇది నాకు ఎంతో ఉపయోగపడుతుంది అని మయాంక్ తెలిపాడు. విజయ్ హజారే ట్రోఫీలో మయాంక్ ప్రతిభ చూసి అందరూ శ్రీలంకలో జరగబోయే ముక్కోణపు టీ20 టోర్నీకి ఎంపికవుతాడు అని ఊహించారు. కానీ, అతడికి నిరాశే మిగిలింది.

పీఎస్ఎల్‌కు దూరం, ఐపీఎల్‌కు అనుమానం

న్యూఢిల్లీ : ఈ ఏడాది ఐపీఎల్‌లో ఆటగాళ్ల కోసం నిర్వహించిన వేలంలో వెస్టిండీస్‌కు చెందిన పేసర్ జోఫ్రా ఆర్కర్ రికార్డు స్థాయిలో రూ.7.2కోట్లకు అమ్ముడుపోయాడు. రాజస్థాన్ రాయల్స్ ఇతగాడిని దక్కించుకుంది. ఐతే, ఇప్పుడు జోఫ్రా ఐపీఎల్‌లో ఆడేదానిపై అనుమానాలు నెలకొన్నాయి. ఎందుకంటే ప్రస్తుతం అతడు అనారోగ్యం కారణంగా పాకిస్థాన్ సూపర్ లీగ్(పీఎస్ఎల్) నుంచి దూరమయ్యాడు. పీఎస్ఎల్‌లో క్వెట్టా గ్లాడియేటర్స్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. ఈ నేపథ్యంలో అతడు పొట్టలో ఓ సమస్య కారణంగా పీఎస్ఎల్ నుంచి దూరమౌతున్నట్లు క్వెట్టా గ్లాడియేటర్స్ ఫ్రాంఛైజీ ట్విటర్ ద్వారా తెలిపింది. దీంతో ఇప్పుడు అతను ఐపీఎల్‌లో ఆడే దానిపై అనుమానాలు నెలకొన్నాయి.

అరుణరెడ్డికి ఘన సత్కారం



- ప్రభుత్వం తరపున రూ.20 లక్షల నగదు పురస్కార చెక్కును అందజేసిన పద్మారావు గౌడ్, వెంకటేశ్వర్ రెడ్డి
- రూ.50 లక్షలు విలువ చేసే విల్లాను బహుమతిగా ఇంచ్చిన అవనిస్ సేరేనే సిటీ కంపెనీ యజమాని
- అవనిస్ సేరేనే సిటీ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా ఎంపిక



హైదరాబాద్ : నిరుపేద కుటుంబంలో జన్మించి, చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయిన బుద్ధా అరుణారెడ్డి పట్టుదలతో కృషి చేసి ఇటీవల ఆస్ట్రేలియాలోని మెల్బోర్న్ వేదికగా జరిగిన వరల్డ్ జిమ్నాస్టిక్ ప్రపంచ కప్ పోటీలలో కాంస్య పతకం సాధించింది. ఈ సందర్భంగా శనివారం నాడు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాదికార సంస్థ, తెలంగాణ ఒలింపిక్ అసోసియేషన్ సంయుక్తంగా... బుద్ధా అరుణా రెడ్డి, అమె కోచ్ ఎన్.బ్రిజ్ కిషోర్‌కి, ఘనంగా సన్మానం చేసింది. సాయంత్రం ఐదు గంటలకు ఎల్.బి.స్టేడియం ప్రధాన మైదానంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర క్రీడాశాఖ మంత్రి టి.పద్మారావు గౌడ్ ముఖ్య అతిథిగా హాజరుకాగా... తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి, స్పోర్ట్స్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, సాట్స్ వీసీఎండీ ఎ.దినకర్ బాబు హాజరయ్యారు. భారతదేశానికి వన్నె తెచ్చిన తెలంగాణ ముద్దుబిడ్డ అరుణా రెడ్డికి తెలంగాణ ప్రభుత్వం తరపున రూ.20 లక్షల నగదు పురస్కార చెక్కును నేతలు ఈ సందర్భంగా మంత్రి టి.పద్మారావు గౌడ్, తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ అల్లీపురం వెంకటేశ్వర్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణ కీర్తితో పాటు భారతదేశ గౌరవాన్ని పెంచిన బుద్ధా అరుణా రెడ్డి తన పద్నాలుగు సంవత్సరాల కృషికి ఈ ప్రతిఫలంతో పాటు రాబోయే కామన్వెల్త్, ఆసియన్ మరియు ఒలింపిక్ గేమ్స్‌లో బంగారు పతకాలు సాధించేందుకు తెలంగాణ ప్రభుత్వం నుండి అన్ని విధాల సహాయ సహకారాలను అందజేస్తామని హామీ ఇచ్చారు. ఇదే క్రమంలో హైదరాబాద్ జిల్లా జిమ్నాస్టిక్ అసోసియేషన్ అధ్యక్షులు సువర్ణ అవనిస్ సేరేనే సిటీ కంపెనీ యజమాని సురేందర్ కుమార్ రూ.50 లక్షలు విలువ చేసే విల్లాను అరుణా రెడ్డికి బహుమతిగా ప్రకటించారు. అంతే కాకుండా అరుణారెడ్డిని సువర్ణ అవనిస్ సేరేనే సిటీ కంపెనీకి బ్రాండ్‌అంబాసిడర్‌గా సురేందర్ కుమార్ ప్రకటించారు. ఈ సన్మాన కార్యక్రమంలో కార్పొరేషన్ చైర్మన్లు, కార్పొరేటర్లు, అసోసియేషన్ అఫ్ తెలంగాణ, హకీంపేట్ స్పోర్ట్స్ స్కూల్, కాలేజీ అఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (దోమలగూడ), క్రీడా ప్రముఖులు, క్రీడా విద్యార్థులు, తెరాస నాయకులు, క్రీడా అభిమానులు మరియు ఇతర ప్రముఖులు సుమారు 2000 మందికి పైగా పాల్గొన్నారు.

ఫుట్‌బాల్‌కు గోవా ప్రతీక : కోహ్లి



న్యూఢిల్లీ : దేశంలో క్రీడాభివృద్ధికి కృషి చేస్తానని అంటున్నాడు భారత పరుగుల యంత్రం కోహ్లి. దేశంలో ఎందరో ప్రతిభ గల ఆటగాళ్లు ఉన్నారు. వారిని వెలికి తీయాల్సిన అవసరం ఉంది. దేశంలో క్రీడాభివృద్ధికి, క్రీడా సంస్కృతిని పెంచేందుకు నా వంతు కృషి చేస్తానని కోహ్లి అన్నాడు. నా జీవిత లక్ష్యం ఒకటే. అందేంటంటే మన దేశంలో క్రీడా సంస్కృతిని పెంచాలి. ప్రజలందరికీ అన్ని క్రీడల పట్ల అవగాహన కల్పించాలి. అప్పుడే అన్ని క్రీడలకు విశేష ఆదరణ దక్కుతుంది. ఇదంతా జరగడానికి 10నుంచి 15 సంవత్సరాలు పట్టొచ్చు. ఫుట్‌బాల్ అంటే మన దేశంలో గోవా గుర్తుకొస్తుంది. ఒకవేళ నేను దేశం తరఫున ఫుట్‌బాల్ ఆటగాడిని అవ్వాలి అనుకుంటే గోవా వెళ్లి శిక్షణ పొందుతాను అని కోహ్లి తెలిపాడు.

మరిన్ని లీగ్‌లు నిర్వహించాలి

ప్రజలకు అవగాహన పెరగాలంటే మరిన్ని లీగ్‌లు నిర్వహించాలి. అంతేకాదు వాటిని టీవీల్లో ప్రత్యక్ష ప్రసారం చేయాలి. అప్పుడే ప్రజల్లో అవగాహన పెరుగుతోంది. భారత ఆటగాళ్లను గుర్తించగలుగుతారు. ఇటీవల భారత్‌లో అండర్-17 ఫుట్‌బాల్ ప్రపంచకప్ నిర్వహించారు. టీవీల్లో ప్రసారం చేయడంతోనే దీని గురించి అందరికీ తెలిసింది. మన ప్రతిభ కూడా అప్పుడే బయటపడుతుంది. నా విషయంలోనూ అదే జరిగింది అని విరాట్ చెప్పాడు.

గుర్తింపు వచ్చేది కాదేమో

నేను అండర్-19 ప్రపంచకప్ ఆడినప్పుడు ఆ మ్యాచ్‌లన్నింటినీ ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఒకవేళ అదే జరగకపోతే ఇప్పుడు ఈ స్థాయిలో ఉండే వాడిని కాదేమో. ఇంత గుర్తింపు వచ్చేది కాదేమో. మ్యాచ్‌లను ప్రసారం చేయడం ద్వారా మా ప్రతిభ బయటికి వచ్చింది. లీగ్ మ్యాచ్‌ల ప్రసారాలే ఆటగాళ్ల ప్రతిభను బయటికి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తాయి అని కోహ్లి వివరించాడు. లంకలో జరిగే ముక్కోణపు టోర్నీ నుంచి కోహ్లికి బీసీసీఐ విశ్రాంతి కల్పించిన సంగతి తెలిసిందే.



హైదరాబాద్ : భారత గ్రాండ్ మాస్టర్ హరికృష్ణ పెంటేల ఓ ఇంటి వాడయ్యాడు. సెర్బియాకు చెందిన మాజీ చెస్ ప్లేయర్ నడ్జాను ప్రేమించి పెళ్లి చేసుకున్నాడు. మార్చి 3 శనివారం, హైదరాబాద్‌లోని నోవాటెల్ హోటల్‌లో ఘనంగా జరిగింది. విశ్వనాథన్ ఆనంద్ స్ఫూర్తితో చదరంగంలోకి అడుగుపెట్టిన.. హరికృష్ణ అగ్రశ్రేణి ఆటగాడిగా ఎదిగాడు... గుంటూరు జిల్లాకు చెందిన హరికృష్ణ అతిపిన్న వయసులో గ్రాండ్ మాస్టర్‌గా హోదా సాధించిన భారతీయుడిగా రికార్డ్ నెలకొల్పాడు.

తీవ్ర ఒత్తిడి... వర్షంలో పోరాటం తప్పని పరాజయం

- ఆజ్లాన్‌షా కప్‌లో అర్జెంటీనా చేతిలో భారత్‌కు భంగపాటు
- 2-3 తేడాతో పోరాడి ఓడిన టీమిండియా



ఇఫో (మలేసియా) : సుల్తాన్ ఆజ్లాన్‌షా హాకీ కప్ ఆరంభ పోరులో సర్దార్ సింగ్ నేతృత్వంలోని భారత జట్టు పోరాడి ఓడింది. ప్రపంచ నంబర్ 2 అర్జెంటీనా చేతిలో 2-3 తేడాతో ఓటమిపాలైంది. ప్రకృతి సహకరించని ఈ పోరులో చివరి వరకు టీమిండియా కఠోరంగా శ్రమించడం గమనార్హం. అర్జెంటీనాలో గొంజాలో పిలాట్ 3, భారత్‌లో అమిత్ రోహిదాస్ 2 గోల్స్ సాధించారు. అనుభవజ్ఞులు లేని యువ జట్టును సర్దార్ సింగ్ బాగానే నడిపించాడు. హోరాహోరీగా ప్రారంభమైన మ్యాచ్‌లో తొలి క్వార్టర్ ముగుస్తుందనగా అర్జెంటీనాకు పెనాల్టీ కార్నర్ లభించింది. 13వ నిమిషంలో గొంజాలో గోల్ చేసి ఆ జట్టును 1-0తో ఆధిక్యంలో నిలిపాడు. 24వ నిమిషంలో లభించిన మరో పెనాల్టీ కార్నర్‌నూ గొంజాలో సద్వినియోగం చేశాడు. దీంతో అర్జెంటీనా 2-0తో దూసుకుపోయింది. ఈ క్రమంలో భారత్‌కు 26వ నిమిషంలో పెనాల్టీ కార్నర్ లభించింది. కుర్రాడు అమిత్ రోహిదాస్ మాస్టర్‌ఫుల్ స్ట్రోక్‌తో స్కోరును 1-2కు తగ్గించాడు. 28వ నిమిషంలో అర్జెంటీనాకు లభించిన పెనాల్టీ కార్నర్‌ను భారత్ చక్కగా అడ్డుకుంది. అర్ధభాగం ముగిసే సరికి భారత్ 1-2తో నిలిచింది. రెండో అర్ధభాగం ప్రారంభం కాగానే 31వ నిమిషంలో భారత్‌కు రెండో పెనాల్టీ కార్నర్ లభించింది. అమిత్ రోహిదాసే మళ్లీ గోల్ చేసి స్కోరు 2-2తో సమం చేశాడు. అయితే ఆ ఆనందం ఎక్కువ సేపు మిగల్లేదు. 33వ నిమిషంలోనే గొంజాలో మంచి స్ట్రోక్‌తో మూడో గోల్ చేసి అర్జెంటీనాను 3-2తో ఆధిక్యంలో నిలిపాడు. ఆ తర్వాత ప్రత్యర్థి జట్టుకు పీసీ లభించినా భారత్ అడ్డుకుంది. మరో 11 నిమిషాల్లో మ్యాచ్ ముగుస్తుందనగా భారీ వర్షం రావడంతో కాసేపు ఆట నిలిపివేశారు. వర్షం కాస్త తగ్గడంతో మళ్లీ ఆడారు. అయినప్పటికీ భారత్‌కు చివరి పది నిమిషాల్లో ఎలాంటి అవకాశాలు దక్కలేదు.

క్రికెటర్ ముందుంటే.. గూగుల్‌లో వెతికారు..!



ముంబయి : మన దేశంలో క్రికెటర్లు ఎంత విలాసవంతమైన జీవితం గడుపుతారో అందరికీ తెలిసిందే. అలాంటిది ఓ క్రికెటర్ రైల్లో ప్రయాణిస్తాడని అనుకుంటామా చెప్పండి. అందుకే ఆ క్రికెటర్ ఎదురుగా వచ్చి కూర్చున్నా.. ప్రయాణికులు తమ కళ్లను నమ్మలేకపోయారు. అందుకే వెంటనే వారు తమ ఎదురుగా కూర్చున్నది క్రికెటర్ అవునో కాదో అని వారు గూగుల్‌లో వెతికేశారు. చివరికి అతనే అని తెలిసి షాకయ్యారు. ఇంతకీ ఆ క్రికెటర్ ఎవరంటే.. శార్దూల్ ఠాకూర్. మొన్న దక్షిణాఫ్రికా పర్యటనకు వెళ్లొచ్చిన శార్దూల్ మూడు రోజుల క్రితం ముంబయిలోని అంధేరి రైల్వే స్టేషన్‌లో కనిపించాడు. ఓ ప్రదేశానికి వెళ్లేందుకు లోకల్ రైలు ఎక్కాడు. రైల్లో ఉన్న ప్రయాణికుల్లో ఎక్కువ మంది అతన్ని గుర్తుపట్టారు. కాకపోతే దేశం తరఫున క్రికెట్ ఆడే ఆటగాడు ఇలా లోకల్ రైల్లో ప్రయాణిస్తాడా అన్నది వారి అనుమానం. తమ అనుమానాన్ని నివృ‌ాఎత్తి చేసుకునేందుకు వెంటనే గూగుల్‌ను ఆశ్రయించారు. చకాచకా వెతికేశారు. తమ ఎదురుగా కూర్చున్నది క్రికెటర్ శార్దూలే అని రూఢీ చేసుకున్నారు. ఇంకెందుకు ఆలస్యం అనుకుని సెల్ఫీలు, ఫొటోలు దిగేశారట. గతంలో తాను రైల్లో ప్రయాణించినప్పటికీ ఇప్పటికీ వచ్చిన మార్పు చూసుకుని శార్దూల్ నవ్వుకున్నాడు. ఈ ఏడాది ఐపీఎల్ సీజన్‌లో శార్దూల్‌ను చెన్నై సూపర్ కింగ్స్ దక్కించుకున్న సంగతి తెలిసిందే.

బుకీల బారిన ఆటగాళ్లు..!

దుబాయ్ : ఫిక్సింగ్ ఆరోపణలో ఈ మధ్య పాకిస్థాన్ ఆటగాళ్లు నిషేధాలను ఎదుర్కొంటున్నారు. తాజాగా దుబాయలో జరుగుతోన్న పాకిస్థాన్ సూపర్ లీగ్ (పీఎస్ఎల్)లో కూడా బుకీలు ఆటగాళ్లను సంప్రదిస్తున్నారట. ఈ విషయాన్ని స్వయంగా ఆ దేశ బోర్డు ప్రతినిధి ఒకరు వెల్లడించడం విశేషం. ఈ ఏడాది పీఎస్ఎల్-3వ సీజన్ పోటీలు ఫిబ్రవరి 22న ప్రారంభమైంది. ఇప్పటికే అభిమానులు లేక వెలవెలబోతున్నాయి స్టేడియాలు. ఇప్పుడు తాజాగా ఈ లీగ్‌పై బుకీల నీడలు కమ్ముకున్నాయి. సామాజిక మాధ్యమాల ద్వారా బుకీలు పలువురు ఆటగాళ్లను సంప్రదింపులు జరుపుతున్నారట.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044·